

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కడప

fb.com/vaartha Digital

Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

31-10-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 269 పేజీలు: 10+4 వెల: 6.50




మహిళల వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌కు టీమిండియా

# రూ. 5,265 కోట్ల నష్టం

- ప్రాథమిక అంచనాయే ఇంత అధికం..
- మొంథా తుఫాన్ వల్ల వివిధ రంగాల నష్టాన్ని వివరించిన సిఎం చంద్రబాబు
- టెక్నాలజీ సాయంతో ఆస్తి, ప్రాణ నష్టాన్ని తగ్గించాం
- శాటిలైట్ ఇమేజ్‌ల ఆధారంగా తుఫాన్‌ను అంచనా వేశాం
- మొదటి రోజునే పరిస్థితిని చక్కదిద్దాం: సిఎం చంద్రబాబు



**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుపాను ప్రాథమిక నష్టం అంచనా దాదాపు రూ.5265 కోట్లు అని సిఎం చంద్రబాబు వెల్లడించారు. పూర్తి స్థాయి నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేసి కేంద్రానికి పంపుతామని తెలిపారు. పటిష్ఠమైన సమాచార సాంకేతిక వ్యవస్థను 16 నెలల్లో ఏర్పాటు చేశామని తెలిపారు. నీళ్లు ఎక్కడా నిల్వ లేకుండా డ్రైన్స్‌లోకి పంపగలిగామని తెలిపారు. ఎక్కడ నీరు నిలిచినా డ్రోన్లు, సిసి టీవీల ద్వారా గుర్తించి తొలగించగలిగామని అన్నారు. ఒకప్పుడు చెట్టు కూలితే తొలగించేందుకు రోజుల తరబడి సమయం పట్టేదని కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేకుండా గంటల వ్యవధిలోనే సమస్యను పరిష్కరిస్తున్నా మని తెలిపారు.రాష్ట్రంలో తుఫాను,అనంతర పరిస్థితులపై సిఎం చంద్రబాబు గురువారం మీడియా సమావేశంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సిస్టం (ఆర్టీజిఎస్) ద్వారా కాటమనేని భాస్కర్ బృందం కనబర్చిన పనితీరు అభినందనీయమని కొనియాడారు. మొత్తం సిబ్బంది అద్భుత పనితీరు కనబరిచారని ప్రశంసించారు. తుఫాన్ నష్ట తీవ్రత తగ్గించే అంశంపై మంత్రులు క్షేత్ర స్థాయిలో, ఆర్టీజీఎస్ నుంచి మంత్రులు లోకేష్, అనిత ఎప్పటి కప్పుడు పర్యవేక్షించారని వివరించారు. ఇప్పటికీ 35

| వివిధ రంగాలకు నష్టం | (రూ. కోట్లలో) |
|---|---|
| వ్యవసాయం | 829 |
| హార్టికల్చర్ | 39 |
| మత్స్యరంగం | 1,270 |
| ఆర్అండ్‌బీ | 2,079 |
| నీటిపారుదలశాఖ | 207 |

మండలాల్లో వర్షం పడలేదని 37 కరవు మండలాలు నమోదయ్యాయని సిఎం వెల్లడించారు.
నదుల అనుసంధానం జరిగితే అన్ని సమస్యలు పరిష్కార మవుతాయన్నారు. ఈతుఫాన్‌వల్ల ఎక్కువ నష్టం బాపట్ల, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో ఉందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సిబ్బంది అందరూ నిబద్ధతతో పని చేశారని ఇది చాలా సంతోషంగా ఉందని సిఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. వర్షాలు పడుతున్నా కూలిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించి ఇబ్బందులు లేకుండా చేశారని కొనియాడారు. ప్రకృతి విపత్తులను ఎవరూ ఆపలేరు కానీ ముందస్తు చర్యల వల్ల నష్టాన్ని తగ్గించవచ్చుని సిఎం అన్నారు. మొంథా తుఫాన్ బీభత్సాన్ని >>2

## ప్రతి రైతును ఆదుకొంటాం

### యుద్ధ ప్రాతిపదికన పంట పరిహారం చెల్లింపు

### 1.16 లక్షల మందిని పునరావాస కేంద్రాలకు తరలించాం

### దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు

### పంట నష్టాన్ని పరిశీలించిన డి.సిఎం పవన్



**విజయవాడ, అక్టోబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** మొంథా తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటామని ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1.38 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని, ఇందులో ఒక్క కృష్ణా జిల్లాలోనే 46వేల హెక్టార్లలో నష్టం కలిగిందనీచెప్పారు. ఈజిల్లాలో దాదాపు 56 వేల మంది రైతులు నష్టపోయారని ప్రాథమిక అంచనాకు వచ్చామన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఆదుకుంటామని, అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. గురువారం కృష్ణా జిల్లాలోని కోడూరులో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో నేలకొరిగిన వరి పంట పొలాలను డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు. స్థానిక రైతులతో కలిసి దెబ్బ తిన్న వరి పొలాలను పరిశీలించారు. మోకాలు లోతు నీటిలో దిగి పంట నష్టాన్ని >>2



## సుప్రీం కొత్త సిజెగా జస్టిస్ సూర్యకాంత్

### రాష్ట్రపతి ముర్ము ఆమోదం

### నవంబరు 24న బాధ్యతల స్వీకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. ప్రస్తుత చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ నవంబరు 23న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలోనే ఈ నియామకం జరిగింది. కొత్త సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ నవంబరు 24న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈమేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని కేంద న్యాయ >>2



## ట్రంప్‌తో జిన్‌పింగ్ సుదీర్ఘ చర్చలు

### చైనాపై సుంకాలు 10శాతం తగ్గింపు

### ఇరుదేశాల మధ్య పలు కీలక ఒప్పందాలు

**బుసాన్(దక్షిణకొరియా), అక్టోబరు 30:** దక్షిణ కొరియాలోని బుసాన్ వేదికగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భేటీ అయ్యారు. దాదాపు రెండు గంటలపాటు సాగిన చర్చల్లో పలు కీలక ఒప్పందాలు కుదిరాయి. సమావేశం అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ... చైనాపై టారిఫ్ లను 10శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. "జిన్‌పింగ్‌తో సమావేశం అద్భుతంగా జరిగింది. ఫెంటనిల్ తయారీలో వాడే ముడి పదార్థాల రవాణాను అరికట్టేందుకు చైనా అధ్యక్షుడు కట్టుబడి ఉన్నారు. ఆ నమ్మకంతోనే చైనాపై ఉన్న 20 శాతం ఫెంటనిల్ టారిఫ్‌లను 10 శాతానికి తగ్గిస్తున్నా"అని ఆయన తెలిపారు. దీంతో చైనాపై ఉన్న సుంకాలు 57 శాతం నుంచి 47 శాతానికి తగ్గనున్నాయని ట్రంప్ వివరించారు. అదే సమయంలో అమెరికా సోయాబీన్ ఉత్పత్తుల కొనుగోళ్లను చైనా వెంటనే పునరుద్ధ రించేందుకు అంగీకారం కుదిరిందని ట్రంప్ తెలిపారు. ఇది అమెరికా రైతులకు పెద్ద ఊరట కలిగించే అంశమని ఆయన అభిప్రాయ పడ్డారు. ఇరు దేశాల మధ్య రేర్‌ఎర్త్ >>2

# కల్తీ నెయ్యి కేసులో భారీ కుట్ర!

### 2022లోనే కిలోకు రూ. 25 కమీషన్ డిమాండ్

### ప్రీమియర్ అగ్రిఫుడ్స్ ఒప్పందంతో పెద్ద మొత్తంలో ముడుపులు

### సుబ్బారెడ్డి పిఎ సంచలన సమాచారం




**తిరుమల, అక్టోబరు 30, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి సంబంధించి అవసరమైన నెయ్యిసరఫరాలో 2019వ సంవత్సరం నుండి 2024వరకు భారీగా కుట్రలు జరిగాయనేది సిఐబి సిట్ అధికారులు నిగ్గుతేల్చారు.అప్పట్లో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీ కంపెనీ నెయ్యిసరఫరా చేసేందుకు 2022లో కూడా సిద్దమైంది. అయితే టిటిడికి నెయ్యి సరఫరాచేసే ఆ డైరీ నుండి కిలోకు 25రూపాయలు కమీషన్ ఇవ్వాలని అప్పటి టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పిఎ)కడూరు చిన్న అప్పన్న డిమాండ్ చేశాడు. అయితే ఆ సంస్థ యాజమాన్యం నిరాకరించడంతో టిటిడి మార్కెటింగ్ కొనుగోళ్ల జిఎం మురళీకృష్ణను అప్పన్న పిలిపించుకుని నెయ్యి సరఫరా చేస్తున్న బోలేబాబాడెయిరీ యాజమాన్యంతో సంప్రదించాడు. కానీ అనుకున్న విధంగా కమీషన్‌లకు మొగ్గుచూపలేదు. దీంతో ఆ డైరీపై అనర్హత వేటువేసేలా జిఎంపై అప్పన్న ఒత్తిడి చేశాడు. అప్పన్న ఒత్తిడితో బోలేబాబా కాంట్రాక్ట్ రద్దయ్యి నెల్లూరు జిల్లాలోని ప్రీమియర్ అగ్రిపుడ్స్ యాజమాన్యం తెరపైకి వచ్చారు. దీంతో కిలో నెయ్యి సరఫరాకు 138 రూపాయలు ఎక్కువగా టెండర్ దక్కించుకుని అప్పన్నకు 50లక్షలు రూపాయలు ముడుపులుగా ఇచ్చిందని సిట్ అధికారులు ఆధారాలతో తేల్చారు. 50లక్షలు ఆయన నుండి ఎవరికి చేరిందనేది ఇప్పుడు టిటిడి వర్గాల నుండి రావాల్సిన సమాధానం. బుధవారం రాత్రి అప్పన్నను రిమాండ్‌కు పంపేముందు ఈ కీలక వాంగ్మూలం రాబట్టారని ఓ పోలీస్ అధికారి సమాచారం. ఇప్పుడు కీలకంగా కల్తీనెయ్యి సరఫరాలో భారీగా కుట్రలు జరిగాయని సిట్ కోర్టుకు సమర్పించిన ఆధారాల్లో పేర్కొంది. వ్యూహాత్మకంగా ఒక పథకం ప్రకారమే నెయ్యిసరఫరాలో కల్తీకూడా జరిగిందనేది సిట్ ఆధారాలు రాబట్టింది. ఇప్పుడు అప్పన్న నుండి రాబట్టిన సమాచారంతో త్వరలోనే టిటిడిలో కొందరు అధికారులు అరెస్టుకానున్నారనేది గుప్పుమంటోంది.
గత ఐదేళ్లలో టిటిడికి కల్తీనెయ్యి సరఫరా చేసిన పాపంలో పాత్రధారులను అరెస్ట్ చేసిన సిబిఐసిట్ తాజాగా సూత్రధారులైన రాజకీయనేతల అరెస్ట్‌కు రంగం సిద్దంచేసుకొంటోంది. ఈ కేసులో టిటిడి మాజీ ఛైర్మన్ ,రాజ్యసభసభ్యుడు వైవి సుబ్బారెడ్డిని త్వరలోనే విచారణ చేసే అవకాశం ఉంది.ఆయన పిఎను అరెస్ట్‌చేసిన సిట్ అధికారులు నెల్లూరు ఎసిబి కోర్టులో ఎ 24గా ప్రవేశపెట్టారు. గురువారం ఎసిబి న్యాయమూర్తి అతనికి రిమాండ్ విధించారు.ఆ తరువాత ఇప్పుడు ఏం జరగనుందనేది ఉత్కంఠే.గత పదినెలలుగా తీవ్రస్థాయిలో దర్యాప్తు చేపట్టిన సిట్ అధికారులు టిటిడికి నెయ్యిసరఫరాకు టెండర్లలో పాల్గొన్న విధానం, ఆపై స్వచ్ఛమైన ఆవునెయ్యిసరఫరా చేయాల్సి ఉండగా పలురకాల నూనెలు కల్తీచేసి పంపడం వంటివి వెలుగుచూశాయి. టిటిడి నిబంధనలను ఉల్లంఘించి కల్తీనెయ్యి సరఫరా చేసిందని టిటిడి మార్కెటింగ్ విభాగం కొనుగోళ్ల జిఎం మురళీకృష్ణ పోలీసులకు >>2



సంగం ఆనకట్ట షట్టర్ల పైన ఆగిపోయిన ఇసుక బోటు

## సంగం బ్యారేజ్‌కు తప్పిన ముప్పు

### చాకచక్యంగా మూడో పడవను ఒడ్డుకుచేర్చిన యంత్రాగం

### కలెక్టర్, ఎస్‌పి కృషిని అభినందించిన మంత్రి లోకేష్

**సంగం (నెల్లూరు), అక్టోబరు 30, ప్రభాతవార్త :** జిల్లాకలెక్టర్ చొరవతో సంగం బ్యారేజికి పెద్ద ముప్పు తప్పింది. సంగం బ్యారేజి వద్దకు లంగరు తెగిపోయిన 30 టన్నుల బరువు వున్న ఇసుక బోటు సంగం ఆనకట్ట వద్దకు వచ్చి షట్టర్లపైన ఆగిపోయింది. అదే ఆబోటు బ్యారేజిని నీటి వేగంలో వెళ్లి ఢీకొని వుంటే బ్యారేజికి పెద్ద ప్రమాదం జరిగింది ఉండేది. స్దానికులు సంగం ఆనకట్ట షట్టర్లపై ఆగిపోయిన విషయాన్ని అధికారులకు తెలియజేయడంతో మండల స్థాయి అధికారులు వెంటనే జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లాకి,జిల్లా ఎస్‌పి అజితా వెజండ్లకు సమాచారం ఇవ్వడంతో వారు వెంటనే స్పందించి సంగం బ్యారేజి వద్దకు చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ యుద్ధప్రాతిపదికన చర్యలుతీసుకొని ఎన్‌డిఆర్‌ఎఫ్,ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలను కృష్ణపట్నం పోర్టు గస్తీబృందాన్ని రంగంలోకి దింపారు. 30 టన్నుల బోటును ఒడ్డుకు చేర్చడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. జిల్లా కలెక్టర్ కృషికి ప్రతి ఒక్కరు హ్యాట్సాప్ అన్నారు.

**విద్యాశాఖ మంత్రి లోకేశ్ జిల్లా కలెక్టర్‌కి అభినందనలు**

సంగం బ్యారేజి వద్ద లంగరు తెగిపోయిన 30 టన్నుల బరువున్న ఇసుక బోటు గేట్లు వరకు రాకుండా జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా, >>2

## 'పోక్సో' కేసులో 20 యేళ్ల జైలు



నిందితుడు నరేంద్రరెడ్డి

**చిత్తూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త:** మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని మోసం చేసి పలుమార్లు అత్యాచారంచేసిన కేసులో నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 10వేల రూపాయల జరిమానాను విధిస్తూ గురువారం చిత్తూరు ఫోక్సో కోర్టు తీర్పువెలువరించింది. పిటిఎం మండలం మద్దయ్యగారిపల్లికి చెందిన పూలా నరేంద్ర రెడ్డి(31) పిటిఎం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ మైనర్ బాలికతో పరిచయం పెంచుకుని తాను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించాడు. 29 నవంబరు 2023 కంటే ముందే పూలా నరేంద్రరెడ్డి మైనర్ బాలికపై పలుమార్లు లైంగికంగా దాడిచేశాడు. ఆపై పూలా నరేంద్రరెడ్డి మైనర్ బాలికను పెళ్లి చేసుకోవడం కాదని తేల్చి చెప్పడంతో ఆ మైనర్ బాలిక తాను మోసపోయానని గ్రహించి తండ్రితో కలిసి పిటిఎం పోలీస్ స్టేషన్‌కు వచ్చి 29 నవంబర్ 2023న ఫిర్యాదు చేసింది. అప్పట్లో మదనపల్లి డిఎస్పీ >>2


కేబినెట్ సమావేశం వాయిదా 2లో




## ప్రకాశం బ్యారేజ్‌కి పోటెత్తిన వరద

### పరిస్థితిని పరిశీలించిన మంత్రి నిమ్మల

**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుపాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలు, ఎగువ ప్రాంతం నుంచి వచ్చిన వరద నీటితో విజయవాడలోని ప్రకాశం బ్యారేజీకు వరద పోటెత్తింది. గురువారం బ్యారేజీకు 4.20 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. ఈ నేపథ్యంలో బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను ఉన్నతాధికారులు జారీ చేశారు. అయితే గురువారం సాయంత్రానికి బ్యారేజీ వద్ద వరద నీరు మరింత వచ్చి చేరే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ సాయంత్రానికి 6 లక్షల క్యూసెక్కులకు వరద నీరు చేరే అవకాశం ఉందని అంటున్నారు.పులిచింతల ప్రాజెక్ట్ నుంచి 4 లక్షల 90 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం కిందికి విడుదల చేశారు. మరో వైపు తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు మున్నేరు, కీసర, వైరా, కట్టలేరు ఉపనదులు పొంగి ప్రవహిస్తున్నాయి. దాంతో 2 లక్షల క్యూసెక్కుల వరద నీరు కృష్ణనదిలోకి వచ్చి చేరింది. ఇలా రెండు వైపుల నుంచి వస్తున్న వరద నీటితో ప్రకాశం బ్యారేజీకి వరద నీరు పోటెత్తింది. ఈ వరద నీటిని కిందికి విడుదల చేసేందుకు అధికారులు సన్నాహకాలు చేస్తున్నారు. అయితే ఇప్పటికే మొంథా తుపాన్ కారణంగా.. కృష్ణనది పరివాహక ప్రాంతంలోని పలు ప్రాంతాలు వర్షపు >>2


ఛాత్ పూజకు యునెస్కో గుర్తింపు తెస్తాం: ప్రధాని మోడీ 5లో


### ప్రతి నెల, ప్రతి నియోజకవర్గంలో

## ఇక జాబ్ మేళాలు

### శిక్షణ పూర్తయితే స్కిల్ టెస్టింగ్, ధ్రువపత్రాల జారీ

### నైపుణ్యాభివృద్ధిపై సమీక్షలో సిఎం చంద్రబాబు



గురువారం సచివాలయంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణపై సమీక్ష నిర్వహించిన సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి లోకేష్ తదితరులు

**విజయవాడ అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తూనే, వారి ఉన్నత విద్యకు సహకరించేలా ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూసే వారి కోసం రూపొందించిన 'నైపుణ్యం' పోర్టల్ ఉద్యోగాల గేట్ వేగా ఉండాలని అధికారులకు సూచించారు. 2029 కల్లా 20 లక్షలు ఉద్యోగాలు అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని సాకారం చేసేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇకపై ప్రతీ నెలా, ప్రతీ నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించాలని అధికారులను సిఎం ఆదేశించారు.
నవంబర్‌లో జరిగే భాగస్వామ్య సదస్సులోగా 'నైపుణ్యం' పోర్టల్ ప్రారంభించి, అందుబాటులోకి తీసుకురావాలని సిఎం సూచించారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందిన వారికి ఇక నుంచి అధికారికంగా ధ్రువపత్రాలు జారీ చేయాలన్నారు. గురువారం సచివాలయంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి లోకేష్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు సమీక్షకు హాజరయ్యారు. నైపుణ్యం పోర్టల్, జాబ్ డ్యాష్ బోర్డ్, వివిధ కోర్సులు, ఉద్యోగావకాశాలు తదితర అంశాల గురించి సమీక్షలో చర్చించారు.
ఈ సమావేశంలో క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ ద్వారా నైపుణ్యాలను పెంచేలా ప్రయత్నిస్తున్నామని..స్పేస్, ఆక్వా, క్వాంటం లాంటి రంగాల్లో సంస్థలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేలా కార్యాచరణ చేపట్టినట్టు మంత్రి లోకేష్ ముఖ్యమంత్రికి తెలిపారు. దేశ విదేశాల్లో ఉద్యోగాలు ఎక్కడ లభిస్తున్నాయో అందరికీ తెలిసేలా నైపుణ్య పోర్టల్ అభివృద్ధి చేయడమే కాకుండా... నైపుణ్య కల్పనలో దేశ, విదేశాలకు చెందిన సంస్థలను సంప్రదిం చాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. విశ్వవిద్యాలయాలు, జాతీయఅంతర్జాతీయ విద్యా సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకుంటే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వంనుంచి ఏలబ్ది పొందకుండా నిరుద్యోగులుగా ఉన్నవారికి ప్రయోజనం చేకూర్చేలా నైపుణ్యం పోర్టల్ తీర్చిద్దాలన్నారు. అభ్యర్థులు ఏరంగంలో తమకు ఉద్యోగం, ఉపాధి కావాలని కోరుకుంటున్నారో... ఆ అవకాశాన్ని పొందేలే వివరాలు పోర్టల్‌లో పొందుపరచాలని >>2




## ముంబయిలో 20 మంది చిన్నారుల కిడ్నాప్ కలకలం

### పోలీస్ కాల్పుల్లో కిడ్నాపర్ హతం

**ముంబయి, అక్టోబరు 30:** దేశ ఆర్థికరాజధాని ముంబయిలో గురువారం ఒక వ్యక్తి సుమారు 20 మంది పిల్లలను స్టూడియోలో నిర్బంధించిన కిడ్నాప్ ఘటన తీవ్ర కలకలం రేపింది. తన డిమాండ్ల కోసం కొందరితో మాట్లాడాలంటూ వీడియో రిలీజ్ చేశాడు. ఈ సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆందోళన చెందారు. చివరకు పోలీస్ కాల్పుల్లో ఆ వ్యక్తి మరణించాడు. >>2



గురువారం నారా రోహిత్ వివాహానికి హాజరైన సిఎం చంద్రబాబు దంపతులు

# కేబినెట్ సమావేశం వాయిదా

**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపి కేబినెట్ సమావేశం వాయిదా పడింది. నవంబరు 7 జరుగవలసిన కేబినెట్ భేటీని నవంబరు 10వ తేదీన నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నవంబరు 10వ తేదీకి కేబినెట్ సమావేశం వాయిదా వేస్తూ సిఎస్ కార్యాలయం నోట్ విడుదల చేసింది. మంత్రివర్గ సమావేశం నిర్వహణకు సంబంధించిన మార్పులను గమనించాల్సిందిగా అన్ని శాఖల కార్యదర్శులకు సూచనలు చేసింది.విశాఖ వేదికగా జరిగే పెట్టుబడుల సదస్సు పై మంత్రి వర్గం చర్చించనుంది.

## రోహిత్ పెళ్లికి హాజరైన సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

**హైదరాబాద్:** గురువారం రాత్రి కుటుంబంతో కలిసి సోదరుడి కుమారుడైన నారా రోహిత్ వివాహ వేడుకకు సిఎం చంద్రబాబు దంపతులు,మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. హైదరాబాద్ అజీజ్ నగర్‌లోని ది వెన్యూ కన్వెన్షన్ లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు నారా రోహిత్, శిరీషలను ఆశీర్వదించారు.



భారీ వర్షాలకు నేలకొరిగిన బొప్పాయి చెట్లు

# 5,265 కోట్ల నష్టం

>> ముందుగానే అంచనా వేయడం వల్లే నష్టనివారణ తగ్గిందని, ఒక పద్ధతి ప్రకారం సాంకేతికతను సక్రమంగా వినియోగించామని తెలిపారు. గతంలో విద్యుత్ సరఫరా ఆగితే 10 గంటల వరకు పడ్డేది కాదు కానీ ప్రస్తుతం విద్యుత్ సరఫరా ఆగిన 3 గంటల్లోనే పునరుద్ధరణ జరిగిందని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం సాంకేతికతను ఉపయోగించి ప్రజలకు నష్టం వాటిల్లకుండా చూస్తుంటే కొందరు ఫేక్ పోస్టులు పెడుతున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయడం కూడా వారికి ఇష్టం లేనట్లు ఉందని విమర్శించారు. శాటిలైట్ ఇమేజ్‌ల ఆధారంగా పరిస్థితిని అంచనా వేశామన్నారు.గతంలో గుండ్లకమ్మ, పులిచింతలగేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని మండిపడ్డారు. కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా ప్రతిని ధులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు భరోసా ఇచ్చారని ప్రశంసించారు. వారందరికీ అభినందనలు తెలిపారు. టెక్నాలజీ సాయంతో తుఫాన్ ప్రభావంతో కలిగే నష్టాన్ని తగ్గించ గలిగామన్నారు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేశాయన్నారు. మొదటి రోజునే పరిస్థితులను చాలా వరకూ చక్కదిద్దామన్నారు. ఎప్పటికప్పుడు తుఫాన్‌పై సమీక్షలు నిర్వహించామన్నారు. అంతర్వేది దగ్గర తీరందాటిన రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయన్నారు. శాటి లైట్ ఇమేజ్‌ల ఆధారంగా తుఫాన్ పరిస్థితిని అంచనా వేశామన్నారు. ప్రిపరేషన్, ముందస్తు ప్రణాళికలవల్ల ప్రకృతి వైపరీత్య నష్టాన్ని బాగా తగ్గించామని, వర్షాలు, గాలుల తీవ్రతను అంచనా వేస్తూ ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసి చర్యలు తీసుకున్నామన్నారు. గతంలో తుఫాన్ ప్రభావం తగ్గిన వారం రోజుల వరకు కోలుకునే పరిస్థితి ఉండేది కాదు. తుఫాన్లు, వర్షాలను ఆపలేం కానీ అప్రమత్తత, ముందస్తు చర్యలతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించే అవకాశం ఉందన్నారు. తుఫాను ప్రభావం ఉన్న అన్ని ప్రాంతాల్లో టెక్నాలజీ వినియోగించి నష్టాలను తగ్గించగలిగామన్నారు. భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ఎక్కడెక్కడ ప్రవాహాలు పెద్ద ఎత్తున వస్తాయి అనేది అంచనా వేసి ముందస్తుగా హెచ్చరికలు ఇచ్చామన్నారు. తుఫాన్ కారణంగా దాదాపు రూ.5,265 కోట్ల మేర నష్టం జరిగి ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేశామన్నారు. వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా, రహదారులు రూ.2079 కోట్లు, విద్యుత్, జలవనరుల విభాగం లో రూ.207 కోట్ల నష్టం జరిగిందన్నారు. గతంలో గుండ్లకమ్మ, పులిచింతల గేట్లు కొట్టుకు పోయినా పట్టించుకోలేదన్నారు. తుఫాన్ నష్టాలను పూర్తి స్థాయిలో అంచనా వేసి కేంద్రానికి పంపిస్తామన్నారు. రియల్ టైమ్ లోనే డేటా లేక్ ద్వారా సమాచారం విశ్లేషించి త్వరగా నిర్ణయాలు తీసుకోగలిగా మన్నారు. తుపాను నష్టం తీవ్రత తగ్గేందుకు అంతా మంత్రులు క్షేత్ర స్థాయిలో, ఆర్టీజీఎస్ నుంచి మంత్రి లోకేష్, అనిత ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులుకూడా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు భరోసా ఇచ్చారు. వారందరికీ అభినందనలు తెలియచేస్తున్నాను అన్నారు. టెక్నాలజీ వినియోగించి పంట నష్టాలు, ముంపు ప్రాంతాలు తదితర అంశాలను కూడా గుర్తిస్తాం. కాకినాడలో ఈ తుఫాన్ క్రాస్ చేస్తుందని అనుకున్నామని.. కానీ చివరకు నరసాపురం వద్ద తీరం దాటిందని సిఎం చంద్రబాబు వివరించారు. వారంరోజుల్లోనే పరిస్థితులను చక్కదిద్దామ న్నారు. అన్ని శాఖల సమన్వయంతో పని చేశామని, అయితే అనుకున్న చోట కాకుండా వేరే ప్రాంతాల్లో వర్షాలు కురిశాయని వివరించారు.

# కల్తీ నెయ్యి కేసులో భారీ కుట్ర!

>> ఫిర్యాదు చేయడం విదితమే. 10లక్షల కిలోల నెయ్యి సరఫరాకు ఎఆర్ డైరీకి గత ఏడాది మే 15న ఆర్డర్ ఇచ్చామని, జూన్ 12,20, 25తేదీలతోపాటు జూలై 6తేదీన 4ట్యాంకర్ల కల్తీ నెయ్యి సరఫరా జరిగిందనేది గతంలోనే సిట్‌కు అందిన సమాచారం. ఈ పాపంలో ఐదవదిగా ఎఆర్ డైరీ ఎండి రాజశేఖరన్‌తోపాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రూర్కీ బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక) సిఇఒ అపూర్వ వినయ్ కాంత్ చావ్డాలతోపాటు 15మందివరకు ఉద్యోగులను అరెస్టుచేసిన విషయం విదితమే. ఈ కేసుపై పూర్తిస్థాయిలో నివేదికలు సిబిఐ చీఫ్ సుప్రీంకోర్టుకు సమర్పించారు. సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో తిరిగి దర్యాప్తు ప్రారంభించింది. కల్తీనెయ్యికి సహకరించిన సూత్రధారులను తేల్చాలని ఆదేశించడంతో మళ్లీ రెండురోజులుగా సిబిఐ అధికారులు తిరుపతికి చేరుకుని విచారణ వేగంచేశారు. సిట్ అదుపులో మరో ఐదుమంది టిటిడి ఉద్యోగులు ఉండటం,వారిని విచారణ చేస్తున్నారు.

**ఇక 'మాజీ'ల విచారణ,అరెస్ట్!**

టిటిడి లడ్డూలకు కల్తీనెయ్యి పెద్దమొత్తంలో సరఫరాచేసిన పాపంలో సిబిఐ సిట్ అధికారులు అన్ని కోణాల్లో పూర్తిస్థాయిలో లోతుగా దర్యాప్తుచేపట్టి నివేదికలు సిద్ధం చేశారు. ఇప్పుడు ఆ సమాచారం మేరకు ఢిల్లీ, విశాఖపట్నం,విజయవాడ సిబిఐ అధికారులు డిఎస్పీ స్థాయి అధికారులు ,తిరుపతిలో జిల్లా అదనపు ఎస్పీ వెంకట్రావుతో కలిసి అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లోని కార్యాలయంలో రెండవసారి విచారణ చేస్తున్నారు. నెయ్యి కల్తీచేసి పంపిన కాంట్రాక్టర్లు, ఇక్కడ పరీక్షించి వెనక్కుపంపాల్సిన టిటిడి అధికారులు, ల్యాబ్, మార్కెటింగ్, విజిలెన్స్ ఉద్యోగులు పాత్రపై ఉన్న నివేదికలతో పోల్చుకుంటున్నారు. ఇప్పుడు అన్నికోణాల్లోనూ సిద్ధమైన సిట్ తాజా అప్పన్న అరెస్ట్‌తో ఇక కీలకమైన గత టిటిడి ధర్మకర్తలమండలి మాజీ ఛైర్మన్లతోబాటు కొందరు మాజీ సభ్యులను,టిటిడిలో గతంలో పనిచేసిన ఓ అధికారిని, కొనుగోళ్ల కమిటీలో ఉన్న అధికారులను అరెస్ట్‌చేసేందుకు రంగం సిద్ధమవుతోందనేది సమాచారం. నోటీసులు ఇచ్చి ఈ వారంలో విచారణకు పిలవనున్నారని తెలుస్తోంది. మరీ రానున్న రోజుల్లో మాజీలు అరెస్ట్, కొందరు టిటిడి అధికారుల అరెస్ట్ తప్పదనేది స్పష్టమవుతోంది.

# ప్రతి రైతును ఆదుకొంటాం

>> తెలుసుకున్నారు.ఇతర పంటలను, ధ్వంసమై రోడ్లు,పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆయన పరామర్శించారు.పంట నష్టంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. తుఫాన్‌తో నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఆదుకుంటామని పవన్ కళ్యాణ్ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రైతులు పవన్‌కు తమ గోడు విన్పించారు. తడిసిన ధాన్యం,రంగు మారిన ధాన్యం,కొనుగోలు చేయాలని కోరారు.ఇటువంటి ప్రకృతి విపత్తుల సమయంలో కౌలు రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుంచి కౌలు రైతులకు సాయం అందేలా చూడాలని వేడుకున్నారు. రెండు మూడు రోజుల్లో పంట నష్టం అంచనాలు పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని పవన్‌కి కలెక్టర్ బాలాజీ వివరించారు. రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం...ఎవరూ ఆందోళన చెందకూడదని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. అయితే, ముందస్తుగా తీసుకున్న చర్యలతో నష్ట నివారణ కొంత వరకు తగ్గించామని డిప్యూటీ సిఎం పవన్ తెలిపారు. ప్రతి జిల్లా కలెక్టర్,ప్రభుత్వ యంత్రాంగం బాగా పని చేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు ప్రజలకు బియ్యం ఉచితంగా ఇస్తున్నాం. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాం. ఇళ్ళకు వెళ్ళే సమయంలో కూడా ఒక్కో కుటుంబానికి మూడు వేల రూపాయలు ఇస్తున్నామని పవన్ కళ్యాణ్ అన్నారు.. మండలి బుద్ధప్రసాద్ చెప్పిన సమస్యలు పరిష్కరిస్తాం. ఆక్వా రైతులు ఇబ్బందులు నా దృష్టికి వచ్చాయి. సిఎంతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో రోడ్లు పాడైతే యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తాం. రెండు రోజుల్లో మొత్తం చెత్తను క్లీన్ చేలా వేలాది మంది సిబ్బంది పని చేస్తున్నారని పవన్‌కల్యాణ్ తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గంలో పర్యటించిన పవన్ కళ్యాణ్ మొంథా తుపాను వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి ఆవేదన తెలుసుకున్నారు. అనంతరం కృష్ణా జిల్లా అధికారులు అవనిగడ్డలో తుపాను నష్టంపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన పరిశీలించారు. ఈసందర్భంగా పవన్ మాట్లాడుతూ 'ప్రభుత్వం ముందస్తు సన్నద్ధత మూలంగా మొంథా తుపానును సమర్థవంతంగా ఎదుర్కోగలిగాం. పక్కా ప్రణాళికతో నష్టం తీవ్రతను తగ్గించాం. సిఎం చంద్రబాబు ముందు ముందుచూపు కారణంగానే తగినన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. వీడియో కాన్ఫరెన్సులు, ఆర్టీజీఎస్ ద్వారా 24 గంటలు పరిస్థితులను పర్యవేక్షిస్తూ.. అటు యంత్రాంగాన్ని, ఇటు గ్రామ స్థాయి వరకు ప్రజలను అప్రమత్తం చేశాం. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా లక్ష 16 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశాం. ఈ విపత్తులో కౌలు రైతులు కూడా నష్టపోయిన విషయం కూడా సిఎం దృష్టికి తీసుకువెళతాను అన్నారు. తుఫాన్ అనంతర ఉపశమన చర్యలను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాం. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో సుమారు 274 కిలోమీటర్లమేర రహదారులు దెబ్బతిన్నట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. దెబ్బతిన్న అన్ని రోడ్లను శాశ్వత ప్రాతిపదికన పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించాం. పల్లపు ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించడంతోపాటు అంటు వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో సూపర్ శానిటేషన్.. సూపర్ క్లోరినేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టాం. 1,583 గ్రామాలు తీవ్రంగా ప్రభావితం కాగా, మొత్తం 21,055 మంది సిబ్బందిని పారిశుధ్య నిర్వహణకు వినియోగిస్తున్నాం. తాగునీటి సరఫరా వ్యవస్థకు ఇబ్బంది ఏర్పడిన చోట్ల ప్రయత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నాం.

మొంథా ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస శిబిరాల్లో ఉన్న వారికి 25 కేజీల బియ్యాన్ని, ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు, చేనేత కార్మికులకు 50 కేజీల బియ్యం ఇవ్వాలని నిర్ణయించాం. కేజీ కందిపప్పు, లీటర్ పామాయిల్ ప్యాకెట్, కేజీ ఉల్లిపాయలు, 1 కిలో బంగాళాదుంపలు, కెజి పంచదార కూడా కూటమి ప్రభుత్వం ఉచితంగా ఇస్తుంది. శిబిరాల్లో ఉన్న వారికి ఇళ్లకు వెళ్లే ముందే ఒక్కొక్కరికీ రూ. వెయ్యి చొప్పున ఇస్తున్నాం. తుపాను వల్ల సంభవించిన నష్టంపై ప్రాథమిక నివేదిక రాగానే కేంద్ర సహకారం కోరుతామన్నారు.

## జస్టిస్ సూర్యకాంత్

>> శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ గురువారం ఎక్స్‌లో పోస్టుచేశారు. జస్టిస్ సూర్య కాంత్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నవంబరు 24న బాధ్యతల స్వీకరించనుండగా, 2027 ఫిబ్రవరి 9వరకు సిజెఐగా కొనసాగను న్నారు. నూతన సిజెగా నియమితులైన జస్టిస్ సూర్యకాంత్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, న్యాయ శాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## 20 యేళ్ల జైలు

>> ఆధ్వర్యంలో ఈకేసు దర్యాప్తుచేసి చిత్తూరు ఫోక్సో కోర్టులో చార్జ్‌షీటుదాఖలుచేశారు. చిత్తూరు ఫోక్సో కోర్టు స్పెషల్ జడ్జి ఎం.శంకర్‌రావు ఈ కేసు విచారణ పూర్తి చేసి గురువారం తీర్పు వెల్లడించారు. ఈకేసుకు సంబంధించి నింది తుడు పూలా నరేంద్రరెడ్డిపై నేరారోపణ నిజం కావడంతో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 10 వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు బాధితురాలికి ఒక లక్ష రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం తరపున చెల్లించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ను కోర్టు ఆదేశించింది.

## ప్రకాశం బ్యారేజ్‌కి పోటెత్తిన వరద

>> నీటిలో చిక్కుకుపోయాయి. ఆ జాబితాలో గ్రామాలు, పంట పొలాలు సైతం ఉన్నాయి. ఈ నేపథ్యంలో బ్యారేజీ నుంచి దిగువకు నీటికి విడుదల చేసేందుకు ఉన్నతాధికారులతో నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు చర్చలు జరుపుతున్నారు. ఇక బ్యారేజీ దిగువనున్న లంక గ్రామాల ప్రజలను అధికారులు ఇప్పటికే అప్రమత్తం చేశారు. కృష్ణా నదితోపాటు దాని ఉప నదులకు భారీ వరద నీరు వచ్చి చేరడంతో.. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని భారీ నీటి పారుదల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. ప్రకాశం బ్యారేజీవద్ద నదిలోని వరదనీటి ప్రవాహాన్ని ఉన్నతాధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసినట్లు చెప్పారు.కృష్ణా డెల్టా పరిధిలో అధికారులంతా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ.. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

## ప్రతి నియోజకవర్గంలో ఇక జాబ్ మేళాలు

>> సీఎం సూచించారు.'పోర్టల్‌లో ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, ఇంజినీరింగ్ కళాశాలలు, యూనివర్సిటీలు, వివిధ విద్యా సంస్థలతో పరిశ్రమలు, సంస్థలను అనుసంధానించాలన్నారు. ఎపి ఎన్ఆర్టీ ద్వారా ఉద్యోగ సమాచారం పొందేలా చూడాలి. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఎపిలో యువత అందరికీ ఏ రంగంలో నైపుణ్యం కావాలో దానికి సంబంధించిన శిక్షణ... అలాగా ప్రస్తుతమున్న సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునేలా పున:శిక్షణ, ఉత్తమ శిక్షణ అందించాలి' అని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

## ట్రంప్‌తో జిన్‌పింగ్ సుదీర్ఘ చర్చలు

>> (అరుదైన ఖనిజాలు) ఎగుమతులపై కూడా కీలక ఒప్పందం కుదిరింది. ఇకపై చైనా నుంచి అమెరికాకు ఈ అరుదైన ఖనిజాల సరఫరాలో ఎలాంటి ఆటంకం ఉండబోదని ట్రంప్ వెల్లడించారు. ఒక సంవత్సరం పాటు ఈ ఎగుమతులు నిరంతరంగా సాగేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. ఈ భేటీ సందర్భంగా ట్రంప్, చైనా అధ్యక్షుడిపై ప్రశంసలు కురిపించారు. 'జిన్‌పింగ్ గొప్ప నాయకుడు. ఆయనకు 10కి 12 మార్కులు ఇసా' అని ట్రంప్ అన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై అమెరికాతో కలిసి పనిచేయడానికి చైనా అంగీకరించిందని తెలిపారు. అదేవిధంగా వచ్చే ఏడాది ఏప్రిల్‌లో తాను చైనాలో సందర్శించనున్నట్లు వెల్లడించారు. అనంతరం జిన్‌పింగ్ కూడా అమెరికా పర్యటనకు రావచ్చని ఆయన చెప్పారు. ఈ భేటీతో ఇరు దేశాల మధ్య నెలలుగా కొనసాగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు కొంత సడలే అవకాశం కనిపిస్తోంది. ఇక ఫెంటనిల్ టారిఫ్‌ల తగ్గింపు, రేర్ ఎర్త్ ఎగుమతి ఒప్పందం, సోయాబీన్ కొనుగోళ్ల పునరుద్ధరణతో వాణిజ్య సంబంధాలు కొత్త దశలోకి వెళ్లే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# సిఎం దార్శనికతతో తప్పిన ముప్పు

**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత మరోసారి నిజమైందని సిఎంవో వర్గాలు వెల్లడించాయి.ఆయన ఎంతో సమయస్ఫూర్తితో అమలులోకి తీసుకుని వచ్చిన టెక్నాలజీ సహాయంతో పెను ప్రమాదాలు తప్పాయి. విపత్తుల నిర్వహణలో డ్రోన్ల వినియోగం కీలకంగా మారింది. అధికార యంత్రాంగం బాధ్యతగా పనిచేస్తుంది. కృష్ణా నదిలో ఎగువ నుంచి కొట్టుకుని వస్తున్న బోటును గుర్తించి విపత్తుల నిర్వహణ సంస్థలోని కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన స్పందించిన విపత్తుల నిర్వహణ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీపక్ స్వయంగా ఎస్‌డిఆర్ఎఫ్ డ్రోన్ల బృందంతో సమన్వయం చేసుకుని పర్యవేక్షించారు.
డ్రోన్లతో తుమ్మలపాలెం వద్ద బోటుని గుర్తించి ఎస్‌డిఆర్ఎఫ్, గజ ఈతగాళ్ల సహాయంతో బోటును ఒడ్డుకు చేర్చి ప్రమాదం తప్పించారు. కృష్ణా నది వరద ఉధృతిలో ప్రకాశం బ్యారేజి గేట్ల దగ్గరకు వచ్చి ఉంటే పెనుముప్పు సంభవించేది.గత సంవత్సరం బుడమేరు వరదల్లో ప్రకాశం బ్యారేజి గేటులో చిక్కుకున్న బోటు తీయడానికి ఎనిమిది రోజులపాటు, అధికార యంత్రాంగం పడిన శ్రమ గుర్తు చేసుకున్నారు.

## రాష్ట్ర ఆధికారిక కార్యక్రమంగా భక్త కనకదాస జయంతి: మంత్రి సవిత

**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** భక్త కనకదాస జయంతిని రాష్ట్ర అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తామని, ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు రెండు రోజుల్లో జారీ అవుతాయని మంత్రి సవిత తెలిపారు. వచ్చే నెల 8న ఈ కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయిలో అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో నిర్వహించనున్నామని, మంత్రి నారా లోకేష్ హాజరవుతారని చెప్పారు. సామాజిక వేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస తన కీర్తనలు, రచనలతో సమాజంలోని అసమానతలపైన, కుల వ్యవస్థపైనా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని పేర్కొన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన బిసి వసతి గృహాల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం రూ.60 కోట్లు మంజూరు చేసినట్లు బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. గత ప్రభుత్వం బిసి వసతి గృహాలను గాలికి వదిలేసిందన్నారు. విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లించక పోగా, కనీసం వసతి గృహాలకు మరమ్మతులు కూడా నిర్వహించలేదని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వసతి గృహ విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తుందన్నారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నట్లు చెప్పారు.

## మహిళల వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌కు టీమిండియా

**నవీముంబయి, అక్టోబరు 30:** మహిళల ప్రంచకప్‌లో భారత్ మహిళా జట్టు ఎనిమిదిసార్లు ఛాంపియన్ ఆస్ట్రేలియాకు చెక్ పెడుతూ రికార్డు లక్ష్యాన్ని మరో ఓవర్ ఉండగానే గెలుపుసాధించింది. భారీ ఛేదనలో జెమీమా రోడ్రిగ్స్(127 నాటౌట్) చిరస్మరణీయ శతకంతో చెలరేగగా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(89)తో సెంచరీ భాగస్వామ్యంతో విజయానికి బాటలు వేశారు. ఆఖర్లో రీచా ఘోష్(26), అమన్‌జోత్ కౌర్(11 నాటౌట్) ఒత్తిడిలోనూ గొప్పగా ఆడటంతో వరల్డ్ కప్ నాకౌట్ చరిత్రలో టీమిండియా అత్యధిక లక్ష్యాన్ని చేదించింది. 5 వికెట్ల తేడాతో కంగారూలను ఓడించిన హర్మన్‌ప్రీత్ సేన ఆదివారం దక్షిణాఫ్రికాతో టైటిల్ పోరులో తలపడనుంది. సొంతగడ్డపై జరుగుతున్న వన్డే ప్రపంచ కప్‌లో ఫేవరెట్ భారత జట్టు గొప్ప పోరాటపటిమతో ఫైనల్ చేరింది. లీగ్ దశలో న్యూజిలాండ్‌పై భారీ విజయంతో సెమీస్ చేరిన టీమిండియా అదిరే ఆటతో ఆస్ట్రేలియాను మట్టికరిపించింది. బౌలర్లు అదేపనిగా పరుగులు సమర్పించుకోవడంతో కంగారూ టీమ్ 339 పరుగుల కష్ట సాధ్యమైన లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇన్నింగ్స్ రెండో ఓవర్లోనే షఫాలీ వర్మ(10) ఎల్బీగా ఔటయ్యింది. ఫామ్‌లో ఉన్న స్మృతి మంధాన(24) దురదృష్టవశాత్తూ వికెట్ కీపర్ చేతికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. జెమీమా రోడ్రిగ్స్(127 నాటౌట్), హర్మన్‌ప్రీత్ కౌర్(89)లు క్రీజులో పాతుకుపోయి ప్రత్యర్థి బౌలర్లకు పరీక్ష పెట్టారు. రికార్డు లక్ష్యాన్ని కరిగించి రికార్డు నెలకొల్పింది టీమిండియా. ఏమాత్రం ఒత్తిడికి లోనవ్వకుండా కంగారూలను కంగారెత్తించిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన 2017 సెమీఫైనల్ ఫలితాన్ని పునరావృతం చేసింది.

## ప్రభుత్వ జీవోల గోప్యతపై హైకోర్టులో పిల్

**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం పలు జీవోలను బహిరంగపర్చకుండా గోప్యంగా ఉంచుతోందంటూ హైకోర్టులో పిల్ దాఖలైంది. పిల్‌ను విచారించిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది.

# ఇక రాష్ట్ర పండుగగా సిపి బ్రౌన్ జయంతి

**అనంతపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్తబ్యూరో :** తెలుగు సూర్యుడుగా పేరుపొందిన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (సిపి బ్రౌన్) జయంతిని ఈ యేడాది నుండి ప్రతి నవంబరు 10 వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు ప్రకటించడం పట్ల ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, విమలా శాంతి సాహితీ సాంస్కృతిక సేవాసంస్థ, ఉమ్మిడిశెట్టి సాహితీ ట్రస్ట్, అనంతపురం జిల్లా రచయితల సంఘం, తెలుగు వెలుగు, స్పందనఖి అనంతకవుల వేదిక, సాహితీ స్రవంతి,కవి సమ్మేళనం, మహాబోధి, వేమన విజ్ఞాన కేంద్రం, సాహిత్య భారతి, తెలుగు వెలుగు, తెలుగు భాషా పరిరక్షణ వేదిక, గుర్రం జాషువ సాహిత్య పీఠం మొదలైన సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. తెలుగు ఇంగ్లీషు, ఇంగ్లీష్ తెలుగు నిఘంటువులు రచించి, వేమన పద్యాలను తొలిసారిగా వెలుగులోకి తెచ్చారు బ్రౌన్. కడపలో ఇప్పుడు ఉన్న సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ఒకనాడు బ్రౌన్ నివసించిన స్థలం. ఆంగ్లేయుడు అయిన బ్రౌన్ తెలుగు భాష నేర్చుకొని, ప్రాచీన తెలుగు గ్రంథాల రాత సేకరించి, సొంత జీతంలోంచి పండితులకు జీతాలిచ్చి, తాళపత్ర గ్రంథాలను పరిష్కరింపజేసి, ప్రచురించిన గొప్ప వ్యక్తి సిపి బ్రౌన్.1784లో పుట్టి, 1878లో మరణించిన బ్రౌన్ జయంతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం ఎంతైనా ప్రశంసనీయమని భాషా సాహిత్యవేత్తలు మెచ్చుకున్నారు.

## వారం - వర్జ్యం

31-10-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
నవమి ఉ.10.00
ధనిష్ఠ సా.6.45
వర్జ్యం : రా.1.47-3.21
దు.ఉ.8.24-9.10, 2) మ.12.15-1.01
శుభసమయం:ఉ.10.30-11.15
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** అమ్మకాలు, కొనుగోలు, చిట్‌ఫండ్ వ్యవహారాలకు దూరంగా ఉండండి.

**వృషభం:** ఎదుటివారి మాట సావధానంగా ఆలకించండి. ఆర్థికాంశాలు అనుకూలం.

**మిథునం:** శాంతము వహించడం వలన అనేక లాభాలు కలుగుతాయి.

**కర్కాటకం :** మిత్రుల నుండి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

**సింహం:** నూతన పెట్టుబడులకు కుటుంబ సభ్యుల ప్రోత్సాహం లభిస్తుంది..

**కన్య :** ఆస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి. స్థలాలు కొనుగోలు.

**తుల :** ఇంటి యందు శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఉద్యోగులకు బదిలీలు.

**వృశ్చికం:** సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి

**ధనుస్సు:** పనులు అప్రయత్నంగా పూర్తి చేస్తారు. శుభవార్తలు.

**మకరం:** అందరిలో ప్రత్యేకమైన గుర్తింపు లభిస్తుంది. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** తండ్రి ద్వారా ఆస్తి లాభం పొందుతారు. బంధువులకలయిక.

**మీనం :** ఆర్థిక స్థితిగతులు మెరుగైన దిశలో వుంటాయి. వాహన సౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చిన్నారుల కిడ్నాప్ కలకలం

>> మహారాష్ట్ర రాజధాని ముంబయిలో ఈ సంఘటన జరిగింది. పోవై ప్రాంతంలోని ఆర్ఎ స్టూడియోలో యాక్టింగ్ క్లాసులు జరుగుతుంటాయి. కాగా, రోహిత్ ఆర్య అనే వ్యక్తి ఆ స్టూడియోలో పని చేస్తున్నాడు. అతడికి యూట్యూబ్ ఛానెల్ కూడా ఉన్నది. గత నాలుగు రోజులుగా రోహిత్ ఆడిషన్లు నిర్వహిస్తున్నాడు. దీంతో గురువారం ఉదయం సుమారు వంద మంది పిల్లలు ఆడిషన్ల కోసం ఆ స్టూడియోకు వచ్చారు. అయితే 80 మంది పిల్లలను అతడు బయటకు వెళ్లనిచ్చాడు. సుమారు 20 మంది పిల్లలను స్టూడియో లోపల ఉంచి నిర్బంధించాడు. దీంతో తమను కాపాడాలంటూ వారు హాహాకారాలు చేశారు. మరోవైపు రోహిత్ ఆర్య ఆ తర్వాత ఒక వీడియో క్లిప్ విడుదల చేశాడు. కొంత మంది వ్యక్తులతో మాట్లాడటం కోసమే పిల్లలను బందీలుగా ఉంచినట్లు తెలిపాడు. తనకు పెద్దగా ఆర్థిక డిమాండ్లు లేవని చెప్పాడు. తన డిమాండ్లు నైతికమైనవని అన్నాడు. పోలీసులు, అధికారులు దూకుడుగా వ్యవహరించవద్దని, తనను రెచ్చగొట్టవద్దని హెచ్చరించాడు. తన డిమాండ్లు నెరవేర్చకపోతే ఆ ప్రాంగణానికి నిప్పు పెడతానని, తనతో పాటు పిల్లలకు హాని జరుగుతుందని వార్నింగ్ ఇచ్చాడు. కాగా, పిల్లల కిడ్నాప్, నిర్బంధం గురించి తెలుసుకున్న తల్లిదండ్రులు ఆందోళన చెందారు. పెద్ద సంఖ్యలో ఆ స్టూడియో ముందు గుమిగూడారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకున్నారు. పిల్లలను కిడ్నాప్ చేసి నిర్బంధించిన రోహిత్ ఆర్యతో మాట్లాడారు. మరోవైపు పిల్లలందరినీ రక్షించి వారి కుటుంబాలకు అప్పగించిన పోలీసులు అరెస్టుచేసేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో కాల్పులు జరిపాడని, రక్షణ చర్యల్లో భాగంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో తీవ్ర గాయాలు అయిన రోహిత్‌ను ఆసుపత్రికి చేర్చారు. అయితే అప్పటికే మృతిచెందినట్లు ఆసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. సంఘటనా స్థలంనుంచి ఒక ఎయిర్‌గన్, కొన్ని రసాయనాలు పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. అతడు ఎందుకు ఇలా చేశాడు అన్నది తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఆ వ్యక్తి మానసికంగా స్థిరంగా లేడని వెల్లడించారు.

# సంగం బ్యారేజ్‌కు తప్పిన ముప్పు

>> జిల్లా ఎస్పి అజితా వెజండ్లని ఆయన అభినందించారు. అలాగే ఎన్‌డిఆర్ఎఫ్ బృందం, ఎస్‌డిఆర్ఫ్ బృందాన్ని, పోలీసులను, ఇరిగేషన్, మండల స్థాయి అధికారులందరికి ప్రశంసలు దక్కాయి. ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాల సేవలను అభినందిస్తు ఆత్మకూరు ఆర్‌డిఒ పావని, తహసిల్దారు సోమ్లానాయక్, వారికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. వారి సేవలను అభినందించారు.
ప్రమాద సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. హుటాహుటిన అధికారులను అప్రమత్తం చేసి, ప్రతి బృందానికి స్పష్టమైన బాధ్యతలు అప్పగించారు. మొత్తం 30 మంది చొప్పున ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు, 100 మంది పోలీసు సిబ్బంది, కృష్ణపట్నం పోర్టు గస్తీ బృందం, ఫైర్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంగా కృషి చేయడంతో పడవను సురక్షితంగా ఒడ్డుకు చేర్చగలిగామని కలెక్టర్ వివరించారు. ప్రవాహ ధాటికి తీసుకురాలేకపోయిన మూడవ పడవను గురువారం ఉదయం చాకచక్యంగా ఒడ్డుకు చేర్చారు. లక్ష క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతున్న సమయంలో 30 టన్నుల పడవ ప్రాజెక్టుకు తగిలితే సంగం బ్యారేజ్ ఉనికే ప్రశ్నార్థకమయ్యేదని కలెక్టర్ అన్నారు. అంతేకాకుండా 85 గేట్లతో 3,85,000 ఎకరాలు ఆయకట్టు భూములను సస్యశ్యామలం చేస్తున్న సంగం బ్యారేజ్‌కు ప్రమాదం జరిగి ఉంటే నీరు వృధాగా పోయి రాబోయే సీజన్ లో రైతులు నష్టపోయేవారన్నారు. అలాగే పొదలకూరు, సంగం గ్రామాలకు మధ్య రాకపోకలు స్థంభించేవని అన్నారు.

# తిరుమల సమాచారం

## ఆరురకాల పత్రాలతో పుష్పయాగం



**తిరుమల,అక్టోబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి కార్తీకమాసంలో శ్రవణానక్షత్రాన జరిపే పుష్పయాగమహోత్సవం గురువారం మధ్యాహ్నం శాస్త్రోక్తంగా ఆలయంలో చేపట్టారు. సువాసనలు వెదజల్లే 16 రకాల పుష్పాలు, ఆరురకాల పత్రాలతో ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి వేడుకగా పుష్పార్చన నిర్వహించారు. రంగురంగుల పుష్పాలు, పత్రాల మధ్య స్వామిఅమ్మవార్లు వైభవం మరింత ఇనుమడించింది. మధ్యాహ్నం 1గంట నుండి సాయంత్రం 4గంటల వరకు కల్యాణోత్సవమండపంలో మహోత్సవం కన్నులపండువగా జరిగింది. ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, ఆభరణాలతో అలంకరించి పుష్పకైంకర్యం చేశారు. చామంతి, సంపంగి,రోజా,గన్నేరు, మల్లె,మొల్లలు, కనకాంబరం,తామర, మానుసంపంగి, ఇతరపుష్పాలు, తులసి, మరువం, దవణం, బిల్వం, పన్నీరు,కదిరిపచ్చ పత్రాలతో ఉత్సవమూర్తులను అభిషేకించారు. వేదపండితులు రుగ్వేదం, యజుర్వేదం, కృష్ణవేదం, సామవేదం అధర్వణవేదాలను పఠిస్తుండగా 20 సార్లు వివిధ రకాల పుష్పాలతో అర్చించారు. ఉత్సవమూర్తుల నిలువెత్తు వరకు ఉండేలా పుష్పనివేదన చేశారు. పుష్పయాగానికి 9టన్నుల పుష్పాలు, పత్రాలను దాతలు అందించారు. శ్రీవారి పుష్పయాగ మహోత్సవానికి పుష్పాలు సేకరించిన ఉద్యానవనవిభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసన్‌ను అభినందించారు. ఈ వేడుకల్లో టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు. అంతకుముందు ఉదయం పాపవినాశనం మార్గంలోని ఉద్యానవనం నుండి పుష్పాలను భక్తితో ఊరేగింపుగా ఆలయంలోనికి చేర్చారు.

## నవంబర్ 2న ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపు

**తిరుమల,అక్టోబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసంలో పవిత్రమైన ద్వాదశి ఘడియల్లో కైశికద్వాదశి ఉత్సవం తిరుమలలో అత్యంత వేడుకగా జరుగుతుంది. 2వతేదీ ఆదివారం వేకువజామున సూర్యోదయానికి ముందే ఉగ్రశ్రీనివాసమూర్తి ఉభయదేవేరులతో కలిసి ఆలయ మాఢవీధుల్లో ఊరేగి స్తారు. భక్తులకు దర్శనం కల్పిస్తారు. వైష్ణవక్షేత్రాల్లో కైశికద్వాదశి అత్యంత పవిత్రమైనది. ఏడాదిలో ఒక్కరోజు మాత్రమే ఉగ్రశ్రీనివాసమూర్తి ఆలయం నుండి వెలుపలకు వచ్చి ఊరేగింపు ఉంటుంది. మిగిలిన రోజుల్లో మలయప్పస్వామి ఉత్సవమూర్తులు ఊరేగిస్తారు.

## కపిలేశ్వర సన్నిధిలో చండీహోమం ఆరంభం



**తిరుమల,అక్టోబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి కపిలేశ్వర ఆలయంలో ప్రముఖ శైవాలయంలో కార్తీకమాస పూజల్లో భాగంగా గురువారం నుండి చండీహోమం చేపడుతున్నారు. ఆలయ అర్చకులు ఉదయం శాస్త్రోక్తంగా ఆలయంలో యాగశాలలో పూజ, హోమం, లఘుపూర్ణాహుతి,నివేదన ,హారతి చేపట్టారు. సాయంత్రం హోమం, సహస్రనామార్చన, విశేషదీపారాధన జరిపించారు. నవంబర్ 7వతేదీ వరకు ఈ చండీహోమం జరగనుంది. సాయంత్రం 6గంటల నుండి రాత్రి 8గంటల వరకు హోమం, చండీపారాయణం, సహస్రనామార్చన, విశేషదీపారాధన చేపట్టారు. 500 రూపాయలు చెల్లించి గృహస్థభక్తులు ఈ హోమంలో పాల్గోనవచ్చు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గోన్నారు.

## కేంద్ర, రాష్ట్రాల సమన్వయం వల్ల తుఫాన్ భారీ నష్టం తగ్గింది : ఎమ్మెల్యే సిఎం రమేశ్



**తిరుమల,అక్టోబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ఇటీవల ఆంధ్రప్రదేశ్‌ను భారీ వర్షాలతో వణికించిన మొంథాతుఫాన్ ప్రభావాన్ని ముందుచూపుతో ప్రాణనష్టం జరగకుండా, భారీ నష్టం వాటిల్లకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేశారని బిజెపి ఎంఎల్ఎ సిఎం రమేశ్ తెలిపారు. తుఫాన్‌పై ఎప్పటికప్పుడు కేంద్రప్రభుత్వం, ప్రధాని మోదీ ,ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబునాయుడు సమన్వయంగా పర్యవేక్షించి భారీనష్టాన్ని తగ్గించగలిగారన్నారు. రాష్ట్రంలో అందరికీ మంచి జరుగుతుందని, బాధితులకు నష్టపరిహారం అందుతుందని తెలిపారు. గురువారం ఉదయం సిఎం రమేశ్ కుటుంబంతో కలసి విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి దర్శనంతో మనసు ఆనందం: డ్రమ్స్‌శివమణి



**తిరుమల,అక్టోబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** "సినీనటుడు బాలకృష్ణ నటించిన అఖండ-2"చిత్రానికి నేపథ్య సంగీతం పూర్తిచేసిన తరువాత తిరుమలకు వచ్చానని సంగీత దర్శకుడు శివమణి తెలిపారు. ఏడుకొండలకు చేరుకుని దేవదేవుని దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. గురువారం ఉదయం సినీ సంగీత దర్శకుడు శివమణి కుటుంబంతో కలసి విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.





## తిరుపతిలో ఏక్‌భారత్ శ్రేష్ఠభారత్ ర్యాలీ

**తిరుపతి,అక్టోబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** భారత దేశ ఉక్కుమనిషి,జాతినిర్మాత సర్దార్ వల్లభాయి పటేల్ జయంతిని పురస్కరించుకుని తిరుపతిలో బిజెపి నాయకులు ఏక్‌భారత్ శ్రేష్టభారత్ ర్యాలీ నిర్వహించారు. ప్రజలందరితో కలసి ఐక్యంగా కేంద్రప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వశాఖ సంయుక్తంగా ఈ పాదయాత్ర ర్యాలీని చేపట్టింది. తిరుపతిలో జ్యోతిరావుపూలే విగ్రహం నుండి తుడ కార్యాలయం వరకు ఈ ర్యాలీ సాగింది. ఈచారిత్ర ప్రయాణాన్ని చిం స్మరణీయంగా ప్రజలు భావించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్రనేత జల్లిమధుసూదన్, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాధరెడ్డి, పొనగంటి భాస్కర్,వరప్రసాద్, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, చంద్రబాబు,సుబ్రమణ్యం యాదవ్ విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## మున్నేరు, కృష్ణ ప్రవాహాలపై నిరంతర అప్రమత్తత

**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ ప్రాంతంలో కురిసిన వర్షాలతో మున్నేరుకు వరద పోటెత్తుతోందని.. ఈ నేపథ్యంలో మున్నేరుతో పాటు కృష్ణానదిలోని వరద ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షి స్తూ అప్రమత్తంగా ఉంటున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ శ తెలిపారు. గురువారం కలెక్టర్ లక్ష్మీ శ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు.. నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్యతో కలిసి కీసర వంతెన వద్ద మున్నేరు వరద ఉధృతిని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీ శ, సీపీ రాజశేఖరబాబు వివిధ ప్రాంతాల్లో మున్నేరు వరద పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీ శ మాట్లాడుతూ కృష్ణా, మున్నేరు, కట్టలేరు, వైరా, పాలేరులోని ప్రవాహాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టామని.. మున్నేరుకు అటూఇటూ ఉన్న 40 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశామని తెలిపారు. ఎవరికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బందిలేకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నామని.. గ్రామ సచివాలయాలు, పాఠశాలలను సిద్ధంగా ఉంచామని, ఏ ఇబ్బంది తలెత్తినా వెనువెంటనే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే ప్రణాళికలతో ముందుకెళ్తున్నామన్నారు. జాతీయ రహదారులు (ఎన్‌హెచ్), ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్.. ఇలా వివిధ శాఖల అధికారుల బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. వాహనాల రాకపోకలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే ప్రత్యామ్నాయ రహదారులకు సంబంధించి కూడా ప్రణాళికలు ఉన్నట్లు కలెక్టర్ లక్ష్మీ శ వివరించారు. రైతులెవరూ ఆందోళన చెందాల్సి న అవసరం లేదని.. నష్టాల తుది అంచనాల నివేదికలకు అనుగుణంగా నష్టపోయిన ప్రతిరైతుకూ పరిహారం అందించి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కలెక్టర్ లక్ష్మీ శ తెలిపారు. అన్నదాతల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారని, సూచనలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజీకి కూడా వరద నీరు పోటెత్తుతోంది.. ఈ నేపథ్యంలో బ్యారేజీకి ఎగువున, దిగువున ప్రాంతాల ప్రజలకు ఇప్పటికే హెచ్చరికలు జారీచేశామన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా & పారిశుద్ధ్య విభాగం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నం. AE1/13&14/2025-26 తేది: 27.10.2025
కడప జిల్లాలో గ్రావిటీ & వ్యాక్యూమ్ ఫీడ్ గ్యాస్ క్లోరినేషన్ సిస్టమ్ యొక్క సరఫరా మరియు స్థాపన & అనుబంధ భాగాలతో సహా సబ్ మెర్సిబుల్ పంప్‌సెట్ యొక్క ధర, సరఫరా, అందివేత, స్థాపన 2 పనులకు అంచనా ధర : రూ.17.52 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. ఇ-మార్కెట్‌లో టెండర్ డాక్యుమెంట్లు 03.11.2025 నుండి 17.11.2025 మ.3.30గం. వరకు అందుబాటులో ఉంటాయి. తదుపరి వివరాలు దిగువ సంతకందారుని నుండి పొందవచ్చును.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, RWS&S సర్కిల్, కడప.
DIPR.NO. 17909/CL/ADVT/1/1/2022-23 తేదీ: 30.10.2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నం. 41 to 42/TO/2025-26 తేది: 27.10.2025
YSR జిల్లా ప్రొద్దుటూరు (R&B) డివిజన్‌లో 2025-26 సంవత్సరానికి 02నం.ల పనులకు అంచనా మొత్తం రూ.7.47 లక్షలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతుంది. టెండర్‌దారు టెండర్ షెడ్యూల్స్‌ను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.apeprocurement.gov.in నుండి 03.11.2025 నుండి 17.11.2025 మ.3.00గం. వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), ప్రొద్దుటూరు.
DIPR.NO. 17901/CL/ADVT/1/1/2022-23 తేదీ: 30.10.2025

హోమి భాభా కేన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ సెంటర్
న(టాటా మెమోరియల్ సెంటర్ యొక్క ఒక యూనిట్)
(భారత ప్రభుత్వ, అణుశక్తి విభాగం అధీనంలోని ఒక గ్రాంట్-ఇన్-ఎయిడ్ సంస్థ)
అగనంపూడి, గాజువాక మండలం, విశాఖపట్నం -530053
టెలి: 0891-2871543
టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన
హోమి భాభా కేన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ సెంటర్, అగనంపూడి వద్ద, గాజువాక మండలం, విశాఖపట్నం-530053కు క్రింది ఐటమ్‌ల సరఫరా.
HBCH & RC వద్ద క్రింద పేర్కొన్న సర్వీసులకు అర్హులైన బిడ్డర్ల నుండి HBCH & RC, TWO పార్ట్ ప్రాతిపదికలో సీల్డ్ టెండర్ కోరబడుతోంది.

| టెండర్ నం. | ఉత్పత్తుల వివరణ | బిడ్ సెక్యూరిటీ (EMD) రిఫండబుల్ | దాఖలుకు చివరి తేదీ | టెక్నికల్ బిడ్ తెరచుట |
|---|---|---|---|---|
| HBCHRCV/STO/RC/ 2025-26/RV-IX | హౌస్ కీపింగ్ ఐటమ్‌లు | రూ. 83,000/- | 24.11.2025 సా.5.00గం. | 25.11.2025 ఉ.11.00గం. |

టెండర్ తేదీ యొక్క ప్రారంభం : 22.10.2025 నుండి 24.11.2025 సా.05.00గం. వరకు. మరియు ప్రి-బిడ్ సమావేశం : 03.11.2025 ఉ.11.00గం. వద్ద. స్థలం : సెమినార్ హాల్-3 HBCH & RC, అగనంపూడి, వైజాగ్. టెండర్ డాక్యుమెంట్స్ డౌన్‌లోడ్‌కు TMC వెబ్‌సైట్ https://tmc.gov.in దయచేసి వీక్షించండి. లేదా రూ.500/- చెల్లింపుచే పర్చేస్ డిపార్ట్‌మెంట్, HBCH & RC, విశాఖపట్నం నుండి పొందవచ్చును. టెలి.నం: 0891-2871543.
CBC 48155/12/0009/2526 డైరెక్టర్


## ఆంధ్రప్రదేశ్‌లో తుఫాన్ మొంథా చంద్రబాబు తెచ్చిన విపత్తు : జగన్



**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో తుపాను మొంథా చంద్రబాబు తెచ్చిన విపత్తు అని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. బుధవారం బెంగళూరు నుంచి తాడేపల్లికి వచ్చిన ఆయన గురువారం పార్టీ నేతలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ముఖ్యంగా వరి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పైరు పొట్ట దశలో ఉన్నప్పుడు తుపాను వచ్చినందున దిగుబడులు బాగా తగ్గిపోతాయన్నారు. నేలకొరిగిన పంట తిరిగి నిలబడటం కష్టమవుతుంది తెలిపారు. 25 జిల్లాల్లో 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని జగన్ తెలిపారు. 11 లక్షల ఎకరాల్లో వరి పంటకు నష్టం దాటిల్లిందని..1.14 లక్షల ఎకరాల్లో పత్తి, 1.15 లక్షల ఎకరాల్లో వేరు శనగ, 2 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 1.9 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ పంటలు దెబ్బతిన్నాయన్నారు. రైతులకు పార్టీ పరంగా తోడుగా నిలబడాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. రైతులకు టీడీపీ ప్రభుత్వం సాయం చేయడం లేదన్నారు. మన ప్రభుత్వంలో ఆర్బీకేల వ్యవస్థ అప్రమత్తంగా ఉండేది. ప్రతి పంటకూ ఇక్రాప్ చేసే వాళ్లమని గుర్తు చేశారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు సమన్వయంతో పని చేసి.. ఉచిత పంటలబీమాతో రైతులకు భరోసా ఉండేదన్నారు. 80 లక్షల మంది రైతులు ఉచిత పంటల బీమా అందుబాటులో ఉండటం వల్ల 70 లక్షల ఎకరాల పంట బీమా పరిధిలో ఉండేది. ప్రీమియం కట్టిన రైతులు 19 లక్షలమందికి మాత్రమే బీమా అందుబాటులో ఉంది. మిగిలిన రైతుల పరిస్థితి ఏం కావాలని జగన్ ప్రశ్నించారు.చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లో అల్పపీడనలు, వాయుగుండాలు, తుపాన్లు కారణంగా 16 వచ్చాయని జగన్ లెక్క చెప్పారు. ఎన్ని విపత్తులు వచ్చినా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోలేదన్నారు. ఏ రైతునూ ఆదుకున్న పరిస్థితి లేదు. ఇక్రాప్ అందించిన పరిస్థితి కూడా లేదు. వాళ్లు వేసిన అరకొర లెక్కల ప్రకారమే 5.5 లక్షలమంది రైతులకు రూ.600 కోట్లు పెండింగ్‌లో పెట్టారు. మిర్చికి క్వింటాలుకు రూ.11,781కి కొనుగోలు చేస్తామన్నారు ఒక్క రూపాయికూడా రైతుకు ఇవ్వలేదు. పొగాకును కొనుగోలు చేస్తామ న్నారు దిక్కూ మొక్కూ లేదు. మామిడిని కిలో రూ.12లకు కొనుగోలు చేస్తామన్నారు. ఒక్క రైతు నుంచీ కొనుగోలు చేయలేదన్నారు. ఉల్లి రైతులకు హెక్టారుకు యాభై వేలు ఇస్తామన్నారు. అదికూడా ఇచ్చిన పాపాన పోలేదు.

## శ్రీశైలంలో టిటిడి వసతి సముదాయం

**రాజంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త** ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశంలోనే ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రం, అలాగే శక్తి పీఠం శ్రీశైలంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల కోసం వసతి సముదాయం నిర్మించాలని శ్రీశైలం ఆలయ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు టీటీడీ ఈవో అనిల్ సింఘాల్ ను కలిసి మెమొరాండం అందజేశారు. టిటిడి పాలకమండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి తో కలిసి రమేష్ నాయుడు గురువారం టిటిడి ఈవో ను కలిశారు. తిరుమల లో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనిల్ సింఘాల్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మల్లికార్జున స్వామివారి వస్త్రము, ప్రసాదము అందజేశారు. అనంతరం దోర్నాల వద్ద భక్తులకు యాత్రికుల కోసం తిరుమల తిరుపతి ద్వారా ఒక వసతి సముదాయము, డార్మెటరీ నిర్మించాలని, అలాగే శ్రీశైలంలో కూడా టీటీడీ వసతి సముదాయాన్ని నిర్మించాలని కోరారు. అందుకు ఈఓ సానుకూలంగా స్పందించి చేస్తామని చెప్పడం జరిగిందనీ రమేష్ నాయుడు సంతోషం వ్యక్తం చేశారు. టిటిడి తరఫున టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి ని వెళ్లి పరిశీలించి రావాలని సూచించినట్లు పేర్కొన్నారు.



అనిల్‌సింఘాల్‌కు మెమొరాండం ఇస్తున్న శ్రీశైలం చైర్మన్ రమేష్ నాయుడు, టిటిడి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి


BAJAJ FINANCE

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:
(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు మరియు షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/-ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్‌ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.
నన్ను స్కాన్ చేయండి
వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత(లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీపై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(10-12-25) అనకపల్లి - భార్గవి ప్లాజా; PBV8SGL13871198, 13868837, 14107704, 14130697, 14319835, 14320855. అనంతపుర్ - కల్యాణ్‌దుర్గ్ రోడ్; PIV9SGL13229396, 13858208, 13860058, 13924378, 14269763. అనంతపుర్ - సుభాష్ రోడ్; PGA7SGL13854488, 13868636, 14090117, 14109487, 14128357, 14185854, 14243365. బద్వేల్ - ఫోర్ రోడ్ సర్కిల్; PJU6SGL12490693. బాపట్ల - జీ బీ సీ రోడ్; PLN3SGL14263442. బొబ్బిలి - పెద్ద బజార్ మైన్ రోడ్; PKI4SGL13891765, 14069004. చిలకలూరిపేట్ - ఎన్‌టీఆర్ సెంటర్; PJU5SGL14313841. చిరాల - సంత బజార్; PEJ9SGL13910855, 13911318, 13981667, 13981359, 14090344, 14251724, 14285132. కడప - భాగ్యనగర్ కాలోనీ; PGA9SGL13942151. (11-12-25): ఏలూరు - వసంత్ మహల్ స్ట్రీట్; PEG8SGL14332874. గుడివాడ - బిజిఎల్; P563SGL14256267, 14332682. గూడూర్; P5N7SGL11077555. గుంతకల్ - వెజిటబుల్ మార్కెట్; PBV9SGL13853488, 13892227, 14014432, 14177631, 14295358, 14285785, 14334253. గుంటూర్ - అరుండేల్‌పేట్; PEK1SGL13929704. గుంటూర్ - కొత్తపేట; P73FSGL14116529, 14179445, 14332314. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; PEG4SGL14203835. జంగారెడ్డిగూడెమ్ - ఏలూరు మైన్ రోడ్; PGH1SGL13930199. కదిరి - ఎన్‌టీఆర్ సర్కిల్; PIW8SGL13966525, 14016371, 14058394, 14055238, 14178007, 14292421, 14335797. (12-12-25) కాకినాడ - జగన్నాయిక్‌పూర్; PBW1SGL14069101, 14185345, 14286394, 14340455. కాశీబుగ్గ - కేటీ రోడ్; PEG5SGL13861954, 14068502. కర్నూల్ - గాంధీ నగర్; PBW2SGL14057404, 14172159. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కిల్; PEG6SGL13976138, 14041272, 14286670. నందిగామ - మైన్ రోడ్; PLN1SGL14251586, 14275647, 14312168. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; PEO1SGL14252065. నరసారావుపేట్ - అరుండేల్ పేట్; PEO2SGL13852828, 14171625, 14313916. నర్సీపట్నం - మైన్ రోడ్; PIW7SGL14092705. నెల్లూర్ - బీజీఎల్; P468SGL13860272, 13944227, 14090220. (15-12-25) నెల్లూర్ - నవాబ్‌పేట్; PXB4SGL13927994, 13964861, 14112444, 14242348. నెల్లూర్ - వేదయపాలెం; PXB5SGL12994794, 13270526, 13873372, 13892369, 13930688, 13984733, 14028990, 14067896, 14112476, 14233365. ఒంగోలే అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; PEJ8SGL11930110, 13887165, 13948462. పీలేరు - కడప రోడ్; PEG3SGL14270217. పొన్నూర్ - బస్ స్టాండ్; PLN2SGL13843327, 14100128. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL13841161, 13841781, 13874720, 13869563, 13930862, 13946056, 13968573, 14090806, 14127703, 14128332, 14128110, 14127947, 14243517, 14331829. రాజమండ్రి - దేవీ చౌక్; PBW3SGL14250031. రాయచోటి - బంగ్లో రోడ్; PBW4SGL13893529, 13886689, 14014014, 14017567, 14049291, 14052909, 14089846, 14127123, 14172171, 14186833, 14200638, 14294793. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL13361051, 14051203, 14175484, 14207823, 14204088, 14220787, 14242102. (16-12-25) శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PGC6SGL14017694, 14312980. శృంగవరపు - కోటా; PBW6SGL13966704, 14251342, 14252712. సూళ్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PBW7SGL13869696, 14112172, 14205357, 14228189, 14289821, 14313549. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; PBW8SGL13877303, 13888718, 13886713, 14181463, 14245614, 14243015, 14338144. తగరపువలస - భీమిలి రోడ్; PIW6SGL13981217. తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL14243925. తిరుపతి - బీజీఎల్; P442SGL14097264, 14185539. తిరుపతి - కోర్లగుంట; PNB1SGL14136674. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL14118630, 14315552. (17-12-25) తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL14232814, 14220333. తుని - సినిమా రోడ్; PBW9SGL14001902, 14273150. విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL13984335, 13984943, 14246619, 14254196, 14278498. విజయవాడ - భవానీపురం; PMB1SGL14131830, 14183588, 14233559, 14265401. విజయవాడ - చిట్టీ నగర్; PMB3SGL13845738, 14031273, 14256387, 14312504. విజయవాడ - ఏలూర్ రోడ్; PMB2SGL12794290, 13995509, 14107925. విజయవాడ - గురు నానక్ కాలోనీ; PGH4SGL14293379. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL12853932, 12949652, 13237365, 14107923, 14111440, 14218689. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; PGA8SGL13993506, 14056518. (18-12-25) విజయవాడ - రామవరప్పాడు; PMB5SGL13097094, 13890159, 14286014. విజయవాడ - సత్యనారాయణ్‌పురం; PMB4SGL14285417. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL13885961, 13908234, 13960590, 14330778. వైజాగ్ - బీజీఎల్; P408SGL13871062. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL13975248, 13985808, 14069825, 14070757, 14230900. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL12552004, 12609386, 12689404, 13975722, 13979634, 14030732, 14091510, 14117765, 14130551, 14243541, 14267616. వైజాగ్ - హెచ్‌బీ కాలోనీ; PI58SGL14228919, 14268214. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL13926891, 13999120, 14092571, 14242916. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL14138984, 14138173, 14136322, 14138264, 14180583, 14178131, 14311671. (19-12-25) వైజాగ్ - మధురవాడ; PI93SGL13891377, 13947716, 13966892, 13957326, 14132590, 14331141. వైజాగ్ - ఎన్‌ఏడీ జంక్షన్; PI94SGL14207253, 14324743, 14339426. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL13861117, 13961390, 13966819, 14013771, 14038557, 14218924. వైజాగ్ - పాత గాజువాక; PB47SGL14031664, 14337506, 14333260, 14337952. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL14010599, 14071258, 14204482, 14254912, 14272846. వైజాగ్ - పెందుర్తి; PI92SGL13945615, 14059025, 14078345, 14097101. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL13841027, 13862556, 13860436, 13871007, 13869935, 13928052, 13949856, 14111046, 14185499. విజయనగరం - ఫోర్ట్ ఏ జీ రోడ్; PBX1SGL13960083. విజయనగరం - ఎంజీ రోడ్; PCZ4SGL14049400, 14173165.
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


## భూ సర్వే ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు అప్పగిస్తున్నారని పిల్

### - కొట్టేసిన హైకోర్టు ధర్మాసనం

**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** భూముల సర్వేలో గ్రామ పంచాయితీ కార్యదర్శులను పక్కన పెడుతూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పూర్తి భాధ్యతలు అప్పగిస్తు న్నారంటూ దాఖలైన పిల్‌ను హైకోర్టు కొట్టే సింది. సర్వే చేసేటప్పుడు పంచాయితీ కార్య దర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సహకారం అందిస్తారని, పంచాయితీ కార్యదర్శులను పక్కన పెట్టలేదని రాష్ట్రప్రభుత్వం తరపున అదనపు ఏజీ ఇవన సాంబశివ ప్రతాప్ వాద నలు వినిపించారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం పిల్‌ను కొట్టేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

,జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. బీ స్వామిత్వ పథకం కింద నిర్వహించే భూ సర్వేల విషయంలో ఈ ఏడాది సెప్టెంబరు 24న సవరించిన ప్రామాణిక నిరవ్వహణ విధానాలనున (ఎస్ఓపీ) తీసుకొచ్చారన్నారు.

## శాంతియుత అణుశక్తికి అండగా భారత్

### ఐక్యరాజ్యసమితిలో ఎంపి పురందేశ్వరి



**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతియుత అణుశక్తికి భారతదేశం అండగా నిలుస్తుందని రాజమహేంద్రవరం ఎంపీ పురంధరేశ్వరి అన్నారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశంలో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ(ఐఏఈఏ) నివేదికపై దేశం తరపున ఆమె మాట్లాడారు. అణు విజ్ఞానం,సాంకేతికతను శాంతియుతంగా, సురక్షితంగా వినియోగించుకోవడంలో ఐఏఈఏ పోషిస్తున్న కీలక పాత్రకు భారత్ తరపున మద్దతు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. అణుశక్తి వల్ల బహుముఖ ప్రయోజనాలున్నాయని చెప్పారు. స్థిరమైన అభివృద్ధి, ప్రజారోగ్యం,వ్యవసాయం,నీటి నిర్వహణ వంటి రంగాల్లో ఇది కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. అణ విద్యుత పరిశోధనల్లో భారతదేశం సాధించిన పురోగతి అసాధారణమైందని వివరించారు. భాగస్వామ్య దేశాలలో అణు నైపుణ్యాన్ని పంచుకోవడం ద్వారా ఐఏఈఏకి భారత్ సహకరిస్తోందన్నారు. ప్రజారోగ్య రంగంలో సాధించిన విజయాన్ని పురందేశ్వరి ప్రముఖంగా ప్రస్తావించారు. భారతదేశం దేశీయంగా అభివృద్ధి చేసినసెల్ థెరపీ ద్వారా తక్కువ ఖర్చుతోనే క్యాన్సర్ చికిత్స ను అందు బాటులోకి తీసుకురావడం గర్వకారణమని తెలిపారు. ఇది అణు పరిజ్ఞానం మాన వాళికి ఎంతగా ఉపయోగ పడుతుందో చెప్పడానికి ఒక నిదర్శనమని అన్నారు. సామర్థ్య పెంపుదల, సాంకేతిక సహకారం వంటి కార్యక్రమాల ద్వారా భాగస్వామ్య దేశాలతో అణుపరిజ్ఞానాన్ని పంచుకుంటూ భారత్ నిరంతరం తోడ్పాటు నందిస్తోందని పురందేశ్వరి వెల్లడించారు. శాంతియుత అణుశక్తి వినియోగంలో ప్రపంచదేశాలకు అండగా నిలుస్తామని పునరుద్ఘాటించారు.

## తుఫాన్ దెబ్బకు రాష్ట్రంలో 4,576 కి.మీ మేరకు ధ్వంసమైన రహదారులు

**విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా 4,576 కి.మీ మేర ఆర్ అండ్ బీ రహదారులు ధ్వంసమయ్యాయి. ప్రకాశం,బాపట్ల,శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు,కాకినాడ,నెల్లూరు,విశాఖపట్నం,అనకాపల్లి,పశ్చిమగోదావరి,కృష్ణా,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో రహదారులు ఎక్కువగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. డివిజన్ల వారీ నష్టాన్ని అధికారులు అంచనా వేస్తున్నారు. 302 చోట్ల కల్వర్టులు,వంతెనలు పాడయ్యాయి. 426 చోట్ల రహదారులపై చెట్లు కూలాయి. రహదారులు 28 చోట్ల పూర్తిగా కోతకు గురవగా,120 చోట్ల భారీ గుంతలతో దెబ్బతిన్నాయి. 244 చోట్ల రోడ్లపై నుంచి వర్షపు నీరు ప్రవహించింది. 378 మార్గాల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం కల్గిన రహదారుల తాత్కాలిక మరమ్మత్తులకు రూ.272 కోట్లు,శాశ్వత పనులకు రూ.2440 కోట్లు అవసరమని ఇంజనీర్లు అంచనా వేశారు.


వార్త

విజ్ఞానవాడు ముందుగా తోటి మానవుని మానవత్వాన్ని ప్రేమిస్తాడు. ఆ తరువాతే సౌందర్యాన్ని ప్రేమిస్తాడు.

-లావోసు

# తెలుగు నేల కకావికలం

తెలుగు నేలపై ప్రకృతి విలయం మూడోకన్ను తెరిచింది. ఐదు రోజులుగా అటు ఆంధ్రప్రదేశ్ ఇటు తెలంగాణలకు మొంథా తుపాన్ పెను ముప్పే తెచ్చిపెట్టింది. నర్సాపురంలో తుపానుతీరం దాటాక తెలంగాణ వైపు మళ్లి ఛత్తీస్‌గఢ్ వైపు వెళ్లింది. ఆంధ్రప్రదేశ్ పాలకులు గత అనుభవాలతో ప్రాణనష్టం తగ్గించేందుకు చేపట్టిన చర్యలన్నీ సత్ఫలితాలనిచ్చాయి. కోస్తా జిల్లాలు తుపాను భయంతో మూడు రోజుల పాటు చిగురుటాకులా వణికిపోయాయి. ఎన్నడూ లేనట్లుగా భారీ వర్షపాతం నమోదైంది. పంటలన్నీ నీటమునిగి ఇక రైతులు కోలుకునే పరిస్థితి లేదు. సరిగా పదిరోజుల్లో పంట చేతికొస్తుందని ఆశగా ఎదురుచూసే సమయానికి వారి ఆశలు అడియాసలయ్యాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జలఖడ్గం ఇప్పటికీ విసిరి కొడుతోంది. తుపాను బలపడడం, బలహీనపడటం మధ్య ఎంత అలజడి ఉంటుందో కోస్తా తీరప్రాంత ప్రజలకు తెలియనిది కాదు. అయినా ఈసారి వారిలో గుబులు బయలు దేరింది. ప్రజలెవరినీ ఆ పని మీద ఈ పని మీద అంటూ రోడ్డు పైకి చేరకుండా ప్రభుత్వపాలనా యంత్రాంగం కట్టడి చేయడమొక్కటే ఆంధ్రాలో ప్రాణనష్టం జరుగకుండా ఆపింది. ఉప్పాడతీరం దాదాపు సముద్రంలో కలిసిపోయింది. సముద్రానికి కట్టిన గోడ కూలిపోయింది. రాళ్లూ లేవు, రప్పలూ లేవు. అన్నీ చెల్లాచెదురైపోయాయి. పెద్ద పెద్ద వటవృక్షాలు కూడా నేలకొరిగాయి. వర్షాలు, భారీ వర్షాలు, అతి భారీ వర్షాలు అత్యంత భారీ వర్షాలుగా అంచనా వేసుకొని ఎక్కడికక్కడ జాగ్రత్తలు తీసుకున్నా ఆస్తినష్టాన్ని, పంటల నష్టాన్నీ ఆపలేకపోయింది. దాదాపుగా తీరాన్ని తుడిచి పెట్టేసింది. 14 జిల్లాల్లో తుపాను ప్రభావం తీవ్రంగా ఉంది. చెప్పాలంటే ఈ తుపాను తెలుగు రాష్ట్రాల్లో డేంజర్ బెల్స్ మోగించింది. కోనసీమలో కొబ్బరి చెట్లు, తీరానికి దగ్గరలో ఉన్న అన్నిరకాల వృక్షాలు విరిగి నేలకొరిగాయి. తుపాను సమయంలో రోడ్ల మీద జనం లేకుండా చూడటం వలన ప్రాణనష్టం గణనీయంగా తగ్గినట్లే. తీవ్రమైన ఈదురుగాలులకే తొలి నష్టాలు నమోదయ్యాయి. విమానాలు సైతం వాతావరణం అనుకూలించక రద్దుచేశారు. రోడ్ల మీద జనసంచారం లేకుండా వాణిజ్య సంస్థలను కూడా మూసివేయించారు. ప్రకాశం బ్యారేజి ఉధృతంగా ప్రవహిస్తోంటే లక్ష క్యూసెక్కుల నీటిని బయటకు వదిలింది. ఆంధ్రాలో249 మండలాలు 48 మునిసిపాలిటీలు తీవ్రస్థాయిలో తడిసి ముద్దవగా 18 లక్షల మంది ప్రజలపై ప్రభావం పడింది. ముందుగా ప్రచండగాలులు వీచి మొంథాతుపాను ఆంధ్రా నుంచి తెలంగాణ మీదుగా ఛత్తీస్‌గఢ్ చేరుకోగా ఆరాష్ట్రంలో కూడా తీవ్ర నష్టాన్ని మిగిల్చే అవకాశం కనపడుతోంది. నందిగామ వద్ద మున్నేరు వాగు పొంగుతోంది. తుపాన్‌ల సమయంలో జారీ చేయాల్సిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. అనంతర సహాయ చర్యలు యుద్ధ ప్రాతిపదికనే జరుగుతున్నాయి. తెలంగాణలో భీమదేవరపల్లిలో41.2అత్యధిక వర్షపాతం నమోదైంది. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఫ్లాష్‌ఫ్లడ్ హెచ్చరికలు ముందస్తుగానే వాతావరణ శాఖ అందించడంతో ఇక్కడి ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. పోర్టుల తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా రాకపోకలు స్తంభించాయి. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రయాణాలు వాయిదా వేసుకునేందుకు వీలుగా రైళ్లు, బస్సులు నిలిపివేయడంతో జనం ఇంటికే పరిమితమయ్యారు. ఆంధ్రా మీదుగా వెళ్లే దాదాపు 137 రైళ్లను రద్దు చేశారు. తెలంగాణలో కొన్ని రైళ్లుభారీ వర్షాల్లో చిక్కుకుని డోర్నకల్ రైల్వే జంక్షన్‌లో ఆగిపోయాయి. ఈ స్టేషన్‌లో నీళ్లు భారీఎత్తున నిలిచిపోయాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మంవాగులు, వంకలు ఉప్పొంగాయి. మున్నేరు పరివాహక ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడిపారు. హైదరాబాద్ జంటనగరాల్లో కూడా భారీ వర్షాలు కురిసి జనజీవనం లేకుండా చేశాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. తుపాను మోత మోగించిన తరుణంలో ఆంధ్రప్రదేశ్‌లో ముందస్తు విద్యుత్ సరఫరా నిలిపివేసి ప్రాణాపాయంలేకుండా జాగ్రత్తపడ్డారు. ఈమొంథా ప్రభావం తమిళనాడును కూడా వదల్లేదు. భారీ వర్షాలతో ముంచెత్తింది. తెలంగాణలో ప్రధాన పట్టణాలన్నీ 2,3 అడుగుల నీటిలో నిండిపోయాయి. రోడ్ల మధ్య గట్లుతెగిపోయాయి. చాలా వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. విజయవాడ నుంచి హైదరాబాద్ జాతీయ రహదారిలో వాహనాలు ప్రయాణించే సౌలభ్యం, సౌకర్యంసరిగ్గా లేదు. కోస్తాతీరాన్ని తుడిచిపెట్టేసినా మొంథా ఇంకా శాంతించినట్లు లేదు. మోస్తరు వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. సహాయక చర్యలకు అవరోధాలున్నాయి. ప్రకాశం బ్యారేజి వరద కట్టలు కాపాడుతున్నా ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో వరద పెరుగుతుందనే అంచనాలున్నాయి. బ్యారేజ్ దిగువనున్న లంక గ్రామాలు ఇంకా జాగ్రత్తలు తీసుకోదగిన పరిస్థితిలోనే ఉన్నాయి. నెమ్మది నెమ్మది పునరావాస కేంద్రాల నుంచి జనం ఇంటికి చేరేవరకు వారికోసం ప్రభుత్వమే ఏర్పాట్లు ముమ్మరంగా చేయడంవలన కాస్త వారు కుదుటపడ్డారు. కాగా వారి జీవనోపాధి లేకుండా పోయింది. బాధిత ప్రజలంతా ప్రభుత్వసహాయం కోసం ఎదురు చూస్తున్నారు. అనేక ప్రాంతాల్లో కొట్టుకుపోయిన రహదార్లు, రైల్వేట్రాకుల పునరుద్ధరణకు కార్యచరణ మొదలైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1983, 1986, 1996లో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలకన్నా ఈ సారి మొంథాలో ఎక్కువ ఆస్తి, వ్యవసాయం పెటుబడుల నష్టం అధికంగా ఉంటుందని అంచనా మధ్య రైతాంగం కుదేలవుతోంది. నష్టాల అంచనాలో లోపాలు లేకుండా జరిపి ప్రభావిత ప్రజల్ని ఆదుకోవడమే ఒక్కటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం.



మనిషికి సామర్థ్యం చాలా ముఖ్యం. ఆ సామర్థ్యాన్ని సద్వినియోగం చేసేది, జీవితాన్ని లోకకళ్యాణం కోసం మలిచేది సౌశీల్యం.

మహాత్మా గాంధీ



మీకిష్టమైనది పొందటానికి కృషి చేయకపోతే మీకు లభించిన దానితోనే సంతృప్తి పడాల్సి వస్తుంది.

అరిస్టాటిల్

# ప్రజావాక్కు



### ముగిసిన అధ్యాయం

ప్రఖ్యాత దివంగత నటి శ్రీదేవి బాహుబలిలో నటించటానికి ఎక్కువ డబ్బులు అడిగిందని, కొన్ని ప్రత్యేక సదుపాయాలు కోరిందని అందుకే ఆమెను బాహుబలి ప్రాజెక్టులోకి తీసుకోలేదని, తమకు మంచే జరిగిందని బాహుబలి దర్శక నిర్మాతలు బాహాటంగా చెప్పినప్పుడు, అప్పుడే ఆమె వివరణ ఇచ్చారు. కాగా, ఆమె మరణించిన తరువాత కూడా సామాజిక మాధ్యమాలలో, టాక్ షోలలో వ్యాఖ్యాతలు బాహుబలిలో నటించిన ఇతర నటులతో పాటుదర్శకనిర్మాతలను ఈవిషయమై పదేపదే ప్రశ్నలను అడుగుతూ జరిగిపోయిన విషయాన్ని టీవీ, యూట్యూబ్ చానళ్ళలో ప్రసారంచేస్తూ వారివారి రేటింగులను, వ్యూస్‌లను పెంచుకోవాలని చూస్తున్నారు. ఇది ముగిసిన అధ్యాయం అయినా కొందరు పనికట్టుకుని అదేపనిగా చేస్తుండటం జర్నలిజంలో దిగజారుడుతనంగా కనిపిస్తోంది.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం

కర్నూలు శివార్లలోని 'చిన్న టేకూరు' వద్ద వేమూరి కావేరి ట్రావెల్ బస్సుదగ్ధమై 19 మంది సజీవదహనం దుర్ఘటన చోటుచేసుకున్న తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల ఆర్టీఏ అధికారులు గతనాలుగు రోజుల నుండి విపరీతంగా తనిఖీలు చేస్తున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం అన్న సామెతను ఈ విషయంలో తలపిస్తుంది. ఏదైనా ఇటువంటి దారుణాలుజరిగినప్పుడు వారంరోజులు హడావుడి చేసి మళ్లీ యధావిధిగా ఉంటారు. ఒకవేళ పాత యాక్సిడెంట్స్ నుండి ఏమైనా నేర్చుకుని ఉంటే ఈ బస్ యాక్సిడెంట్ జరిగేదికాదు. ఇప్పటికైనాఆర్టీఏ అధికారులు, ప్రతీరోజూ తనిఖీచేసిఅనుమతుల్లేని వాటినిసీజ్ చేయాలి.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### పర్యవేక్షణ తప్పనిసరి

ఇప్పటి కాలంలో చిన్న పిల్లల చేతుల్లో కూడా మొబైల్ ఫోన్లు కనిపిస్తున్నాయి. చదువుకోడానికి, ఆటలకోసం అని మొదలైన ఈ అలవాటు క్రమంగా హానికరంగా మారుతోంది. ఎక్కువసేపు మొబైల్ వాడడం వల్ల కంటి చూపు తగ్గిపోవడం, నిద్ర సరిగా లేకపోవడం, శారీరక చలనం తగ్గిపోవడం జరుగుతోంది. మొబైల్ గేమ్స్ వీడియోలతో సమయంవృథాఅవ్వడంతో చదువుపైదృష్టి తగ్గిపోతోంది.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### ఎరువుల ప్రభావం

వ్యవసాయంలో రైతులు అన్ని రకాల పంటలు మార్కెట్ లోని ఎరువులు లేకుండా పండించడం లేదు. దీనికి ప్రధాన కారణం అధికదిగుబడి, వేగంగా పెరుగుదల ఆశ, రైతుల్లో పోటీ కూడా. అనేక పరిశోధనలు, అనుభవాలు ఆయా పంటల నుండి వచ్చిన గింజలు తప్పనిసరిగా తినడంవల్ల ఎన్నో అనర్థాలు ఉన్నట్లు తేల్చినవి. వీటిలోవ్యాధులు మనకు బాగా ముప్పు. పంటిచేలకు స్ప్రేచేసే వారికి కూడా మందుల ప్రభావంఉంటుంది. వీటి కోసం పెట్టుబడి చెప్పనక్కర్లేదు. భూసారపరిరక్షణ ఎంతో అవసరం. దీర్ఘకాలంలో దిగుబడి బలహీనతకు గురవుతుంది. అనేక స్వచ్ఛంద సంస్థలు సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ వాటి ద్వారా ఉత్పత్తులను ప్రదర్శిస్తూ ప్రజల వినియోగానికి, తద్వారా వచ్చే సేంద్రీయ సాగుకోసం కృషి జరుగుచున్నది. ప్రభుత్వం కూడా దీని మేలు, రక్షణ గుర్తించింది. త్వరలో వీటికి బాగా గుర్తింపు, సాగు అభివృద్ధి కాగలదు .

- బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### ముందస్తు చర్యలు

ప్రకృతి విపత్తుల నుండి మనల్ని మనం రక్షి ంచుకోవడం అనేది చాలాకష్టమైన ప్రక్రియ. హుద్‌హుద్ తుఫాను సమయం అప్పుడు కూడాముఖ్యమంత్రి కృషి అనన్యసామాన్యము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అత్యంత అందమైన నగరమైన విశాఖపట్నం సిటీను పునర్నిర్మించారు. విద్యుత్ శాఖ వైద్య శాఖలను ఎమర్జెన్సీ సర్వీసులుగా ప్రకటించి అనునిత్యం ప్రజలకు ఆమెచ్చూర్ రేడియో ద్వారా, హామ్ రేడియో ద్వారా వివిధ ప్రసార సాధనాల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేయడంలో ఎవరైనా చంద్రబాబు నాయుడు గారి తర్వాతే. వీరి మనస్తత్వం కూల్చి వేయడం కాల్చివేయడం పగ తీర్చుకోవడం కాదు పునర్ నిర్మించడం, పూర్వ వైభవాన్ని కల్పించడం.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### ప్రకృతి విలయాలు

మానవుని అధీనంలో లేని ప్రకృతి విలయాలు మానవాళి మనుగడను కృంగదీస్తున్నాయి. ఇదివరలో హుద్‌హుద్ తుఫాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్నిఅతలాకుతం చేయగా నేటిమొంథా తుఫాను జనావళిని, ఆస్తులను, చేతికొచ్చిన పంటలను అస్తవ్యస్తం చేసింది, ఇంకా చేస్తోంది. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గత ప్రభుత్వం చేసిన తప్పిదాలనుండి సరియైన గాడిలోపడుతోంది. ప్రభుత్వం ఏ సహాయం చేయడానికైనా సిద్ధంగా ఉంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

మన విమన ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# కృత్రిమ వర్షం కురిసేనా! కాలుష్యం తగ్గేనా?

**ఇది ఒక వైపు మన సాంకేతిక సామర్థ్యాన్ని సూచిస్తు న్నప్పటికీ, మరొక వైపు కాలుష్య నియంత్రణలో మన వ్యవ స్థాగత వైఫల్యాన్ని కూడా ఎత్తి చూపుతోంది. గతంలో నీటి కొరత కోసం జరిగిన ప్రయోగాల ఫలితాలు ఢిల్లీ కాలుష్య సమస్యకు పూర్తి హామీ ఇవ్వలేకపోవచ్చు. కాలుష్యం అనేది ఒక బహుముఖ సమస్య, దీనికి కేవలం తాత్కాలిక మార్గాలను కాకుండా, ప్రభుత్వం, పౌరులు, పరిశ్రమలు చిత్తశుద్ధితో పనిచేసి, ఉద్గారాలను తగ్గించడం, ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహించడం, పర్యావరణ నిబంధనలను కఠినంగా అమలుచేయడం వంటి శాశ్వత పరిష్కారాలవైపు దృష్టి సారించాలి. క్లౌడ్ సీడింగ్ వంటి పద్ధతులు అత్యవసర పరిస్థితుల్లో ఉపశమనం కోసం మాత్రమే ఉపయోగపడాలి. అయితే, ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం, కాలుష్యం లేని పర్యా వరణాన్ని నిర్మించుకోవడమే మనందరి ముఖ్య లక్ష్యం కావాలి.**

డి.జె మోహన్‌రావు

దేశ రాజధాని ఢిల్లీ ప్రస్తుతం తీవ్రమైన వాతావరణ కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ప్రతి సంవత్సరం చలికాలం ప్రారంభంలో, ముఖ్యంగా దీపావళి పండుగ తర్వాత, ఢిల్లీఎన్‌సీఆర్ ప్రాంతంలో గాలి నాణ్యత సూచీ (ఎక్యూఐ) ప్రమాదకర స్థాయికి చేరుకోవడం ఆన వాయితీగా మారింది. పొగమంచు దట్టంగా కమ్ముకోవడం వల్ల ప్రజలు శ్వాసకోశ సమస్యలు, కళ్ల మంటలు వంటి తీవ్ర అనారోగ్యాలతో ఇబ్బంది పడుతున్నారు. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కోవడానికి, ఢిల్లీ ప్రభుత్వం ఐఐటీ కాన్పూర్ వంటి సంస్థల సహకారంతో 'క్లౌడ్ సీడింగ్' పద్ధతి ద్వారా కృత్రిమ వర్షం కురిపించేందుకు సిద్ధమైంది. నిజానికి దేశంలో క్లౌడ్ సీడింగ్ ప్రయోగాలు జరగడం ఇదే మొదటిసారి కాదు. గతంలో మన దేశంలో మహారాష్ట్ర, కర్ణాటక వంటి ప్రాంతాలలో నీటి కొరత, కరువు నివారణకు ఇటువంటి ప్రయోగాలు జరిగాయి. వాటి ఫలితాలు సందర్భాన్ని బట్టి మారుతూ వచ్చాయి. కొన్ని ప్రదేశాలలో ఈ పద్ధతి ద్వారా వర్షపాతం పెరిగినట్లు నివేదించగా, మరికొన్నింటిలో వాతావరణ పరిస్థితులు అనుకూలించక ఆశించిన ఫలితాలు రాలేదు. ప్రస్తుతం ఢిల్లీలో దీనిని ముఖ్యంగా 'కాలుష్య నివారణ' అనే విభిన్న లక్ష్యంతో చేపడుతున్నారు. దీని ఫలితాల కోసం యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. క్లౌడ్ సీడింగ్ అనేది వాతావరణ పరివర్తన సాంకేతికతలో ఒక భాగం. వర్షం పడడానికి అవసరమైనంత తేమ మేఘాలలో ఉన్నప్పటికీ, బిందువులు ఘనీభవించడానికి లేదా బరువుగా మారడానికి సహజ కణాలు లేనప్పుడు ఈ పద్ధతిని ఉపయోగిస్తారు. ఈ ప్రక్రియలో, విమానం లేదా ప్రత్యేక సాధనాల ద్వారా సిల్వర్ అయోడైడ్, సోడియం క్లోరైడ్ లేదా పొటాషియం అయోడైడ్ వంటి రసాయన ఉత్ప్రేరకాలను అనువైన మేఘాలలోకి విడుదల చేస్తారు. ఈ రసాయనాలు మేఘాలలో తేమతో కూడిన కణాలకు కేంద్ర బిందువులుగా పనిచేసి, నీటి బిందువులు వేగంగా పెరిగేందుకు దోహదపడతాయి. ముఖ్యంగా, సిల్వర్ అయోడైడ్ మంచుస్ఫటికాల నిర్మాణాన్ని పోలి ఉంటుంది. ఇది అతిశీతలీకరణ ద్రవ నీరు (సూపర్ కూల్డ్ లిక్విడ్ వాటర్) ఉన్న మేఘాలలోకి వెళ్లి, నీటి బిందువులను గడ్డకట్టించి, వాటిని బరువైన మంచు స్ఫటికాలుగా లేదా నీటి బిందువులుగా మారుస్తుంది, తద్వారా చివరకు వర్ష రూపంలో నేలపై పడేలా చేస్తుంది. ఢిల్లీలో కాలుష్య కణాలను కడిగివేయడానికి కృత్రిమ వర్షాన్ని కురిపించడం కోసం ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. ప్రస్తుతం ఢిల్లీప్రభుత్వం చేపట్టిన క్లౌడ్ సీడింగ్ ప్రయోగం ప్రధాన ఉద్దేశం కాలుష్యాన్ని తొలగించడమే. కృత్రిమ వర్షంద్వారా గాలిలో ప్రమా



దకర స్థాయిలో పేరుకుపోయిన పిఎం 2.5, పిఎం 10 వంటి సూక్ష్మ కాలుష్య కణాలను నేలపైకి రప్పించి గాలి నాణ్యతను తాత్కాలికంగా మెరుగుపరచవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ఈప్రయోగం విజయవంతం కావాలంటే అనేక సవాళ్లను అధిగమించాలి. ప్రధానంగా, కృత్రిమ వర్షాన్ని ప్రేరేపించడానికి మేఘాలలో కనీసం 50 శాతం తేమ ఉండాలి. వాతావరణంలో తేమ శాతం తక్కువగా ఉంటే రసాయనాలను విడుదల చేసినా వర్షం కురిసే అవకాశాలు చాలా తక్కువగాఉంటాయి. గతంలో ఈప్రయోగం వాయిదా పడటానికి వాతావరణంలోని ఈ అనుకూలత లోపమే ముఖ్య కారణం. అంతేకాకుండా, కేవలం అనువైన మేఘాలు సరైన ఎత్తులో ఉష్ణోగ్రత వద్ద ఉన్నప్పుడే ఈ ప్రక్రియ పనిచేస్తుంది. ఐఐటీ కాన్పూర్ వంటి సంస్థలు కృషి చేస్తున్నప్పటికీ వాతావరణ అనిశ్చితి, సరైన సమన్వ యం ఈ ప్రయోగ ఫలితాలను ప్రభావితం చేస్తాయి. క్లౌడ్‌సీడింగ్ కాలుష్య సమస్యకు ఒక తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే ఇవ్వగలదు, కానీ ఇది శాశ్వత పరిష్కారం కాదు. కాలుష్య మూల కారణాలైన వాహనాల ఉద్గారాలు, పారిశ్రామిక వ్యర్థాలు, పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను దహ నం చేయడం వంటి సమస్యలను కఠినంగా అరికట్టడం ద్వారా మాత్రమే ఢిల్లీ కాలుష్యాన్ని దీర్ఘకాలంలో నియంతించగలం. అంతే తప్ప, ప్రతిసంవత్సరం కృత్రిమ వర్షంపై ఆధారపడటం ఆర్థికంగా, పర్యావరణపరంగా స్థిరమైన పరిష్కారం కాదు. అంతేకాకుండా ఈ ప్రక్రియలో ఉపయోగించే సిల్వర్ అయో డైడ్‌వంటి రసాయనాల దీర్ఘకాలిక పర్యావరణ ప్రభావాలపై అనేక ఆందోళనలు ఉన్నాయి. ఈ రసాయ నాలు మట్టి, నీటి వనరులు, స్థానిక జీవ వైవిధ్యం పై ఎలాంటి ప్రభావం చూపుతాయో అనే దానిపై పారదర్శకమైన, సమగ్రమైన అధ్యయనాలు జరగాల్సిన అవసరం ఉంది. కొన్ని అంతర్జాతీయ నివేదికల ప్రకారం, ఈ రసాయనాల స్థాయిలు ప్రమాదకరంగా లేనప్పటికీ వాటి నిరంతర వాడకం వలన పర్యావరణ సమతుల్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. ఢిల్లీలో క్లౌడ్‌సీడింగ్ ప్రయోగం అనేది దేశ రాజధాని ఎదుర్కొంటున్న తీవ్రమైన కాలుష్య సంక్షోభాన్ని పరిష్కరించ డానికి జరుగుతున్న ఒక నిస్సహాయ ప్రయత్నంగా చూడవచ్చు. ఇది ఒకవైపు మన సాంకేతిక సామర్థ్యాన్ని సూచిస్తున్నప్పటికీ, మరొక వైపు కాలుష్య నియంత్ర ణలో మన వ్యవస్థాగత వైఫల్యాన్ని కూడా ఎత్తి చూపుతోంది. గతంలో నీటి కొరత కోసం జరిగిన ప్రయోగాల ఫలితాలు ఢిల్లీ కాలుష్య సమస్యకు పూర్తి హామీ ఇవ్వలేక పోవచ్చు. కాలుష్యం అనేది ఒక బహుముఖ సమస్య, దీనికి కేవలం తాత్కాలిక మార్గాలను కాకుండా, ప్రభుత్వం, పౌరులు, పరిశ్రమలు చిత్తశుద్ధితో పనిచేసి, ఉద్గారాలను తగ్గించడం, ప్రత్యామ్నాయ ఇంధన్కాలను ప్రోత్సహించడం, పర్యావరణ నిబంధనలను కఠినంగా అమలుచేయడం వంటి శాశ్వతపరిష్కారాలవైపు దృష్టి సారించాలి. క్లౌడ్ సీడింగ్ వంటి పద్ధతులు అత్యవసర పరిస్థితుల్లోఉపశమనం కోసంమాత్రమే ఉపయోగపడాలి. ఆరోగ్యకరమైన భవి ష్యత్తు కోసం, కాలుష్యం లేని పర్యావరణాన్ని నిర్మించుకో వడమే మనందరి ముఖ్య లక్ష్యం కావాలి. ●

# విద్యలో నాణ్యత పెంపు అవసరం

తరిగోపుల నారాయణస్వామి

భారత రాజ్యాంగం ప్రజలకు విద్యా హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించింది. ఆ దిశగా 2009లోపార్లమెంటు విద్యా హక్కు చట్టాన్ని ఆమోదించింది. ఈ చట్టం ప్రకారం ప్రతి చిన్నారికి 6 నుండి 14 సంవత్సరాల మధ్య ఉచిత, తప్పనిసరి విద్య హక్కుగా లభించాలి. ఈ చట్టం 2010లో దేశమంతటా అమలులోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం విద్యా నాణ్యతను కాపాడేందుకు, ప్రాథమిక పాఠశాలల్లో బోధించే ప్రతి ఉపాధ్యాయుడు తగిన అర్హతలు పొందిన వాడై ఉండాలి. అందులో ప్రధానంగా ఉపాధ్యాయ అర్హత పరీక్షను తప్పనిసరి చేశారు. ఈ పరీక్ష ద్వారా ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాన్ని అంచనా వేసే విధానాన్ని ప్రారంభించారు. కానీ 2010కు ముందు దేశంలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు తమ నియామక నియమాల ప్రకారం ఉపాధ్యాయులను నియమించాయి. ఆ సమయంలో అర్హత పరీక్ష అనే విధానం లేదు. కాబట్టి వేలాదిమంది ఉపాధ్యాయులు తమ అర్హతలు, సేవాభావంతో ప్రభుత్వ పాఠశాలల్లో దీర్ఘకాలంగా సేవలందిస్తున్నారు. ఇటువంటి నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పులో, ప్రస్తుతం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నవారు సైతం టెట్ పాస్ అయి ఉండాలి అని స్పష్టం చేసింది. ఈ తీర్పు దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ వర్గాల్లో ఆందోళనకు దారితీసింది. ఎందుకంటే పదుల ఏళ్లుగా బోధన చేస్తున్న ఉపాధ్యాయులు ఈ కొత్త అర్హతకు ఎలా అనుగుణం కావాలి అన్న ప్రశ్న ముందుకొచ్చింది. 2010కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు అప్పుడు టెట్ రాయే అవకాశం లేకపోయింది. ఇప్పుడు దశాబ్దాల తర్వాత రాయమని చెప్పడం న్యాయపరంగా సాధ్యమే అయినా, మానవతా దృష్ట్యా పరిపాలనా పరంగా ఇది కఠినమైన నిర్ణయమే అనిచెప్పాలి. చట్టం తయారు చేసిన సమయంలో పార్లమెంటు సభ్యులు, నిపుణులు, విద్యా విధాన నిర్ణేతలు 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయుల భవిష్యత్తు గురించి ప్రత్యేక నిబంధనలు ఉంచాల్సిన అవసరం ఉంది. కానీ ఆ అంశం ఆచట్టంలో మరిచిపోయారు లేదా తగిన ప్రాధాన్యం ఇవ్వలేదు. చట్టాలు రూపొందించేటప్పుడు ప్రస్తుత పరిస్థితులు మాత్రమే కాక భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే సమస్యలను ముందుగానే అంచనా వేయడం ప్రజాప్రతినిధుల కర్తవ్యం. కానీ ఆలోచనలోపం వల్ల ఇప్పుడు ఈ సమస్య దేశవ్యాప్తంగా వివాదాస్పదంగా మారింది. ఒకవేళ ఇలాగే ఇతర రంగాల్లో కూడా అమలు చేస్తే ఎలా ఉంటుంది అనేది ప్రశ్న. ఉదాహరణకు 2005లో నియమితులైన ప్రభుత్వ ఇంజనీర్, డాక్టర్, పోలీసు అధికారులందరికీ ఇప్పటి నిబంధనలకు అనుగుణంగా మళ్లీ పరీక్ష రాయండి అంటే అది సాధ్యమా? అదే పరిస్థితి ఇప్పుడు ఉపాధ్యాయులకూ ఎదురవుతోంది. విద్యారంగం అంటే కేవలం బోధన కాదు, అది వ్యక్తిత్వ నిర్మాణానికి పునాది. ఈ రంగంలో అనుభవం, సేవాభావం, విద్యార్థి మానసికత పట్ల అవగాహన అన్నీ కీలకం. ఇలాంటి విలువైన అనుభవం ఉన్నఉపాధ్యాయుల మీద ఒకేచట్టం ద్వారా న్యాయపరమైన భారాన్ని మోపడం తగదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. 2010కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ రాయమని చెప్పడం వారిని అనవసరమైన ఒత్తిడికి గురిచేయడం అవుతుంది. దీనివల్ల విద్యా వ్యవస్థలో ఆత్మవిశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉంది. సేవలు చేస్తున్న ఉపాధ్యాయులు కంటే కొత్తగా వచ్చినవారికి ప్రాధాన్యంఇవ్వబడే పరిస్థితి ఏర్పడుతుంది. విద్యా నాణ్యత పెంపు అవసరం అందరికీ అంగీకారమైనది. కానీ దానికి పరిష్కారం టెట్ పరీక్ష మాత్రమే కాదు. నిరంతర ఉపాధ్యాయ శిక్షణ, బోధన పద్ధతుల నవీకరణ, విద్యార్థి ఉపాధ్యాయ సంభాషణల పునరుద్ధరణవంటి అంశాలపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. సుప్రీంకోర్టు తీర్పు వెనుక ఉద్దేశం విద్యానాణ్యతను పెంచడం అయినప్పటికీ, అది పరిపాలనా వాస్తవాలకు అనుగుణంగా ఉండాలి. చట్టం కేవలం పాఠ్యపుస్తకాల్లోనే ఉండకూడదు, దాని అమలులో మానవ విలువలుప్రతిఫలించాలి. ఇప్పుడు అవసరం ఏమిటంటే, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు కలిసి ఈసమస్యపై చర్చించి సానుకూల నిర్ణయానికి రావాలి. 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకై ఒక స్పష్ట మినహాయింపు నిబంధన తీసుకురావాలి. ●

# డిజిటల్ చెల్లింపులలో సరికొత్త అధ్యాయం 'థంబ్ పే'

యేచన్ చంద్ర శేఖర్

బొటనవేలితో ఆర్థిక లావాదేవీలేంటి అని ఆశ్చర్యపోకండి. ప్రభుత్వం, ఇతర చట్ట సంస్థల ఆమోదం పొందిన తరువాత హర్యానాలోని గురుగ్రామ్ ప్రధాన కార్యాలయంగా పుల్కిత్ అహూజ స్థాపించిన ప్రాక్సీసంస్థ ఈ విప్లవాత్మక డిజిటల్ చెల్లింపుల విధానానికి శ్రీకారం చుట్టనుంది. ప్రాక్సీ 'థంబ్ పే'బయోమెట్రిక్స్ ఉపయోగించి సురక్షితమైనఆధార్ అనుసంధానిత యుపిఐ చెల్లింపులను అందిస్తుంది. గ్రామీణ ప్రాంతవాసులు, వృద్ధులు బ్యాంకింగ్ సౌకర్యం తక్కువగా ఉన్న భారతీయులకు ఇది చాలా సౌకర్యవంతంగా ఉండనుంది. ఢిల్లీకి చెందిన స్టార్టప్ అయిన ప్రాక్సీ ద్వారా బయోమెట్రిక్ చెల్లింపు పరికరం 'థంబ్ పే' ఆవిష్కరణతో భారతదేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ సరికొత్త ఆవిష్కరణల దశలోకి ప్రవేశిస్తోంది. ఈ పరికరం వినియోగదారులను ఆధార్ అనుసంధానిత యుపిఐ ప్రామాణీకరణ ద్వారా సురక్షితమైన చెల్లింపులు చేసేందుకు ఉపకరిస్తుంది. ఈ ప్రక్రియ స్మార్ట్ ఫోన్‌లు, కార్డులు లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసే అవసరాన్ని పూర్తిగా తొలగిస్తుంది. ముఖ్యంగా ఈ అధునాతన విధానం స్మార్ట్‌ఫోన్ వ్యాప్తి లేదా డిజిటల్ అక్షరాస్యత పరిమితంగా ఉన్న ప్రాంతాలలో ఆర్థిక లావాదేవీలను సులభతరం చేస్తుంది. భారతదేశం తన వినూత్నమైన, విస్తృతంగా ప్రజాదరణ పొందిన ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) వ్యవస్థ ద్వారా డిజిటల్ చెల్లింపులలో తన ఆధిపత్యాన్ని స్థాపించుకుంటోంది. ఇది భారత ప్రభుత్వ చొరవ పటిష్టమైన డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాల పునాదులపై నిర్మించబడింది. భారత డిజిటల్ చెల్లింపుల విధానం ప్రపంచంలోని రియల్‌టైమ్ డిజిటల్ చెల్లింపు లావాదేవీలలో దాదాపు 50 శాతం వాటా కలిగి ఉండడమేకాక ఇతరదేశాలకు ఒక ప్రేరణాత్మక నమూనాగా నిలుస్తోంది. భారతదేశంలో డిజిటల్ చెల్లింపులు గణనీయమైన వృద్ధిని సాధించడానికి ప్రధానంగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) ఎంతగానో దోహదపడింది. ఇది ఇప్పుడు ప్రతినెల బిలియన్ల కొద్దీ లావాదేవీల ప్రక్రియను సమర్థవంతంగా చేపడుతోంది. భారతదేశం రియల్ టైమ్ చెల్లింపుల పరిమాణంలో ప్రపంచంలోనే ముందుంది. భారతదేశంలో యుపిఐ వ్యవస్థ మాత్రమే జూన్ 2025లో 18 బిలియన్లకు పైగా లావాదేవీల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడం, దాని భారీ ప్రజాదరణకు నిదర్శనం. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) వంటి అంతర్జాతీయ సంస్థలు నగదు ఆధారిత ఆర్థిక వ్యవస్థల నుండి డిజిటల్ ఆర్థిక వ్యవస్థలకు మారాలని కోరుకునే ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఒక బ్లూప్రింట్‌గా భారత నమూనాను అధ్యయనం చేయడం ఈ విధానం యొక్క విజయానికి దర్పణం. అయితే, స్మార్ట్‌ఫోన్‌లు లేని పౌరులు లేదా యాప్‌లు, క్యూఆర్ కోడ్‌ల గురించి అంతగా అవగాహన లేనివారు డిజిటల్ చెల్లింపుల సౌలభ్యాన్ని విరివిగా వినియోగించుకోలేకపోతున్నారు. ప్రాక్సీ థంబ్ పే ఈ అంతరాన్ని నేరుగా పరిష్కరిస్తుంది. ఆధార్ బయోమెట్రిక్ ప్రామాణీకరణ ఫ్రేమ్‌వర్క్‌ను ఉపయోగించడం ద్వారా, ఇది వినియోగదారులు వారి వేలిముద్ర లేదాబొటనవేలు ముద్రతో చెల్లింపులు చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ ఆవిష్కరణమరింత సమ్మిళిత నగదు రహిత ఆర్థిక వ్యవస్థ వైపు భారతదేశం ప్రయాణాన్ని వేగవంతం చేస్తుంది. థంబ్ పే పరికరం బయోమెట్రిక్ స్కానర్‌లను ఆధార్ ధృవీకరణతో అనుసంధానించి




వాటిని యుపిఐ ప్లాట్‌ఫామ్‌లకు జోడిస్తుంది. వినియోగదారుడు థంబ్ పే పరికరం బయోమెట్రిక్ రీడర్‌పై బొటనవేలు లేదా వేలును ఉంచగానే, ఆ పరికరం ఆధార్ సురక్షితబయోమెట్రిక్ డేటాబేస్‌తో సరిపోల్చుకుని చూసి, సదరు వినియోగదారుని గుర్తింపును ధృవీకరిస్తుంది. ప్రామాణీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే యుపిఐ లావాదేవీలు నిజ సమయంలో ప్రాసెస్ చేయబడతాయి. వినియోగదారులకు పూర్తి భద్రతను నిర్ధారించే ఈ పద్ధతి స్మార్ట్‌ఫోన్‌లపై ఆధారపడటాన్ని తొలగించడంతో పాటు వ్యాపారులు వినియోగదారులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. స్మార్ట్ ఫోన్ అవగాహన ఉన్న పట్టణ భారతీయులలో అధికశాతం మంది యుపిఐ వ్యవస్థలో బాగా కలిసిపోయినప్పటికీ, థంబ్ పే నిజమైన ఉపయోగం గ్రామీణ, అంతగా అభివృద్ధి చెందని పట్టణ ప్రాంత మార్కెట్లలో ఉంది. థంబ్ పే దాదాపు సున్నా శాతం సాంకేతిక సవాళ్లతో చెల్లింపులను అనుమతించడం ద్వారా ఈ అంతరాన్ని తగ్గిస్తుంది. ఎలాంటి సాంకేతిక ఇతర సవాళ్లు లేకుండా థంబ్ పే విధానం విస్తృతంగా వినియోగంలోకి వస్తే, రైతులు రోజువారీ కూలీ కార్మికులు నగదు లేదా స్మార్ట్‌ఫోన్‌లను తమతో తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. వృద్ధులు వయోజనులు ఒక సాధారణ బయోమెట్రిక్ పరికరంపై తమ బొటన వేలు లేదా వేలును ఉంచడం ద్వారా వారి వారి లావాదేవీలను సునాయాసంగా చేసుకోవచ్చు. భారీ యాప్‌లు లేదా నెట్‌వర్క్‌లపై ఆధారపడాల్సిన పనిలేకపోవడంతో, ఇది వ్యాపారులకుకూడా అత్యంత సౌకర్యవంతంగా ఉంటుంది. ఇటీవలి కాలంలో భద్రత గోప్యతా పరిగణనలు, డేటా గోప్యత బయోమెట్రిక్ దుర్వినియోగం గురించి పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో, థంబ్ పే కఠినమైన భద్రతా ప్రోటోకాల్‌లకు కట్టుబడి ఉంటుందని ప్రాక్సీ భరోసా ఇస్తోంది. లావాదేవీలు ఆధార్ సురక్షిత ఫ్రేమ్‌వర్క్‌పై ఆధారపడి ఉండడం, వినియోగదారు బయోమెట్రిక్‌లు పరికరంలో నిల్వ చేయబడవు కనుక ఎన్‌క్రిప్టెడ్ ధృవీకరణ గుర్తింపు పూర్తి రక్షణను నిర్ధారిస్తుంది. ఈ వ్యవస్థ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ పి సి ఐ) మార్గదర్శకాలతో కూడా అనుసంధానించబడినందున, ఇది సురక్షితమైన సమగ్ర డిజిటల్ ఫైనాన్స్ కోసం ప్రభుత్వం నియమని బంధనలకు అనుగుణంగా ఉంటుంది. అంతేకాదు, బయోమెట్రిక్ చెల్లింపుల రేసులో థంబ్ పే భారతదేశాన్ని ముందు వరుసలో ఉంచబోతోంది. రాబోయే సంవత్సరాల్లో ప్రపంచవ్యాప్తంగా ఈ మార్కెట్ 5 ట్రిలియన్ డాలర్లకు మించి ఉంటుందని అంచనా. చైనా "పామ్ పే" వ్యవస్థలో ఉపయోగించే ఖరీదైన పామ్‌స్కాన్ వ్యవస్థల మాదిరిగా కాకుండా, 'థంబ్ పే" భారతదేశంప్రస్తుత ఆధార్ యుపిఐ మౌలిక సదుపాయాలపై అభివృద్ధి చేయబడడంతో, చైనా పామ్ పే మాదిరిగా డేటాపై రాజీపడకుండా లేదా వినియోగదారుల నుండి అదనపు డేటాను సేకరించకుండానే డిజిటల్ చెల్లింపు సేవలను అందిస్తుంది. చిన్న దుకాణాలు, గ్రామీణ మార్కెట్లు పెద్ద రిటైల్ అవుట్‌లెట్‌లలో ఉపయోగించడానికి అనుకూలంగా సాధారణ బ్యాటరీ శక్తితో పనిచేసే 'థంబ్ పే" పరికరం రెండు వేలరూపాయల లోపే ఉంటుంది. ఇది ఆధార్‌లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతాలకు నేరుగా కనెక్ట్ అవుతుంది కాబట్టి, అటువంటి ఖాతా ఉన్న ఎవరైనా ఎటువంటి అదనపు రిజిస్ట్రేషన్ లేకుండా దీనిని ఉపయోగించవచ్చు. ఈ పరికరం ఇప్పటికే పైలట్ ట్రయల్స్‌ను పూర్తి చేసుకొని ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. ఈ రెండు నియంత్రణ సంస్థల నుండి ఆమోదం పొందినతర్వాత, ప్రాక్సీ బ్యాంకులు ఫిన్‌టెక్ సంస్థలతో దశలవారీగా 'థంబ్ పే' విధానాన్ని అమలు చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. "డిజిటల్ ఇండియా" లక్ష్యసాధనలో భాగంగా భారత ప్రభుత్వం చాలా కాలంగా ఆధార్‌ఆధారిత చెల్లింపు వ్యవస్థను బ్యాంకులు, ఇతర చెల్లింపు సేవాప్రదాతల ద్వారా ప్రోత్సహిస్తోంది. థంబ్ పే సరిగ్గా ఈసూత్రాలపై అభివృద్ధి చేయబడడంతో, ప్రభుత్వ మద్దతుగల చొరవలను సమర్థవంతంగానిర్వహించి అంతగా సాంకేతిక పరిజ్ఞానం లేని వినియోగదారులకు చక్కనిపరిష్కారాన్ని అందించే అవకాశంఉంటుంది. ●

# అణు జలాంతర్గామి డ్రోన్ పరీక్ష విజయవంతం


## - రష్యా అధ్యక్షుడు పుతిన్



**మాస్కో, అక్టోబరు 30:** అణ్వాయుధ సామర్థ్యం కలిగిన పోసిడాన్ మానవరహిత అండర్‌వాటర్ వెహికిల్ (అణుజలాంతర్గామి డ్రోన్)ను విజయవంతంగా పరీక్షించినట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు. ఆ వెహికల్‌ను జలాంతర్గామి నుంచి బూస్టర్ ఇంజిన్ సాయంతో విజయవంతంగా పరీక్షించినట్లు చెప్పారు. మంగళవారం అణ్వాయుధ టార్పిడో పరీక్ష జరిగినట్లు పుతిన్ పేర్కొన్నారు. పోసిడాన్‌ను అణ్వాయుధ సామర్థ్యం కలిగిన టార్పిడోగా చెబుతున్నారు. అయితే సముద్ర గర్భంలో ఆ టార్పిడో ఆటోమెటిక్‌గా న్యూక్లియర్ ప్రొపల్షన్ సిస్టమ్‌ను యాక్టివేట్ చేస్తుందని పుతిన్ తెలిపారు. మాస్కోలో మిలిటరీ ఆస్పత్రి సందర్శించిన పుతిన్, అక్కడ మీడియాతో మాట్లాడుతూ... ఇలాంటి ఆయుధం మరొకటి లేదన్నారు. పోసిడాన్‌ను అడ్డగించే విధానం ఏదీ లేదన్నారు. తమ వద్ద ఉన్న ఖండాంతర క్షిపణి సర్మత్ కన్నా బెటర్‌గా పోసిడాన్ తన సామర్థ్యాన్ని చాటినట్లు పుతిన్ వెల్లడించారు. అణ్వాయుధ సామర్థ్యం కలిగిన బురెవిస్నిక్ క్షిపణిని కూడా ఇటీవల రష్యా పరీక్షించిన విషయం


# అమెరికాలో మళ్లీ అణ్వాయుధ పరీక్షలు

## అధ్యక్షుడు ట్రంప్ ఆదేశం



**వాషింగ్టన్, అక్టోబరు 30:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా సంచలన నిర్ణయం తీసుకున్నారు. అణ్వాయుద్ధ పరీక్షలు తిరిగి ప్రారంభించాలని తాను డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌ను ఆదేశించినట్లు తెలిపారు. రష్యా, చైనాలు తమ అణ్వాయుధ కార్యక్రమాలను విస్తరిస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఆదేశాలు ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ మేరకు ట్రంప్ ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. 'ప్రపంచంలోని ఇతర దేశాల కంటే యుఎస్ ఎక్కువ అణ్వాయుధాలు కలిగి ఉంది. నా మొదటి పదవీ కాలంలోనే దీన్ని సాధించాం. దీనికి విపరీతమైన విధ్వంసకర శక్తి ఉన్నందున నేను ఇది చేయడానికి ఇష్టపడలేదు. కానీ.. ఇప్పుడు వేరే మార్గం లేదు. అణ్వాయుధ కార్యక్రమాల్లో రష్యా రెండో స్థానంలో ఉంది. చైనా మూడో స్థానంలో ఉంది. ఐదేళ్లలోపు అవి సమానంగా ఉంటాయి. ఇతర దేశాలు దీని కార్యక్రమాలు విస్తరిస్తున్నందున.. మన అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభించాలని నేను యుద్ధ శాఖను ఆదేశించాను. ఈ ప్రక్రియ వెంటనే ప్రారంభమవుతుంది' అని ట్రంప్ రాసుకొచ్చారు. రష్యా తన ఆయుధ ఉత్పత్తిని విస్తరిస్తోంది. ఇందులో భాగంగా ఇటీవల కీలక ఆయుధ నియంత్రణ ఒప్పందాల నుంచి వైదొలగి.. అధునాతన అణు సామర్థ్యాలను విస్తరిస్తోంది. అణుశక్తి ఆధారిత సబ్‌మెర్సిబుల్ డ్రోన్ 'పోసిడాన్'ను విజయవంతంగా పరీక్షించిన సంగతి తెలిసిందే. ఆ దేశ అధ్యక్షుడు పుతిన్ స్వయంగా ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ క్రమంలో బీజింగ్ కూడా ఈన ఆయుధ సంపత్తిని విస్తరిస్తోంది. మరో ఐదేళ్లలోపు చైనా అణు సామర్థ్యాలు.. అమెరికా, రష్యాకు సమాన స్థాయికి చేరుకోగవని యుఎస్ నిఘా వర్గాలు ఇటీవల హెచ్చరించాయి. మరోవైపు.. దక్షిణ కొరియాలోని బుసాన్‌లో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీకి కొన్ని గంటల ముందు ట్రంప్ అణుపరీక్షల గురించి ప్రకటన చేయడం గమనార్హం. ట్రంప్ ఆదేశాల గురించి పెంటగాన్ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

# స్నేహితురాలి ఇంట్లో మహిళా డిఎస్పీ చోరీ!



**భోపాల్, అక్టోబరు 30:** మధ్యప్రదేశ్‌లో ఓ మహిళా పోలీసు ఆఫీసర్ దొంగతనానికి పాల్పడింది. ఈ ఘటన బోపాల్‌లోని జహంగిరాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. తన స్నేహితురాలి ఇంట్లోనే ఆమె నగదు ఎత్తుకెళ్లింది. ఈ ఘటన మధ్యప్రదేశ్ పోలీసు శాఖలో తీవ్ర కలకలం సృష్టించింది. పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో కల్పనా రఘువంవీ డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే స్నేహితురాలి ఇంటికి వెళ్లి అక్కడ నుంచి రెండు లక్షల నగదు, మొబైల్ ఫోన్ ఎత్తుకెళ్లిందామె. ఈ ఘటనలో ఆ మహిళా డీఎస్పీపై కేసు నమోదు చేశారు. డీఎస్పీ కల్పనపై ఆమె స్నేహితురాలు ఫిర్యాదు చేసింది. మొబైల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి స్నానానికి వెళ్లిన సమయంలో దొంగతనం జరిగినట్లు ఆమె చెప్పింది. స్నానం చేసేందుకు బాత్రూంకు వెళ్లిన సమయంలో డీఎస్పీ కల్పన వచ్చిన క్యాష్, సెల్‌ఫోన్ తీసుకెళ్లిందన్నారు. నగదు, ఫోన్ మిస్ కావడంతో సీసీటీవీ పరిశీలిస్తే ఆ సమయంలో డీఎస్పీ కల్పన వచ్చి వెళ్లినట్లు కనిపించింది. చేతుల్లో కరెన్సీ కట్టలు ఉన్న దృశ్యాలు కనిపించాయి. దీంతో షాకైన ఆ మహిళ పోలీసు స్టేషన్‌కు వెళ్లి డీఎస్పీ కల్పనపై ఫిర్యాదు చేసింది. సీసీటీవీ ఫూటేజ్ ఆధారంగా రఘువంశీపై చోరీ కేసు పెట్టారు.

# కుమార్తెమరణించిన బాధలో ఉన్నా లంచాలు ఇవ్వాల్సి వచ్చింది

## ఓ మాజీ సిఎఫ్‌ఒ ఆవేదన!

**బెంగళూరు, అక్టోబర్ 30:** లంచాలు ఇచ్చి తాను ఎంతగానో విసిగిపోయానని, కుమార్తె మరణించిన బాధలో ఉన్నా ఎవరూ కనికరం చూపలేదని బెంగళూరుకు చెందిన ఓ వ్యక్తి నెట్టింట్లో షేర్ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌లో సిఎఫ్‌ఒ విధులు నిర్వర్తించినట్లు తన పోస్ట్‌లో పేర్కొన్న ఆయన లింక్డిన్‌లో ఆ పోస్టు షేర్ చేశారు. దాని ప్రకారం బెంగళూరు చెందిన కె.శివకుమార్ 34 ఏళ్ల కుమార్తె అక్షయ మెదడుల్లో రక్తస్రావం కారణంగా సెప్టెంబర్‌లో ప్రాణాలు కోల్పోయారు. తన కుమార్తె బిటెక్, ఐఐఎం అహ్మదాబాద్ నుంచి ఎంబిఎ పూర్తి చేశారని వెల్లడించారు. ఆమె గోల్డ్‌మన్ శాక్స్‌లో కూడా పనిచేశారు. కూతురు మరణించిన తర్వాత లాంఛనాలు పూర్తిచేసి, సంబంధిత పత్రాలు పొందేందుకు అంబులెన్స్ ఆపరేటర్లు, పోలీసు అధికారులు, శ్మశానవాటిక సిబ్బంది, స్థానిక యంత్రాంగానికి చెందిన ఉద్యోగులు ఇలా ప్రతి ఒక్కరికి లంచం ఇవ్వాల్సి వచ్చిందని వెల్లడించారు. నా బిడ్డ మృతదేహాన్ని తరలించడానికి అంబులెన్స్ డ్రైవర్ రూ.3 వేలు వసూలు చేశాడు. ఎఫ్ఐఆర్ కాపీ, పోస్టుమార్టం రిపోర్ట్ కోసం పోలీస్ స్టేషన్‌కు వెళితే బహిరంగంగానే నగదు డిమాండ్ చేశారు. ఉన్న ఒక్కగానొక్క బిడ్డ చనిపోయి నేనుంటే అలాంటి తండ్రిపట్ల వారు ఎలాంటి కనికరం చూపలేదు. నా దగ్గర డబ్బు ఉంది. ఇచ్చాను. కానీ పేదవాళ్ల పరిస్థితి ఏంటి? ఇలా డబ్బు వసూలు చేసినప్పుడు తమకు ఒక కుటుంబం ఉందన్న ఆలోచన వారికి రాదా? అంతేగాక మరణ ధృవీకరణపత్రం కోసం నేను ఇబ్బంది పడాల్సి వచ్చింది. రాష్ట్రంలో కుల గణన జరుగుతోందని, సిబ్బంది ఎవరూ లేరని అయిదురోజుల పాటు తిప్పి పంపారు. అధికారిక రుసుం కంటే ఎక్కువ మొత్తం చెల్లించిన తరువాత బెంగళూరు మహానగర పాలక సీనియర్ సిబ్బంది దానిని జారీ చేశారు. నారాయణమూర్తి, అజీజ్ ప్రేమ్‌జీ, కిరణ్ మజుందార్ షా వంటి బిలియనీర్లు ఈ నగరాన్ని కాపాడగలరా? అని ఆ తండ్రి ఉద్వేగానికి గురయ్యారు. అయితే ఆ తర్వాత తన పోస్ట్‌ను ఆయన తొలగించారు. అయినప్పటికీ ఇందుకు సంబంధించిన స్క్రీన్‌షాట్లు వైరల్ కావడంతో నెటిజన్ల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఈ పోస్టు తమ దృష్టికి వచ్చిన వెంటనే బెంగళూరు వైట్‌ఫీల్డ్ పోలీస్ స్టేషన్ ఉన్నతాధికారులు తక్షణం స్పందించారు. ఈ కేసులో లంచం ఆరోపణలు ఎదుర్కొన్న ఇద్దరు పోలీసులను సస్పెండ్ చేశారు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఎలాంటి పరిస్థితుల్లో అయినా అనిచుత ప్రవర్తనను పోలీస్ శాఖ సహించదని పేర్కొన్నారు.

# ఛాత్ పూజకు యునెస్కో గుర్తింపు తెస్తాం



**ముజఫర్‌పుర్, అక్టోబరు 30:** కాంగ్రెస్, ఆర్‌జెడి పార్టీలు దశాబ్దాలపాటు బీహార్‌ను పాలించారు, కానీ అభివృద్ధి చేయలేదు. కేవలం ద్రోహం, తప్పుడు వాగ్దానాలు మాత్రమే ఇచ్చాయని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆరోపణలు గుపించారు. ఆ రెండు పార్టీల మధ్య ఉన్న సంబంధం నీళ్లు, నూనె లాంటిదని విమర్శించారు. గురువారంనాడు ముజఫర్‌పూర్ లో నిర్వహించిన ఎన్నికల సభలో ప్రధాని మోడీ మాట్లాడుతూ, ఆర్‌జెడి- కాంగ్రెస్ కూటమిపై విమర్శలు గుప్పించారు. ఓట్ల కోసం ఛాత్ ఉత్సవాన్ని కాంగ్రెస్, ఆర్‌జెడి పార్టీలు అవమానిస్తున్నాయి. ఛాత్ పూజను డ్రామాగా పేర్కొన్నాయని, ఈ అవమానాన్ని బీహార్ ప్రజలు ఎన్నేళ్లయినా మర్చిపోరని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. బీహారీ ప్రజలు గొప్పగా జరుపుకునే ఛాట్ పూజకు యునెస్కో వారసత్వ సంపద గుర్తింపు తీసుకురానున్నట్లు ప్రధాని

> ఆర్‌జెడి- కాంగ్రెస్ బంధాన్ని '5కె'గా అభివర్ణన
>
> ఆ పార్టీలది ఆటవిక పాలన, అభివృద్ధి ఉండదు
>
> ముజఫర్‌పూర్ ఎన్నికల సభలో ప్రధాని మోడీ

మోడీ తెలిపారు. "ఛఠ్ పూజ తర్వాత ఇది నా మొదటి బిహార్ పర్యటన. ఇది ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఈ పండుగు భక్తికి మాత్రమే కాదు. సమానత్వానికి నిలయం. ఛఠ్ పాటలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఓ పోటీని నిర్వహించనుంది. పోటీ విజేతను ప్రజలే నిర్ణయిస్తారు. వచ్చే ఏడాది ఛఠ్ పండుగకు ముందు విజేతలను గుర్తిస్తారు. ఛఠ్ పూజ సంప్రదాయాలను యువత పాటల ద్వారా పెద్ద నుంచి నేర్చుకుంటారు. దానిని దృష్టిలో పెట్టుకుని బహుళ కళాకారులతో కలిసి మేం ఈ ఛఠ్ పాటల పోటీని నిర్వహిస్తాం. ఇందులో దేశవ్యాప్తంగా అన్ని భాషల ప్రజలు పోటీ పడటానికి అవకాశం లభిస్తుంది" అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. "బీహార్ మధురమైన భాషను, సంస్కృతిని ప్రపంచంలోని ప్రతి మూలకు వ్యాప్తి చేయడం, గౌరవాన్ని పెంచడం, అభివృద్ధి చేయడం ఎన్‌డిఏ, బిజెపికి అతి పెద్ద ప్రాధాన్యత. వికసిత్ భారత్ కోసం వికసిత్ బీహార్ చాలా అవసరం" అని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఆర్‌జెడి, కాంగ్రెస్ పార్టీలు ఎక్కడ ఉంటే అక్కడ ఆటవిక రాజ్యం వస్తుందని, ఎక్కడైతే ఆర్‌జెడి, కాంగ్రెస్ పార్టీల దుష్పరిపాలన ఉంటుందో అక్కడ అభివృద్ధి జాడ కనిపించదని అన్నారు. ఎక్కడ అవినీతి ఉంటుందో అక్కడ సామాజిక న్యాయం జరగదని చెప్పారు. పేదల హక్కులు దోచుకుంటారని, కొన్ని కుటుంబాలు మాత్రమే అభివృద్ధి చెందుతాయని అన్నారు. అలాంటి వ్యక్తులు బీహార్‌కు ఎప్పటికీ మంచి చేయలేరని ఆరోపించారు. "కాంగ్రెస్- ఆర్‌జెడి కూటమి పాలన ఐదు 'కే' పదాల్లో చెప్పొచ్చు. కట్టా (నాటు తుపాకీలు), క్రూరతా(క్రూరత్వం), కటుత (దురుద్దేశం), కుశాసన (సుపరిపాలన లేకపోవడం), కరప్షన్(అవినీతి)" అని ప్రధాని మోడీ ఆరోపణలు గుప్పించారు. "కాంగ్రెస్- ఆర్‌జెడి పార్టీల నేతలు బయటకు కలిసి ఉన్నట్టు కనిపించినా అంతర్గతంగా కొట్లాడుకుంటారు. బీహార్‌లో ఆర్‌జెడి పాలనలో 35వేల నుంచి 40వేల కిడ్నాప్‌లు జరిగాయి. ఆ పరిస్థితి ఎంత భయంకరంగా ఉందో నేటి యువత ఊహించలేరు. ఏడుస్తూ, బాధపడుతూ ఉన్న తల్లిదండ్రుల బాధలు అప్పట్లో ఆర్‌జెడికి ఏమాత్రం పట్టనట్టు ఉండేవి. నేటికీ కూడా ప్రజల సంతోషం లేదా దుఃఖం గురించి ఎలాంటి ఆందోళన లేదు" అని ప్రధాని మోడీ మండి పడ్డారు. రైల్వేను లూటీ చేసినవాళ్లు.. బీహార్ ప్రాంతాన్ని ఎలా డెవలప్ చేస్తారని అన్నారు. బీహార్‌లో జంగిల్‌రాజ్ నడిచిందని, షోరూంలో నుంచి వాహనాలను దోచుకెళ్లారని ఆరోపించారు.

# వర్క్ పర్మిట్ల ఆటోమేటిక్ రెన్యువల్ రద్దు

## వేలాది మంది భారతీయ ఉద్యోగులపై పిడుగు!



**వాషింగ్టన్, అక్టోబరు 30:** వలసదారులపై కఠిన విధానాలు అమలుచేస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకుంది. వలసదారుల పని అనుమతులను ఆటోమేటిక్‌గా రెన్యువల్ చేసే విధానానికి ముగింపు పలికింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ఈ మేరకు ప్రకటన చేసింది. దీంతో వేలాది మంది విదేశీయులు ముఖ్యంగా భారతీయులు తమ ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉంది. 'అక్టోబరు 30 లేదా ఆ తర్వాత నుంచి వర్క్ పర్మిట్లను (ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్స్) పునరుద్ధరించుకునేందుకు దరఖాస్తు చేసుకునే వలసదారులకు ఇకపై ఆటోమేటిక్ రెన్యువల్ ఉండదు. అయితే ఈ తేదీ కంటే ముందు పని అనుమతులను పొడిగించుకున్న వారిపై ఎలాంటి ప్రభావం ఉండదు' అని హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తమ ప్రకటనలో వెల్లడించింది. ప్రజా భద్రత, జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కొత్త నిబంధనలు తీసుకొచ్చినట్లు తెలిపింది. గతంలో బైడెన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో వలసదారులు తమ వర్క్ పర్మిట్ కాలపరిమితి ముగిసిన తర్వాత కూడా 540 రోజుల వరకు అమెరికాలో ఉద్యోగం చేసుకునేందుకు వీలుండేది. ఈ విధానానికి ముగింపు పలుకుతూ తాజాగా ట్రంప్ సర్కారు కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. పని అనుమతుల పొడిగింపు కోసం వలసదారులు ముందుగానే దరఖాస్తు చేస్తు కోవాలని అగ్రరాజ్య అధికారులు స్పష్టం చేశారు. 'ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ల (ఇఎడి) రెన్యువల్ కోసం దరఖాస్తులను వలసదారులు ఎంత ఆలస్యం చేస్తే వారికి అంత నష్టం. తాత్కాలికంగా పని అనుమతులను కోల్పోయే ప్రమాదం ఉంది. అందుకే వర్క్ పర్మిట్ల గడువు ముగియ డానికి 180 రోజుల ముందే రెన్యువల్ కోసం దరఖాస్తులు సమర్పిస్తే మంచిది' అని యుఎస్‌సిఐఎస్ సూచించింది. అమెరికాలో ఉద్యోగం అవకాశం మాత్రమేనని, వలసదారుల హక్కు కాదని యుఎస్‌సిఐఎస్ డైరెక్టర్ జోసెఫ్ అన్నారు. ఏమిటీ ఇఎడి? ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ (ఇఎడి) అనేది ఓ వ్యక్తికి నిర్దిష్ట కాల వ్యవధి వరకు అమెరికాలో పనిచేసేందుకు అధికారం ఉందని నిరూపించే పత్రం. ఇది ఉంటేనే వలసదారులు అమెరికాలో ఉద్యోగం చేసుకు నేందుకు అనుమతులు లభిస్తాయి. అయితే, గ్రీన్‌కార్డుతో శాశ్వత నివాసం పొందిన వారు ఈ పత్రాల కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు.

# బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌లో నకిలీ శాస్త్రవేత్త అరెస్ట్!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 30:** ప్రముఖ అణు పరిశోధనా విభాగం బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌లో నకిలీ శాస్త్రవేత్తగా చలామని అవుతున్న అక్తర్ కుతుబుద్దీన్ హుస్సేనీ ఇటీవల అరెస్టయ్యాడు. ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడి వద్ద అణు కార్యక్రమాలకు సంబంధించిన కీలకమైన డేటాతో పాటు 14 మ్యాప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తాజాగా పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాటిలో సున్నితమైన సమాచారం ఏదైనా ఉందా అన్న కోణంలో పరిశీలిస్తున్నామన్నారు. గతవారం ముంబయిలో అరెస్టయిన అక్తర్ నుంచి అనేక నకిలీ పాస్‌పోర్టులు, ఆధార్, పాన్‌కార్డులు గుర్తించారు. వీటితో పాటు బార్క్‌కు సంబంధించిన రెండు నకిలీ ఐడి కార్డులు కనుగొన్నారు. ఇతడు కొన్ని నెలలుగా అనేక అంతర్జాతీయ కాల్స్ చేశాడని, ఆ రికార్డులను పరిశీలిస్తున్నామన్నారు. న్యూక్లియర్ డేటాకు సంబంధించి అక్తర్‌కు పలు విదేశీ నెట్‌వర్క్‌లతో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. జంషెడ్‌పుర్ నివాసి అయిన అక్తర్ నకిలీ పాస్‌పోర్టుతో కొంతకాలం దుబాయ్‌లో ఉన్నట్లు తెలిపారు. ఆ తర్వాత అతడు అక్కడ బహిష్కరణకు గురయ్యాడని వెల్లడించారు. ఈ క్రమంలో నకిలీ పాస్‌పోర్టులు ఉపయోగించి దుబాయ్, ఇరాన్ వంటి ఇతర దేశాల్లోనూ ప్రయానించినట్లు గుర్తించారు. ఇరానియన్ గూఢచారులతో జరిగిన ఓ ఒప్పందం ద్వారా వచ్చిన డబ్బుతో విదేశాల్లో పెట్టుబడి పెట్టినట్లు అధికార వర్గాలు తెలిపాయి. గూఢచర్యానికి పాల్పడుతూ నకిలీ పాస్‌పోర్ట్ రాకెట్ నడుపుతున్న ఆరోపణపై అక్తర్ సోదరుడు మహమ్మద్ అదిల్ హుస్సేనీని కూడా ఇటీవల పోలీసులు అరెస్టు చేశారు.

# ట్రంప్‌ను ఎదుర్కొనే ధైర్యం మోడీకి లేదు

## రెండేళ్లలో బీహార్‌లో ఎన్డీయే చేసిందేమీ లేదు

## ఓటు చోరీతోనే కేంద్రంలో అధికారంలోకొచ్చింది

## నలంద ఎన్నికల సభలో రాహుల్ ఆరోపణలు

**నలంద, అక్టోబరు 30:** "భారత్- పాకిస్తాన్ మధ్య వివాదం తన వల్లే ఆగిపోయిందని అమెరికా అధ్యక్షుడు చాలాసార్లు పేర్కొన్నారు. కానీ, మన ప్రధానమంత్రి మోడీకి ఆయనను ఎదుర్కొనే ధైర్యం లేదు" అని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శించారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నలందలో నిర్వహించిన ర్యాలీలో రాహుల్ మాట్లాడుతూ, బీహార్ ఇప్పుడు పేపర్ లీకేజీలు, కనీస ఆరోగ్య మౌలిక సదుపాయాలకు కరువైన ప్రాంతంగా మారిందన్నారు. 20ఏళ్ల ఎన్‌డిఏ పాలనలో బీహార్‌లో చేసిందేమీ లేదని, పెద్దలకు, పారిశ్రామిక వేత్తలకు భూములు, రాయితీలు, ప్రోత్సాహకాలిచ్చారు అంటూ ఆరోపణలు గుప్పించారు. గత లోక్‌సభ ఎన్నికలలో ఎన్‌డిఏ ఓటు చోరీ ద్వారా విజయం సాధించిందని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని నాశనం చేయడానికి



తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని రాహుల్‌గాంధీ దుయ్యబట్టారు. బీహార్‌లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే, అది రైతులు, కార్మికులు, దళితులు, బలహీన వర్గాల ప్రభుత్వం అవుతుందని, అన్ని వర్గాల ప్రాతినిధ్యం ఉంటుందన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే, ప్రపంచంలోనే అత్యుత్తమ విశ్వ విద్యాలయం నలందలో వస్తుందని హామీనిచ్చారు.

# సంక్షిప్తంగా..

## లావ్రే మ్యూజియం చోరీకేసులో అయిదుగురి అరెస్ట్



**ప్యారిస్, అక్టోబరు 30:** ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్ట్ మ్యూజియం లావ్రేలో భారీ చోరీ కేసులో తాజాగా ఐదుగురు అనుమానితుల్ని పోలీసులు అరెస్ట్ చేసారు. మ్యూజియంలోని అపోలో గ్యాలరీ నుంచి దాదాపు 102 మిలియన్ డాలర్ల విలువైన ఆభరణాలను దొంగలు అపహరించారు. ఈ విషయాన్ని ఫ్రెంచ్ మీడియా నివేదించింది. ఇప్పటికే ఇద్దరు అనుమానితుల్ని పోలీసులు అరెస్ట్ చేసారు. దోపిడీలో తమ ప్రమేయం ఉందని నిందితులు అంగీకరించినట్లు పారిస్ ప్రాసిక్యూటర్ లారే బెకువా తెలిపారు. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ప్రసిద్ధి చెందిన లూవ్రా మ్యూజియంలో ఈనెల 19న భారీ చోరీ జరిగింది. మోనాలిసా లాంటి కళాఖండాలు ఉన్న ఈ మ్యూజియంలో నెపోలియన్ కాలం నాటి ఆభరణాలను అపహరించారు.

## నటుడు ప్రభు, అమెరికా కాన్సులేట్‌లకు బాంబు బెదరింపులు



**చెన్నై, అక్టోబరు 30:** చెన్నైలో మరోసారి బాంబు కలకలం రేగింది. ప్రముఖ నటుడు ప్రభు నివాసంతో పాటు, అమెరికా రాయబార కార్యాలయానికి బాంబు బెదిరింపులు రావడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గుర్తుతెలియని వ్యక్తులు పంపిన ఈమెయిల్‌తో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. తమిళనాడు డీజీపీ కార్యాలయానికి వచ్చిన ఓ ఈమెయిల్‌లో ఈ బెదిరింపులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. చెన్నైలోని అన్నా ఫ్లైఓవర్ సమీపంలో ఉన్న అమెరికా కాన్సులేట్‌లో, ఆ తర్వాత నటుడు ప్రభు ఇంట్లో బాంబు పేలుతుందని దుండగులు హెచ్చరించారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే చెన్నై పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, స్నిఫర్ డాగ్స్‌తో రంగంలోకి దిగారు. అమెరికా కాన్సులేట్ భవనం, నటుడు ప్రభు నివాసం వద్ద భద్రత కట్టుదిట్టం చేసారు.

## అయోధ్య రామమందిరానికి రూ.3 వేల కోట్ల విరాళాలు

**అయోధ్య, అక్టోబరు 30:** అయోధ్య రామమందిరం నిర్మాణం కోసం ప్రజలు రూ.3 వేల కోట్లకుపైగా విరాళాలు ఇచ్చినట్లు రామమందిర నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. ఆలయ ప్రాజెక్ట మొత్తం ఖర్చు దాదాపు రూ.1,800 కోట్లని.. ఇప్పటి వరకూ రూ.1,500 కోట్ల బిల్లులు చెల్లించినట్లు వెల్లడించారు. 2022లో నిర్మాణం కోసం విరాళాలు ప్రకటించినప్పటి నుంచి ఈ మొత్తం వచ్చినట్లు తెలిపారు. నవంబరు 25న ఆలయంలో ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ వేడుకలకు దాతలందరినీ ఆహ్వానిస్తామని ఆయన తెలిపారు. ఆరోజు ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతారని, రామాలయంపై పతాకాన్ని ఆవిష్కరిస్తారని వివరించారు. దాదాపు 8 వేల మందికిపైగా ఆహ్వానితులు ఇందులో పాల్గొంటారని ఆయన చెప్పారు.

## నవంబరు 1 నుంచి అయ్యప్ప దర్శనాల ఆన్‌లైన్ బుకింగ్



**పతనంతిట్ట, అక్టోబరు 30:** శబరిమల అయ్యప్పస్వామి దర్శనాలకు చెందిన ఆన్‌లైన్ బుకింగ్ నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభిస్తున్నారు. ఈ ఏడాది కూడా భారీ సంఖ్యలో భక్తులు స్వామి వారి దర్శనం కోసం రానున్నారు. మండల పూజ సీజన్ నవంబర్ 16వ తేదీ నుంచి ప్రారంభంకానున్నది. డిసెంబర్ 27వ తేదీన ఆ సీజన్ ముగుస్తుంది. ఇందు కోసం ట్రావన్‌కోర్ దేవస్థానం బోర్డు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అయ్యప్ప స్వామి దర్శనం కోసం వర్చువల్ క్యూ బుకింగ్ నవంబర్ ఒకటో తేదీన ప్రారంభించనున్నట్లు బోర్డు ప్రకటించిది. ప్రతి రోజు 70 వేల మంది భక్తులకు క్యూలైన్ టికెట్లను అమ్మనున్నారు. ఇక స్పాట్ బుకింగ్ కోసం 20 వేల టికెట్లను కేటాయించారు. మండల సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో బోర్డు సమీక్షా సమావేశం నిర్వహించింది. పంబ వద్ద భారీ పందిరిని నిర్మించనున్నారు.

## గ్లోబల్ సెక్యూరిటీ హబ్‌గా భారత్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** భారత్ వేగంగా గ్లోబల్ సైబర్ సెక్యూరిటీ హబ్‌గా అవతరిస్తోందని, ఈ రంగంలో 400కు పైగా స్టార్టప్‌లు, 6.5 లక్షల మంది నైపుణ్యం కలిగిన నిపుణులతో దేశ సైబర్ భద్రతా పరిశ్రమ 20 బిలియన్ డాలర్ల స్థాయికి చేరిందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖకు చెందిన సెర్ట్‌ఇన్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సంజయ్ బహల్ తెలిపారు. ఐరోపా సమాఖ్య దేశాల నుంచి వచ్చిన బృందంతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని ఆవిష్కర్తలు థ్రెట్ డిటెక్షన్ సైబర్ ఫోరెన్సిక్స్, ఏఐ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థల వంటి అత్యాధునిక పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారని, సురక్షితమైన డిజిటల్ వాతావరణాన్ని నిర్మించడంలో ఇది కీలకమని ఆయన వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రెండు వైపులా పదునున్న కత్తి లాంటిదన్నారు.

# దక్షిణ,ఈశాన్య భారత్‌పై దావూద్ గ్యాంగ్ ఫోకస్!



**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** దావూద్ ఇబ్రహీంకు చెందిన డ్రగ్స్ సిండికేట్‌పై నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) ఉక్కుపాదం మోపుతోంది. గత కొన్ని నెలలుగా మహారాష్ట్ర కేంద్రంగా పనిచేస్తున్న ఈ నెట్‌వర్క్‌పై ఎన్‌సీబీ అధికారులు వరుస దాడులు చేస్తున్నారు. డానిష్ చిక్నా, మహమ్మద్ సలీం షేక్ వంటి కీలక సభ్యుల అరెస్టులతో డీగ్యాంగ్ భారీగా దెబ్బతింది. దీంతో నష్టాల నుంచి గట్టెక్కేందుకు, తమ కార్యకలాపాలను విస్తరించేందుకు ఈ సిండికేట్ ఇప్పుడు కొత్త మార్గాలను అన్వేషిస్తోంది. ఇంటెలిజెన్స్ ఏజెన్సీల కథనం ప్రకారం, ఇప్పటివరకు మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాలే కేంద్రంగా పనిచేసిన దావూద్ నెట్‌వర్క్.. ఇప్పుడు దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. మహారాష్ట్రలో నిఘా తీవ్రతరం కావడంతో అక్కడి నుంచి దేశవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరాను నియంత్రించడం కష్టంగా మారింది. దీంతో కార్యకలాపాల కేంద్రాన్ని మార్చాలని డీసిండికేట్ నిర్ణయించింది. ప్రస్తుతం భారత డ్రగ్స్ మార్కెట్ బాధ్యతలను ఐఎస్ఐ ఏజెంట్, దావూద్ అనుచరుడైన హాజీ సలీం చూసుకుంటున్నాడు. గతంలో దావూద్ కుడిభుజంగా ఉన్న ఛోటా షకీల్ కొంతకాలంగా తెరమరుగు కావడంతో సలీం ప్రాధాన్యత పెరిగింది. అంతర్జాతీయ వ్యవహారాలను దావూద్ సోదరుడు అనీస్ ఇబ్రహీం పర్యవేక్షిస్తుండగా, భారత్‌లో కార్యకలాపాలు మొత్తం సలీం చేతుల మీదుగానే సాగుతున్నాయి. ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం ప్రకారం, శ్రీలంక మార్గం ద్వారా తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు భారీగా డ్రగ్స్ చేరవేసి, అక్కడి నుంచి దేశంలోని ఇతర ప్రాంతాలకు భూమార్గంలో సరఫరా చేయాలని డీసిండికేట్ ప్లాన్ చేస్తోంది. ఇప్పటివరకు దేశం నుంచి విదేశాలకు డ్రగ్స్ పంపేందుకు దక్షిణాది ప్రాంతాన్ని వాడుకున్న ఈ ముఠా, ఇప్పుడు దేశంలోకి డ్రగ్స్ తెచ్చేందుకు ఇదే మార్గాన్ని ఎంచుకుంది.

# జాతీయ విపత్తుగా గుర్తించాలి



విజయవాడ, అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంపై ప్రధాని మోడీ సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉత్తరాదిన ప్రకృతి విలయాలకు వెంటనే జాతీయ విపత్తులుగా ప్రకటించుకునే ప్రధాని, మొంథా తుపాన్ ధాటికి జనజీవనం అల్లకల్లోలం అయితే తమకేం పట్టనట్లు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల మద్దతుతో మూడో సారి గద్దెనెక్కిన మోడీ, ఆపద సమయంలో మొహం చాటేసి మరోసారి తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. మొంథా తుపాన్ రైతన్నకు అపార నష్టాన్ని, తీరని శోకాన్ని మిగిల్చిందని, రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలకు పైగా నీట మునిగాయని, ఖరీఫ్ సీజన్‌లో సాగైన పంటల్లో 30 శాతం పనికి రాకుండా పోయాయని, 10 లక్షల మంది రైతు కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. ఇది రాష్ట్ర రైతాంగానికి సంభవించిన మహా విపత్తు అని, రూ.20 వేల కోట్లకు పైగానే రైతులకు అపార నష్టం జరిగిందని వివరించారు. మొంథా తుపాన్‌ను జాతీయ విపత్తుగా వెంటనే ప్రకటించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ప్రళయం మిగిల్చిన నష్టం అంచనాకు ప్రత్యేక బృందాలను రాష్ట్రానికి పంపాలని కోరారు. అంచనా నివేదికలొచ్చే లోపు రాష్ట్రానికి తక్షణ సహాయం కింద రూ.10 వేల కోట్లు మోడీ ప్రకటించాలన్నారు. తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విజ్ఞప్తి చేశారు.




## 13న బ్రాహ్మణుల మెగా జాబ్ మేళా

అనంతపురం, అక్టోబరు 30 ప్రభాతవార్త బ్యూరో: గుంటూరులో డిసెంబర్ 13వ తారీఖున నిర్వహించే మెగా జాబు మేళ బ్రోచర్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ చేతులు మీదుగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో అనంతపురంలోని బిజెపి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని నలుమూలలో ఉన్నటువంటి నిరుద్యోగ బ్రాహ్మణ యువతీ యువకులకు ఇది ఒక గొప్ప అవకాశం అని, ఈ మెగా జాబు మేళాను అందరూ సద్వినియోగం చేసుకొవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడ్వైజర్ కమిటీ డైరెక్టర్ ఆలూరు లక్ష్మినరసింహ శాస్త్రి, జిల్లా అధ్యక్షుడు సి.వి మురళీధర్, ప్రధాన కార్యదర్శి కరణం రామసుబ్బారావు, నార్పల మారుతి నరసింహం, కొనకంచి మురళి, రాష్ట్ర మహిళా విభాగం నేత దాక్షాయిని, సంకేపల్లి సత్యనారాయణ శర్మ, ఏసిఎస్ ప్రసాద్, రిటైర్డ్ డిఎస్పి శేషశయనం, పోలేపల్లి నాగభూషణం, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగజ్యోతి దుర్గ, లక్ష్మినరసమ్మ, కరణం చంద్రకాంత్, సంపత్‌లు పాల్గొన్నారు.




## పాపంపేట వివాదంలో మంత్రి కేశవ్

# ఎందుకు మాట్లాడలేదు?

### సిపిఎం నేత రాంభూపాల్ డిమాండ్

అనంతపురం, అక్టోబరు 30 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం రూరల్ మండలం పాపంపేటలో శోత్రియం భూముల వివాదంలో రాజకీయ నాయకులకు పిల్లికి చెలగాటం.. ఎలుకకు ప్రాణ సంకటం అన్న విధంగా తయారైందని సిపిఎం నేత రాంభూపాల్ పేర్కొన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ ఈ వివాదంపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. పాపంపేట బాధితులను భూకబ్జా దారుల నుంచి కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గురువారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ వద్ద సీఎం నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. శోత్రియం భూముల కబ్జాదారుల నుంచి పాపంపేట వాసులను కాపాడాలని వారికి భద్రత కల్పించాలని డిమాండ్‌తో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రెవెన్యూ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నేత రాంభూపాల్ మాట్లాడుతూ మొత్తం 932 ఎకరాల్లో ఉన్న శోత్రియం భూముల వ్యవహారంలో జిల్లా కలెక్టర్‌తో పాటు రెవెన్యూ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. 15వేల కుటుంబాలను రోడ్డుకు ఈడ్చి వేల కోట్లు సంపాదిద్దామన్న ఆలోచన వెనుక రాజకీయ నాయకుల కుట్రలు ఉన్నాయన్నారు. అధికారంలో ఉన్న వారు, ప్రతిపక్షంలో ఉన్నవారు పరస్పరం విమర్శలు చేసుకుంటూ ఈ వివాదాన్ని మరింత దూరం తీసుకెళ్తున్నారన్నారు. దీనిపై ప్రజలు పెద్ద ఎత్తున గగ్గోలు పెడుతున్నా జిల్లాలో ఉన్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఎందుకు దీని గురించి మాట్లాడటం లేదని ప్రశ్నించారు. వేల మందికి సంబంధించిన విషయంలో ఇంత నిర్లక్ష్యంగా ఎలా ఉంటున్నారని ప్రశ్నించారు. వెంటనే ఇక్కడ భూకబ్జాదారుల నుంచి పాపంపేట వాసులను కాపాడాలని వారికి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

## భగవద్గీతను అవమాన పరచలేదు

**- హిందువుల మనోభావాలు దెబ్బతిని ఉంటే అందరికీ క్షమాపణలు - టిటిడి పాలకమండలి సభ్యుడు ఎంఎస్ రాజు**

గుంటూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: 'భగవద్గీత'ను అవమానపరిచినట్లు వైసీపీ, అనుకూల సోషల్ మీడియా చేస్తున్న ప్రచారాలను ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యుడు ఎంఎస్ రాజు ఖండించారు. తాను హిందువునని, రాజ్యాంగం వలనే దళితుల జీవితాల్లో వెలుగులు వచ్చాయని ఎంఎస్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక వీడియా విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ... గత రెండు రోజులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, అనుకూల సోసిల్ మీడియా, మరికొన్ని యుూట్యూబ్ చానల్స్‌లో తాను 'భగవద్గీత'ను అవమాన, అగౌరవ పరిచినట్లు అసత్యపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. తాను ఎక్కడా కూడా భగవద్గీతను గానీ, ఇతర మత గ్రంథాలను కించపరిచినట్లు ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. కేవలం డా.బిఆర్ అంబేడ్కర్ గొప్పతనం, భారత రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించే ప్రయత్నం మాత్రమే చేశానన్నారు. భగవద్గీత, ఖురాన్ వంటి మహా గ్రంథాల వలన దళితుల జీవన ప్రమాణాలు మెరుగుపడలేదు. కానీ రాజ్యాంగం వలన దళితుల జీవిత ప్రమాణాలు మెరుగుపడ్డాయి అని మాత్రమే తెలియజేయడం జరిగింది తప్ప ఎక్కడా భగవద్గీతను అవమానపరిచే వ్యాఖ్యలు చేయలేదన్నారు. భగవద్గీతను తాను కించపరిచానని మీ మనోభావాలు దెబ్బతిని ఉంటే నేను ఒక హిందూ సోదరుడిగా మీకు క్షమాపణలు కోరుతున్నానని ఎంఎస్‌రాజు తెలిపారు.

# గాలి ఊడ్చేసింది...

## అన్నదాత వెన్నువిరిచిన మొంథా తుపాన్



# వాన ముంచేసింది!

### పొంగిన వాగులు, దెబ్బతిన్న పంటలు
### గుండ్లకమ్మ వరదలతో పొలాలు, ఊళ్ళు జలమయం



ఒంగోలు, అక్టోబరు 30 ప్రభాతవార్త: ఆరుగాలం శ్రమను ఒక తుపాన్ తుడిచిపెట్టేసింది. రైతుల ఆశలను నిర్దాక్షిణ్యంగా చిరిమేసింది. ఖర్చు కొండంత, రాబడి గోరంతగా మారిన పరిస్థితుల్లో ఇప్పటికే వాన పోటుతో అనేక సార్లు దెబ్బతిన్న రైతు పరిమితికి మించి పెట్టుబడులు పెట్టి పంటను కాపాడుకుంటున్న వేళ మొంథా తుపాన్ నిలువనా ముంచేసింది. వరి, పొగాకు, పత్తి, మిరప, బొప్పాయి సహా అనేక పంటలు నీటిలో తేలి యాడుతున్న దృశ్యాలను చూసి రైతు కడుపు తరుక్కుపోతుంది. వరి నేల కొరిగింది. తీతకు సిద్ధంగా ఉన్న పత్తి తడిచిపోయింది. మిరప, పొగాకు చేలు చెరువుల్లా మారిపోయాయి. అరటి, బొప్పాయి చెట్లు నిలువునా కూలిపోయాయి. పసుపు, కంద, కూరగాయల పందిళ్లు.. ఏ పంట చూసినా కన్నీటి వేదనే. అప్పులు ఎలా తీర్చాలన్న ఆందోళన... కొత్త పంటకు పెట్టుబడి ఎలా అన్న బెంగతో తల్లడిల్లిపోతున్నారు. మొంథా తుపాన్ ప్రకాశం జిల్లాను అతలాకుతలం చేసింది. మొంథా తుపాన్ నాగులుప్పలపాడు మండలంలోని అనేక గ్రామాలను ముంచేసింది. గుండ్లకమ్మ జలాశయం నుండి 1,50,000కి క్యూసెక్కుల నీరు విడుదల చేయడంతో పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు తోడవడంతో మండలంలోని అనేక గ్రామాలు ముంపు గురయ్యాయి. ప్రభుత్వ కార్యాలయాలు సచివాలయాలతో పాటు విద్యుత్ సబ్‌స్టేషన్లు నీటిలోనే మునిగిపోయాయి. రైతులు సాగు చేపట్టిన నారుమళ్ళు, కూరగాయ పంటలు, మిరప, పశుగ్రాసం పంటలు పూర్తిగా నీటిలో మునిగి పోయాయి. ప్రాణ నష్టం లేకపోయినా ఆస్తి నష్టం ఎక్కువగా సంభవించింది. అనేక గ్రామాల్లో రహదారులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. గుండ్లకమ్మ సమీపంలోని మద్దిరాలపాడు, చదలవాడ, ఉప్పలపాడు, చేగురుపాడు, నాగులప్పలపాడు, ఉప్పుగుండూరు, తిమ్మసముద్రం, ఈదుముడి, ముప్పాళ్ళ, మద్దిరాల గ్రామాలతో పాటు లోతట్టు ఉన్న ఓవన్నపాలెం, మాచవరం, రాపర్ల, చవటపాలెం గ్రామాల్లో పత్తి పంట పూర్తిగా పోయింది. సోమ, మంగళ వారాల్లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో జిల్లా జలదిగ్బంధంలో చిక్కుకుంది. ఒంగోలు- కర్నూలు, చెన్నై- కలకత్తా, ఒంగోలు- కత్తిపూడి జాతీయ రహదారుల పైకి నీరు చేరడంతో రాకపోకలకు అంతరా యం ఏర్పడింది. ఒంగోలు నగరపాలక సంస్థకు రూ.10.5 కోట్లు నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. మొత్తం 26 రహదారులు, 4 కిలోమీటర్ల కాలువలు, 350 వీధిదీపాలు దెబ్బ తిన్నాయి. లైలా తుపాన్ తరువాత ఇదే పెద్దదని, సుమారు 15ఏళ్ల కిందట లైలా తుపాన్ సమయంలో రికార్డు స్థాయిలో వరద నీరు చేరింది. ప్రస్తుతం ఒక్క రోజులోనే 29.5 సెంమీ వర్షపాతం కురవడంతో ఒంగోలు నగరం జలమయమైంది. నగరానికి ఆనుకుని ఉన్న చెరువులు, అలుగులు పారడంతో వరద నీరు చుట్టుముట్టింది. మొంథా తుపాన్ కారణంగా జిల్లా వ్యాప్తంగా వీచిన ఈదురు గాలులకు పలు చోట విద్యుత్ స్తంభాలు నేలకు వరగా మరికొన్ని చోట్ల పరివర్తకాలు దెబ్బతిన్నాయి. దీంతో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది. మరో 35 విద్యుత్ పరివర్తకాలు, 216 స్తంభాలు, 22 కిలోమీటర్ల మేర తీగలు దెబ్బతిన్నాయి. తుపాన్ కారణంగా రూ.38లక్షల మేర ఆస్తినష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశారు. జిల్లాలో మొత్తం 799 సాగునీటి చెరువులు ఉండగా, 105 చెరువులు పాక్షికంగా పూర్తిగా దెబ్బతిన్నాయి. తుపాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ప్రకాశం జిల్లాలోని గుండ్లకమ్మ ప్రాజెక్టుకు భారీ వరద నీరు వచ్చి చేరింది. 14గేట్లు తెరిచి ప్రాజెక్టు నుంచి లక్షా 50 వేల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు వదిలిపెట్టారు. ఒక్క సారిగా అన్ని గేట్లు ఎత్తడంతో పలు గ్రామాల్లోకి వరద నీరు చేరింది. మద్దిపాడు మండలం ఇనమనమెల్లూరు, నందిపాడు, కొలచనకోట, వెల్లంపల్లి, మల్లవరం, తెల్లపాడు, రాచవారి పాలెం, కీర్తిపాడు, నాగన్నపాలెం గ్రామాల్లోకి గుండ్లకమ్మ నీరు చేరింది. కొలచనకోట ఎస్సీ కాలనీలోకి వరద నీరు చేరడంతో ప్రజలను పునరావాస కేంద్రానికి అధికారులు తరలించారు. నాగులుప్పలపాడు మండలంలో చదలవాడ విద్యుత్ సబ్‌స్టేషన్‌లోకి నీరు వెళ్ళడంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ప్రకాశం జిల్లా రైతాంగాన్ని తీవ్రంగా మొంథా తపాన్ దెబ్బతీసింది. పంటలకు తీవ్ర నష్టం జరిగింది. ప్రాథమిక అంచనా ప్రకారం మొత్తం 10274 హెక్టార్లలో సాధారణ పంటలు దెబ్బతిన్నాయి. 870.18 హెక్టార్లలో ఉద్యాన పంటలు నష్టపోయాయి. ప్రభుత్వానికి వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు నివేదిక పంపినట్లు సమాచారం.

# కూటమి ప్రజాప్రతినిధులే ఓ మాఫియా

**- మద్యం, ఇసుక దందాలు... ఆపై భూకబ్జాలు - రైతాంగం గురించి పట్టించుకోవట్లేదు - వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి**




అనంతపురం, అక్టోబరు 30 ప్రభాతవార్త బ్యూరో: కూటమి ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులే మాఫియాగా తయారై పేదల బియ్యం, మద్యం, ఇసుక దందాలతోపాటు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని వైఎస్ఆర్‌సిపి అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అత్యంత నిరాదరణకు గురవుతున్న రంగం వ్యవసాయ రంగమని పేర్కొన్నారు. రెండేళ్ల పాలనలో రెండు ఖరీఫ్‌లు, ఒక రబీ సీజన్ ముగిసి మరో రబీ సీజన్ ప్రారంభమైందన్నారు. అయితే ప్రతి సీజన్‌లోనూ విత్తనాలు లేక ఎరువులు అందక పండిన పంటకు గిట్టుబాటు ధరలేక నష్టపోయిన పంటకు బీమా రాక రైతులు నిరాదరణకు గురవుతున్నారన్నారు. రబీ సీజన్ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా విత్తన పంపిణీ చేయకపోగా ఇప్పుడు రైతుల రిజిస్ట్రేషన్ చేస్తామంటుండటం సిగ్గుచేటన్నారు. సాక్షాత్తు మంత్రి పయ్యావుల కేశవ్ డిపిఆర్‌సి సమావేశంలోనే ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేస్తామని చెప్పినా నేటికీ ఆచరణలో లేకపోవడం దురదృష్టకరమన్నారు. గతంలో గిట్టుబాటు ధరలేక టమోట పంటను మాత్రమే పారబోసే వారని, అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఉద్యాన పంటలను కూడా గిట్టుబాటు ధరలేక రోడ్డుపై పారవేసే పరిస్థితి తొలిసారి చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సాక్షాత్తు టిడిపికి చెందిన రాయదుర్గం ఎమ్మెల్యే గిట్టుబాటు ధరలు కల్పించాలంటూ ఆ శాఖ మంత్రికి లేఖ రాయడం జిల్లాలోని రైతుల దయనీయ పరిస్థితిని తెలియజేస్తోందన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే గతంలో లాగ రైతుల ఆత్మహత్యలు, రైతుల వలసలు తప్పవన్న ఆందోళన వ్యక్తం అవుతోందన్నారు. జిల్లా కలెక్టర్ కాని, జిల్లా ఎస్పీ కానీ బాధితులకు భరోసా ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు ఏర్పాటు చేసి పగలు రాత్రిళ్లు లేకుండా అమ్మకాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలు, ప్రజా ప్రతినిధుల భూ కబ్జాలు, దౌర్జన్యాలపై కలిసి వచ్చే పార్టీలపై వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని ఆయన హెచ్చరించారు. విలేకర్ల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగన్న, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, వైసిపి నగర ఉపాధ్యక్షులు రమణారెడ్డి పాల్గొన్నారు.

## దళిత ఆదివాసీలపై హింసను నివారించేందుకు కృషి

గన్నవరం(కృష్ణా), అక్టోబరు 30 ప్రభాతవార్త: దళిత ఆదివాసీ స్త్రీలు, బాలికలపై జరుగుతున్న హింస, లైంగిక వేధింపులను నివారించేందుకు అందరూ కృషిచేయాలని జ్యూరీ సభ్యులు కోరారు. దళితశక్తి జాతీయ కన్వీనర్ గెడ్డం ఝాన్సీ ఆధ్వర్యంలో విజయవాడలోని ఓప్రయివేటు హోటల్‌లో దళిత ఆదివాసీలపై హింసకు సంబందించిన బాధితులు, సాక్షులతో లీగల్‌క్లినిక్ నిర్వహించారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ భైరా కోటేశ్వరావు, సిఐడి నుండి ఐపిఎస్ అధికారి కె.శ్రీనివాస్, ఎస్సీకార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్, మాజీ సమాచారకమీషనర్ అంబటి సుబ్బారావు, ఎస్సీ అసోసియేషన్ కార్యదర్శి రత్నప్రదీప్, హైకోర్టు న్యాయవాది అభిజ్ఞు ఈసమావేశానికి జ్యూరీసభ్యులుగా ఉన్నారు. ఈసందర్భంగా మొత్తం 33 కేసులలో అత్యాచారాలు, ప్రేమపేరుతో లైంగిక వేదింపులు, కులదూషణ తదితర సంఘటనల్లో బాధితులైన తమపై జరిగిన అన్యాయాలను జ్యూరీసభ్యులకు విన్నవించారు. ఈసందర్భంగా జ్యూరీసభ్యులు మాట్లాడుతూ బాధితులకు పరిహారం అందించేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందిగా అమలు చేసేందుకు అందరూ కలసికట్టుగా కృషిచేయాలని సూచించారు. బాధితులకు ప్రభుత్వం నుండి అందాల్సిన రాయితీల విషయంపై సాంఘీకసంక్షేమశాఖా మంత్రితో చర్చిస్తామని హామీ ఇచ్చారు.

## కాపులకు 12శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

**కాపు పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ చనమల్ల ప్రసాదరావు**

విజయవాడ, అక్టోబరు 30 ప్రభాతవార్త: కాపు, బలిజ, ఒంటరి కులాల వారికి 12శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాపు పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ చనమల్ల ప్రసాదరావు, కన్వీనర్ రావి శ్రీనివాస్‌లు కోరారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. బిసి, ఓసిలకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా జనాభా లెక్కల్లో దామాషా ప్రకారం తమకు రిజర్వేషన్లు ఇవ్వాలని ఈ లేఖలో వారు కోరారు. పాలకులు తల్లిదండ్రుల పాత్ర పోషించి దశాబ్దాలుగా తమకు జరుగుతున్న సామాజిక అన్యాయాన్ని నివారించి స్థానిక సంస్థల్లో, ఉద్యోగాల్లో, నామినేటెడ్ వర్క్ లు తదితరాల్లో 12శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.



అత్తి వరదుని మూల స్థానంలో ప్రతిష్టించిన దృశ్యం

# అత్తి వరదునికి షోడశాభిషేకాలు

శ్రీకాళహస్తి, అక్టోబరు 30 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న వైష్ణవాలయం ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణం నత్తనడకన సాగుతుంది. ఏడాదిలో పూర్తి చేయాలని చేపట్టిన నిర్మాణం వివిధ కారణాలతో పూర్తి కాలేదు. దాంతో బాలాలయంలో ఏర్పాటు చేసిన స్వామి చిత్రపటం స్థానంలో 'అత్తి కొయ్యతో' తయారు చేసిన వరదరాజ స్వామి విగ్రహానికి జలాధివాసం పూర్తి చేసిన తరువాత గురువారం శుద్ధి చేయటానికి షోడషాభిషేకాలు నిర్వహించారు. మూల స్థానంలో ప్రతిష్టించామని ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు తెలిపారు. స్వామి వారిని చిత్రపటం నుంచి దారు విగ్రహంలోకి ఆవాహనకు వేద మంత్రాలతో అభిషేకాలు, హోమాలు నిర్వహించామన్నారు. శుద్ధి చేసిన విగ్రహాన్ని మూల స్థానంలో ప్రతిష్టించామని తెలిపారు. శుక్రవారం విగ్రహానికి 'ప్రాణ ప్రతిష్ట' కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక శాసనసభ్యుడు బబొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద కుమార్ హాజరు కాగా ఆలయ డిప్యూటి ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి హాజరయ్యారు.



## రైల్వే సీనియర్ డిపిఓగా యం.బాలమురళీధర్

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 30 ప్రభాతవార్త: అవినీతి, అక్రమాలకు, అవకతవకలకు తావులేకుండా కార్మిక సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషిచేస్తానని సీనియర్ డిపిఓ ఎం.బాలమురళీధర్ అన్నారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న క్యాప్రిల్ అరోరా దీర్ఘకాలంగా సెలవులపై ఉండటంతో ప్రస్తుతం జోనల్ ప్రధాన కేంద్రంలో పారిశ్రామిక సంబంధాల విభాగం డిప్యూటీ సిపిఓగా పనిచేస్తున్న యం.బాలమురళీధర్‌కు గుంతకల్లు సీనియర్ డిపిఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆయన గురువారం బాధ్యతలు చేపట్టారు.

## విద్యుత్ లైన్లకు నేటి నుంచి కరెంట్ సరఫరా

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 30 ప్రభాతవార్త: బెంగళూరు- సికింద్రాబాద్- న్యూఢిల్లీ ప్రధాన రైలు మార్గంలో సత్యసాయి జిల్లాలో పూర్తి అయిన విద్యుత్ రైలు మార్గానికి నేటి (ఈనెల 31 శుక్రవారం) నుంచి నిరంతరంగా విద్యుత్ సరఫరా లైవ్ (సజీవంగా) ఉంటుందని రైల్వే అధికారా వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే బెంగళూరు డివిజన్ యలహంక, ధర్మవరం సెక్షన్ మక్కాజిపల్లి, నాగసముద్రం, ధర్మవరం స్టేషన్‌ల మధ్య ఇటీవల విద్యుదీకరణ పూర్తి అయింది. తాజాగా ఈ సెక్షన్‌లలో పూర్తైన 25 వేల కిలోవాల్టుల విద్యుత్ రైలుమార్గానికి అందుబాటులో తెచ్చినందున రైల్వే సిబ్బంది, ప్రజలు, రోడ్డు వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులు సూచించారు.

# లింగాల మున్నేటి కాజ్‌వేపై ఉధృతంగా వరద ప్రవాహం

**- రాకపోకలు నిలిపివేసిన అధికారులు - వరద తీరుతెన్నులను పరిశీలించిన మంత్రి సత్యకుమార్‌యాదవ్, కలెక్టర్ లక్ష్మీశా, ఎంపి శివనాథ్, కెడిసిసి చైర్మన్, ఎంఎల్‌ఏ**



జగ్గయ్యపేట, అక్టోబరు 30 ప్రభాతవార్త: మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణా ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు తెలంగాణా నుండి ప్రవహిస్తున్న మునేరు ఉగ్రరూపంలో పరుగులు తీస్తోంది. ఆంధ్రప్రదేశ్- తెలంగాణా రాష్ట్రాలకు సరిహద్దు మండలంగా వున్న ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయి పరిధిలోని లింగాల వద్ద శిధిలావస్థలోవున్న మునేటి కాజ్‌వేపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ఈరహదారిని అధికారులు మూసివేశారు. బుధవారం రాత్రి నుండి మునేటి వరద అంతకంతకు పెరిగిపోతుండటంతో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయిలో ఇక్కడ దృష్టిసారించింది. అలాగే ఇక్కడకు సమీపంలోని పెనుగంచిప్రోలులో కూడా తిరుపతమ్మతల్లి వారధిని తాకి పైనుండి నీరు ప్రవహి స్తుండటంతో ఇక్కడ కూడా పెనుగంచిప్రోలు, శనగపాడు, ముచ్చింతాల మార్గంలో వాహ నాల రాకపోకలను ఆపివేశారు.

జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, విజయవాడ ఎంపి కేసినేని శివనాథ్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ రాజగోపాల్, సిటి కమిషనర్ రామ కృష్ణ, ఆర్‌డిఓ బాలకృష్ణ, సబ్ డివిజన్ పోలీసు అధికారి తిలక్, సిఐ పి వెంకటేశ్వర్లు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అర్ధరాత్రి వరకు ఎంఎల్‌ఏ రాజగోపాల్ లింగాల మునేటి కాజ్‌వేకు చిట్యాల వైపు అధికారులతో కలిసి వరద పరిస్థితులను సమీక్షించారు. గురువారం ఎన్‌టిఆర్ జిల్లా ఇన్‌ఛార్జి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జగ్గయ్యపేట ప్రాంతానికి విచ్చేసి మునేటి వరదను పరిశీలించారు.

### లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాసాలకు తరలించండి : మంత్రి సత్యకుమార్‌యాదవ్

మునేటి వరదల కారణంగా ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటన జరుగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని నిరంతరం సమన్వయంతో పనిచేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. గురువారం రాత్రి లింగాల కాజ్‌వే ముంపు ప్రాంతాన్ని ఎంపి శివనాథ్, కెడిసిసి చైర్మన్ రఘురామ్, ఎంఎల్‌ఏ రాజగోపాల్‌తో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. పశువులు వరద ప్రవాహాల్లో కొట్టుకుపోకుండా జా గ్రత్తలు వహించాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.



కాగా గురువారం ఉదయం ఎంఎల్‌ఏ రాజగోపాల్ పోలంపల్లి మునేటి డ్యామ్‌ను ఆయకట్టు రైతులతో కలిసి పరిశీలించారు. డ్యామ్ పైభాగంలో చిన్నబుంగ పడి కాల్వలోకి నీరు చేరుతున్న ప్రమాదాన్ని గమనించిన స్థానిక టిడిపి నాయకులు రైతులతో కలిసి ట్రాక్టర్లు, జెసిబిలతో మట్టి తోలించి బుంగ పూడ్చటం అభినందనీయమన్నారు. తుపాను ప్రభావంతో దెబ్బతిన్న మిరప తోటలను పరిశీలించి రైతులకు న్యాయం జరిగేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ గౌరవరం గ్రామంలో వరదల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలిం చారు. వరదల వల్ల వాటిల్లిన నష్టాల గురించి మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు రఘురామ్‌కు విన్నవించారు. ప్రభుత్వపరంగా అవసరమైన సాయం అందించేందుకు కృషిచేస్తానని రఘురామ్ భరోసా ఇచ్చారు.

# యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలి

**● పారిశుద్ధ్య పనుల కోసం మొబైల్ బృందాలు ● మంచినీరు సరఫరాకు ప్రత్యామ్నాయ చర్యలు ● ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ● పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్**



విజయవాడ, అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: తుపాను, భారీ వర్షాలు తగ్గాక గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య, తాగునీటి సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. ఎక్కడా ఇబ్బందులు లేకుండా దీనిని సమర్థవంతంగా పరిష్కరించాల్సిన బాధ్యత మనపై ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు సూచించారు. తుపాను ప్రభావం తీవ్రంగా ఉన్న గ్రామాల్లో సూపర్ క్లోరినేషన్, సూపర్ శానిటేషన్ కార్యక్రమాలను మొదలుపెట్టాలన్నారు. తుపాను ప్రభావం వల్ల పాడైన రోడ్లను ప్రాధాన్య ప్రకారం బాగు చేయాలన్నారు. మొంథా తుపాను అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తీసుకోవాల్సిన చర్యలను తక్షణమే మొదలుపెట్టాలని సూచించారు. 1583 గ్రామాలు తీవ్రంగా ప్రభావితమైనట్లు అధికారులు ఉప ముఖ్యమంత్రికి తెలియచేశారు. శానిటేషన్ సిబ్బందిని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకున్నామని చెప్పారు. 38 చోట్ల రోడ్లు తీవ్రంగా దెబ్బ తిన్నాయనీ, మరో 125 చోట్ల రహదారులకు గుంతలు ఏర్పడ్డాయని వివరించారు. రక్షిత తాగునీటి పథకాల ట్యాంకులు దగ్గర క్లోరినేషన్ ప్రక్రియ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "తాగు నీటిని అందించే పథకాలకు, నీటి సరఫరాకు ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలి. ఈ చర్యలు తక్షణమే తీసుకోవాలి. గ్రామాల్లో మొబైల్ శానిటేషన్ బృందాలను సిద్ధంగా ఉంచాలి. 21,055 మంది పారిశుద్ధ్య సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసి పారిశుద్ధ్య మెరుగుదలకు వెంటనే చర్యలు చేపట్టండి. వాన నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో నీటిని బయటకు పంపించే చర్యలు తీసుకోవాలి. నీరు ఎక్కడ కలుషితం కాకుండా, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ తరుణంలో దోమల వల్ల వచ్చే వ్యాధులు పెరుగుతాయి. వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకొని గ్రామాల్లో వ్యాధులు రాకుండా అరికట్టాల్సిన బాధ్యత తీసుకోండి. మూడు, నాలుగు రోజుల పాటు పారిశుద్ధ్య నిర్వహణపై పూర్తిగా దీనిపై దృష్టి సారించండి. మళ్లీ సాధారణ పరిస్థితి వచ్చే వరకు గ్రామాల్లో నిరంతరం పారిశుద్ధ్య మెరుగుదలకు చర్యలు తీసుకోవాలి. దీనిలో ఎక్కడ లోటుపాట్లకు తావు ఉండకూడదు. దెబ్బ తిన్న రహదారుల పునరుద్ధరణకు యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టాలి" అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్ కమిషనర్ శ్రీ కృష్ణతేజ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

**తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పంట నష్టాన్ని పరిశీలించిన మంత్రి అచ్చెన్నాయుడు**



విజయవాడ, అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: మొంథా తుపాను ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగిందని అంచనా వేసామని, ఇందులో ఒక్క కృష్ణా జిల్లాలోనే 46వేల హెక్టార్లలో నష్టం కలిగిందని చెప్పారు. ఈ జిల్లాలో దాదాపు 56 వేల మంది రైతులు నష్టపోయారని ప్రాథమిక అంచనాకు వచ్చామన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఆదుకుంటామని, అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. గురువారం కృష్ణా జిల్లా పెనమలూరు, పామర్రు నియోజకవర్గాలలో స్థానిక ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, కుమార్ రాజాలతో కలసి పర్యటించిన మంత్రి అచ్చెన్నాయుడు... మొంథా తుపాను వల్ల దెబ్బతిన్న కంద, అరటి, వరి పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి ఆవేదన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ముందస్తు సన్నద్ధత మూలంగా మొంథా తుపానును సమర్థవంతంగా ఎదుర్కోగలిగాం. పక్కా ప్రణాళికతో నష్టం తీవ్రతను తగ్గించాం. సుదీర్ఘ పాలనానుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపు కారణంగానే తగినన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. వీడియో కాన్ఫరెన్సులు, ఆర్టీజీఎస్ ద్వారా 24 గంటలు పరిస్థితులను పర్యవేక్షిస్తూ.. అటు యంత్రాంగాన్ని, ఇటు గ్రామ స్థాయి వరకు ప్రజలను అప్రమత్తం చేశాం. ఈ విపత్తులో కౌలు రైతులు కూడా నష్టపోయారు, వారిని కూడా ఆదుకుంటాం అని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ పంటలకు రూ.829 కోట్లు, ఉద్యాన రంగంలో రూ.39 కోట్లు, సెరికల్చర్ రూ.65 కోట్లు, ఆక్వా రంగంలో రూ.1,270 కోట్లు, పశుసంవర్ధక శాఖలో రూ.71 లక్షలు నష్టం వాటిల్లిందని మంత్రి తెలిపారు. తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 120 పశువులు చనిపోయాయని వివరించారు. త్వరలో నష్టం అంచనాలను తయారు చేసి కేంద్రానికి పంపిస్తామని స్పష్టం చేశారు. గతంలో తుఫాన్ ప్రభావం తగ్గిన వారం రోజుల వరకు కోలుకునే పరిస్థితి ఉండేది కాదు. తుఫాన్లు, వర్షాలను ఆపలేం కానీ అప్రమత్తత, ముందస్తు చర్యలతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించే అవకాశం ఉందని అన్నారు. తుఫాన్ ప్రభావంతో చేతికొచ్చిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వరి, వాణిజ్య పంటలు విస్తృతంగా నష్టపోయాయని పేర్కొన్నారు. రైతులకు తగిన న్యాయం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. వ్యవసాయ, హార్టికల్చర్ శాస్త్రవేత్తలను రంగంలోకి దించి, మిగిలిన పంటలను కాపాడేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రెండు రోజుల్లో పూర్తి స్థాయి సర్వే పూర్తవుతుందని, కేంద్రం సహకారంతో రైతులకు తగిన నష్టపరిహారం అందజేస్తామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో 20 వేల రూపాయల నష్టపరిహారాన్ని 17 వేల రూపాయలకు తగ్గించిందని, అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ నష్టపరిహారాన్ని 20 వేల నుండి 25 వేల రూపాయలకు పెంచామని గుర్తుచేశారు. కేంద్రం నిర్ణయించిన దానికంటే అధికంగా పరిహారం అందజేస్తున్నామని చెప్పారు. రైతులు మళ్లీ పంటలు వేసేందుకు సిద్ధమైతే విత్తనాలను ప్రభుత్వం అందజేయడానికి సిద్ధంగా ఉందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# నిరంతర పర్యవేక్షణతో ఆస్పత్రుల్లో సత్ఫలితాలు



అమరావతి, అక్టోబరు 30 ప్రభాత వార్త ప్రతినిధి: ప్రభుత్వా సుపత్రుల్లో నిరంతర పర్యవేక్షణ సత్ఫలితాలను ఇస్తుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ తెలిపారు. గురువారం రాజధాని అమరావతిలో గత ఆరు నెలలో ప్రభుత్వాసుపత్రుల పని తీరుపై ఉన్నతాధికారులతో మంత్రి సత్యకుమార్ సమీకంచారు. ఈ సందర్బంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ.. వైద్య సిబ్బంది హాజరు, ఓపీ, ఐపీ సేవల్లో పురోగతి కనిపించిందన్నారు. రోగికి ఓపీ సేవలు 42 నిమిషాల నుంచి 26 నిమిషాలకు తగ్గడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నూతన మూల్యాంకన వ్యవస్థ ద్వారా జిల్లాలకు ర్యాంకులు ఇచ్చామన్నారు. అగ్రస్థానంలో తూర్పుగోదావరి, కడప, తిరుపతి జిల్లాలు ఉండగా.. వెనుకబడి జిల్లాల జాబితాలో అల్లూరి సీతారామరాజు, గుంటూరు, శ్రీకాకుళం జిల్లాలు ఉన్నా యని వివరించారు. ఈ ఆరు నెలల్లో ప్రభుత్వ వైద్యులు, ఇతర సిబ్బంది హాజరు శాతం పెరిగిందని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో 83శాతం ఉండగా ఇది సెప్టెంబర్‌లో 92శాతానికి పెరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నర్సులు, పారా మెడికల్ సిబ్బంది 90 శాతానికి పైగా హాజర య్యారన్నారు. అయితే వైద్యుల హాజరు 82 శాతం మాత్రమే ఉండడం పట్ల తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మొత్తం 4 కోట్లకు పైగా ఓపీ సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఎం పథకాల అమలులో.. తూర్పు గోదావరి, కడప, తిరుపతి జిల్లాలు అగ్రస్థానంలో ఉంటే.. అల్లూరి సీతారామరాజు, గుంటూరు, శ్రీకాకుళం జిల్లాలు వెనుకబడిన జాబితాలో ఉన్నాయని వివరించారు. అసంక్రమిత వ్యాధుల బారిన పడిన వారికి చికిత్సలు అందించడంలో నెలకొన్న లోపాలను సవరించాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఇక మూల్యాంకన వ్యవస్థల ఫలితాల ఆధారంగా వెల్లడైన లోపాలను సిరిదిద్దుకోవడానికి తగుచర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# ఉమ్మడి ప.గోదావరి జిల్లాల్లో 48 మండలాలపై ప్రభావం





**ముందస్తు జాగ్రత్తలతో తగ్గిన నష్టం - వరి, ఉద్యానపంటలు నీటిపాలు**

**- తుపాన్ నష్టం ప్రాథమిక అంచనాలు వెల్లడించిన కలెక్టర్లు**

ఏలూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమగోదావరి ఏలూరు జిల్లాలో జిల్లా యంత్రాంగం ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేయడం, ముందస్తు జాగ్రత్త చర్యలతో మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం కలగలేదు. అదేవిధంగా ఆస్థి నష్టాన్ని కూడా గణనీయంగా తగ్గించగలిగాం. జిల్లాలోని 28 మండలాల్లోని 664 గ్రామాలలో తుపాన్ తన ప్రభావం చూపింది. తుపాన్ సమయంలో వీచిన పెనుగాలులు, తీవ్ర వర్షాల కారణంగా జిల్లాలో ఏలూరు జిల్లాలోని 664 గ్రామాలలో, ఏలూరు నగరంతోపాటు 3 పట్టణాలలో రోడ్లు, ఇళ్ళు, విద్యుత్ స్థంబాలు, ఫీడర్లు, సబ్ స్టేషన్లు, కండెక్టర్లు, వ్యవసాయం, ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి. తుపాను అనంతరం సహాయక కార్యక్రమాలపై జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్, తుఫాన్ సహాయక కార్యక్రమాల పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి కాంతీలాల్ దండే, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశాల మేరకు అధికారులు జిల్లా తుపాన్ నష్టాలపై ప్రాథమిక అంచనాలు తయారు చేశారు. అధికారుల ప్రాథమిక అంచనాల ప్రకారం విద్యుత్, రోడ్లు, ఇళ్ళు దెబ్బతిన్న కారణంగా 72.26 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు తెలియజేస్తున్నారు. 18 ఇళ్ళు దెబ్బ తినగా 5.40 లక్షల రూపాయలు నష్టం వాటిల్లింది. తుపాన్ సహాయక చర్యల నిమిత్తం జెసిబిలు, చెట్లు కట్ చేసే యంత్రాలను రెవిన్యూ డివిజనల్ కేంద్రాలు, జాతీయ రహదారులపై ఉంచడం జరిగింది. తుపాన్ సమయంలో వీచిన పెనుగాలులకు జిల్లాలో 33 కెవి విద్యుత్ స్తంభాలు, 11 కెవి విద్యుత్ స్తంభాలు 90, విద్యుత్ స్తంభాలు 123 నేల కూలాయి. వాటిని గంట నుండి 2 గంటలలోగా కొత్త స్తంభాలను ఏర్పాటుచేసి విద్యుత్ సౌకర్యాన్ని అధికారులు పునరుద్ధరించారు. జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు నుండి సచివాలయ సిబ్బంది వరకు అధికార యంత్రాంగం సకాలంలో స్పందించడంతో జిల్లాలోని ప్రజలపై తుపాన్ పెను ప్రభావం చూపకుండా ఎదుర్కోగలిగాం.

**పశ్చిమలో...**

మొంథా తుఫాను జిల్లాలోని 20 మండలాలపై ప్రభావం చూపిందని, దీనిలో 91 గ్రామాలు తుఫాను తాకిడికి గురయ్యాయని, 13 గ్రామాలు, 6 పట్టణాలు పెద్ద ఎత్తున నీటి ముంపు గురయ్యాయి అని అధికారులు తెలిపారు. దీని కారణంగా 23,307 మందిపై ప్రభావం పడిందన్నారు. 13,431.83 హెక్టార్లలో వ్యవసాయం, 299.87 హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. 93 ఇళ్ళు దెబ్బతిన్నాయని, వీటిలో ఒక పక్క హౌస్, 8 కచ్చా హౌస్‌లు మొత్తం 9 ఇళ్ళు పూర్తిగా దెబ్బతిన్నాయని, 66 ఇళ్ళు పాక్షి కంగా దెబ్బతిన్నాయని, వీటిలో 44 పక్క హౌస్‌లు, 52 కచ్చా హౌస్ లు ఉన్నాయన్నారు. ఇవి కాక 18 గుడిసెలు దెబ్బతనడం జరిగిందని, నష్టం అంచనా విలువ సుమారు 40 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఒక ఎన్‌డిఆర్ఎఫ్ బృందాన్ని వినియోగించడం జరిగిందన్నారు. 2 వేల మందికి సంబంధించిన 1,855 ఎకరాల విస్తీర్ణం లోని ఆక్వా చెరువులు నీట మునిగినట్లు తెలిపారు. వీటి నష్టం విలువ సుమారు రూ.2,026.50 లక్షలుగా ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా 58 రహదారులు 278 కిలోమీటర్ల మేర ఉపరితలం దెబ్బతిన్నాయని, ఒక ఆర్ అండ్ బి రహదారికి గండి పడిందని, జిల్లా మొత్తం 688 చెట్లు నేలకూలగా, ఆర్ అండ్ బి పరిధిలో 52 చెట్లు నేలకూలినట్లు తెలిపారు. ఆరు రహదారులపై నుండి నీరు పొంగి పొర్లిందని, మూడు రహదారుల్లో ట్రాఫిక్ అంతరాయం కలిగినట్లు తెలిపారు. మొత్తం నష్టం అంచనా విలువ రూ.3,486 లక్షలుగా ఉందన్నారు. వైద్యశాఖ ద్వారా 50 వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే విద్యుత్ శాఖ నష్టాలను వివరిస్తూ 33 కెవి ఫీడర్స్ 55, 11 కెవి ఫీడర్స్ 415, 33/11 కె.వి సబ్ స్టేషన్లు 96, 11 కెవి పోల్స్ 143, ఎల్టి పోల్స్ 39, 11 కెవి కండక్టర్స్ 3 కిలోమీటర్స్, డిటిఆర్స్ 3, వీటి నష్టం అంచనా విలువ సుమారు రూ.84.18 లక్షలుగా ఉందని కలెక్టర్ తెలిపారు.

# జగన్ బహిరంగ చర్చకు రావాలి

విజయవాడ, అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: జగన్‌కు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే వ్యవసాయశాఖ తీసుకున్న అభివృద్ధి చర్యలు, కూటమి ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న మంచి కార్యక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని మంత్రి అచ్చెన్నాయుడు సవాలు విసిరారు. గతంలో విపత్తులు వచ్చినప్పుడు వైసీపీ ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోలేదని విమర్శించారు. జగన్ ముఖ్యమంత్రిగా వ్యవహరించిన వ్యక్తిలా కాకుండా, అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తున్నారంటూ అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. పచ్చి అబద్ధాలు మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర వాటా భీమా నగదును చెల్లించలేదని స్వయంగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి పార్లమెంట్‌లో వెల్లడి చేశారని గుర్తు చేశారు. ఇది జగన్ పాలన ఎంత అసమర్థమో చూపించే నిదర్శనమని ఎద్దేవా చేశారు. వైసీపీ మాటలు తప్ప రైతులకు మేలు చేసిన పని ఏదీ లేదని విమర్శించారు. పొరుగు రాష్ట్రంలో కూర్చొని వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడటం కాదని క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలు తెలుసుకోవాలని సూచించారు.

## కమ్మ, కాపుల మధ్య చిచ్చుకు జగన్ కుట్ర



సత్తెనపల్లి (పల్నాడుజిల్లా), అక్టోబరు 30 ప్రభాతవార్త: రాష్ట్రంలో కమ్మ, కాపుల మధ్య చిచ్చుపెట్టేందుకు మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆరోపించారు. గురువారం స్థానిక విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి చిన్న సంఘటనను బూతద్దంలో చూపి శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పత్తిపాడు నియోజకవర్గంలో ఆర్థిక ఇబ్బందులతో శేషమ్మ అనే మహిళ ఆత్మహత్య చేసుకుందన్నారు. ఆ సంఘటనను సైతం వైకాపా నాయకులు రాజకీయం చేయడం శోచనీయమన్నారు. తుఫాన్ వలన ఎటువంటి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దరువూరి నాగేశ్వరరావు, నూర్‌బాషా, జానీబాబు, తోట శ్రీనివాసరావు, అమరేశ్వర రావు, బత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల అభివృద్ధే లక్ష్యం

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి: అన్ని రంగాల్లో ఆర్యవైశ్యుల అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్ ఆధ్వర్యంలో వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ సంఘం, ఏపీ ఆర్యవైశ్య మహాసభ, ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి, వాసవీ ఫౌండేషన్, ఐవీఎఫ్ ప్రతినిధులు ప్రతినిధులు గురువారం కలిశారు. రాష్ట్రంలోని వైశ్యులను ఆర్య, శెట్టి, గుప్త, కోమటి, వేగిన, బుక్క, జనపశెట్టి అనే పేర్లతో సంభోదిస్తున్నారని, వారందరినీ ఆర్యవైశ్యులుగా ప్రభుత్వం గుర్తిస్తూ చర్యలు తీసుకోవాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఆది నుంచి సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారన్నారు. ఆర్థికంగానూ, రాజకీయంగానూ అభివృద్ధి చెందేలా ప్రాధాన్యమిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన ఘనత సీఎం చంద్రబాబుదే నన్నారు. అన్ని కులాల మాదిరిగానే ఆర్యవైశ్యుల్లోనూ పేదలున్నారని, అటువంటి వారిని గుర్తించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఏపీ ఆర్యవైశ్య కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేయబోతున్నా మన్నారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలను రూపొందిస్తున్నామన్నారు. ఏపీ ఆర్యవైశ్య కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా ఆర్యవైశ్యులకు రుణ సదుపాయం కల్పించి వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ఆర్యవైశ్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ పారేపల్లి డూండీ రాకేశ్, భగవాన్ నారాయణ, చిన్ని రామసత్యనారాయణ, కె.రజనీ, తల్లం సత్యనారాయణ, వీవీకే నర్సింహారావు, కోనా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎన్ఆర్ఐ కన్వీనర్‌గా నమ్మించి

# ఆర్థిక సాయం పేరుతో వల

విజయవాడ,అక్టోబరు 30,ప్రభాతవార్తప్రతినిధి: మంత్రి నారా లోకేశ్ చిత్రాన్ని వాట్సప్ డీపీగా పెట్టుకుని, టీడీపీ ఎన్నారై కన్వీనర్ పేరుతో అమాయకులను మోసం చేస్తున్న ముఠాలోని మరో ఇద్దరు సభ్యులను ఏపీ సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో బుధవారం నిందితులైన గుత్తికొండ సాయి శ్రీనాథ్ (ఏ2), చిత్తడి తల సుమంత్‌ను (ఏ3) అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన కొండూరి రాజేశ్‌ను ఈ ఏడాది జనవరి 5న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ ముఠా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మొత్తం 9 కేసుల్లో రూ.54.34 లక్షలు కొల్లగొట్టినట్లు అధికారులు తెలిపారు. నిందితులు రాజేశ్, సాయి శ్రీనాథ్, సుమంత్ ఒక ముఠాగా ఏర్పడి సైబర్ మోసాలకు పాల్పడ్డారు. వీరుఎక్స్ (ట్విట్టర్) వంటి సామాజిక మాధ్యమాల్లో హెల్ప్‌లోకేష్, హెల్ప్ పవన్ వంటి హ్యాష్‌ట్యాగ్‌లతో పోస్టులు పెట్టి, వైద్య చికిత్సల కోసం ఆర్థిక సాయం అవసరమైన వారి వివరాలు సేకరించేవారు. అనంతరం అమెరికా నంబర్‌లా కనిపించే వర్చువల్ నంబర్‌తో బాధితులకు వాట్సప్‌లో సందేశాలు పంపేవారు. కొండూరి రాజేశ్ తనను తాను టీడీపీ ఎన్నారై కన్వీనర్‌గా పరిచయం చేసుకుని, మంత్రి లోకేశ్ ఫొటోను తన వాట్సప్ డీపీగా పెట్టుకునేవాడు. వైద్యానికి అవసరమైన ఆర్థిక సాయం అందిస్తామని నమ్మించి, నకిలీ బ్యాంకు క్రెడిట్ రసీదులు పంపి డబ్బు పంపినట్లు నమ్మించేవాడు. కొన్ని రోజుల తర్వాత బ్యాంకు మేనేజర్లమని ఫోన్లు చేసి, విదేశాల నుంచి వచ్చిన ఆ డబ్బు వారి ఖాతాలో జమ కావాలంటే 4 శాతం రెమిటెన్స్ ఛార్జీలు చెల్లించాలని చెప్పేవారు. వారి మాటలు నమ్మిన బాధితులు, నిందితులు చెప్పిన బ్యాంకు ఖాతాల్లోకి డబ్బులు జమ చేసేవారు. ఈ మోసాలపై ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ టోల్‌ఫ్రీ నంబర్ 1930కి మొత్తం 16 ఫిర్యాదులు అందాయి. ప్రధాన నిందితుడు కొండూరి రాజేశ్ జనవరిలో అరెస్ట్ కావడానికి ముందు గోవా, అండమాన్, ఉత్తర్‌ప్రదేశ్ మీదుగా నేపాల్‌కు పారిపోయాడు. అక్కడి నుంచే నేరాలకు పాల్పడ్డాడు. ఆ తర్వాత పశ్చిమబెంగాల్‌లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు, 15 రోజుల పాటు రెక్కీ నిర్వహించి అతడిని అరెస్ట్ చేశారు. రాజేశ్ అరెస్ట్ కావడంతో సాయి శ్రీనాథ్, సుమంత్ ఫోన్లు, సిమ్‌కార్డులు మార్చేసి పరారయ్యారు.



# స్వదేశీ ఉత్పత్తులను వాడండి

అనంతపురం, అక్టోబరు 30 ప్రభాతవార్త బ్యూరో: విదేశీ వస్తువుల వాడకాన్ని తగ్గించి స్వదేశీ ఉత్పత్తులను వాడడం అలవాటు చేసుకోవాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పిలుపునిచ్చారు. పివి కెకె ఇంజనీరింగ్ కళాశాలలో బిజెపి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఆత్మ నిర్బర్ భారత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మాధవ్‌కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కళాశాల చైర్మన్ కిషోర్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పుష్పగుచ్చం అందించి అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర నాయకులు చిరంజీవి రెడ్డి, వంశీ హాజరయ్యారు. పివి కెకె ఇంజనీరింగ్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ, విదేశీ వస్తువుల వాడకాన్ని తగ్గించి, స్థానికంగా మనం ఉత్పత్తి చేసే పంటలు, వస్తువులు వాటిని వాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శరత్‌కుమార్ రెడ్డి, వంశీధర్, అనంతపురం జిల్లా బిజెపి నాయకులు లలిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల పిపిపి విధానంపై హైకోర్టు వ్యాఖ్య దురదృష్టకరం

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

విజయవాడ, అక్టోబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: మెడికల్ కళాశాలల పిపిపి విధానంపై దాఖలైన పిల్ విచారణ సమయంలో హైకోర్టు చేసిన వ్యాఖ్య దురదృష్టకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. పిపిపి విధానంలోకి పది ప్రభుత్వ మెడికల్ కళాశాలలు తీసుకువచ్చే టెండర్ ప్రక్రియను ఆపాలని హైకోర్టులో పిల్ విచారణకు వచ్చిన సందర్భంగా ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో జోక్యం చేసుకోలేమని హైకోర్టు వ్యాఖ్యానించడం దురదృష్టకరమని తెలిపారు. ఇప్పటి వరకూ న్యాయస్థానాలు అనుసరిస్తున్న సహజ న్యాయ సూత్రాలకు హైకోర్టు వ్యాఖ్య విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు ప్రజా సంక్షేమానికి సమాజ శ్రేయస్సుకి విరుద్ధంగా ఉంటే జోక్యం చేసుకోకుండా కోర్టులు దూరంగా ఎలా ఉండగలవని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలోకి మార్చి ప్రైవేటుపరం చేయడం రాజ్యాంగానికి లోబడి ఉన్నదా లేదా అన్నది పరిశీలించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం ప్రాథమిక హక్కులకు భంగకరమని, ప్రభుత్వ నిర్ణయం సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తుందని వివరించారు. ఈ విషయంలో ఉన్నత న్యాయస్థానం జోక్యం చేసుకుని ప్రజాప్రయోజనాలను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆంధ్ర శబరిమలైలో ఘనంగా వెంకటేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్ఠ



**వేదమంత్రాలతో ప్రారంభమైన కోటి బిల్వార్చన..**

**18 రోజులు పాటు నిరంతరంగా పూజా కార్యక్రమాలు**

శంఖవరం, అక్టోబరు 30 ప్రభాతవార్త: తూర్పుగోదావరి జిల్లా శంఖవరం మండలం సిద్ధివారిపాలెం గ్రామంలో వెలసిన ఆంధ్ర శబరిమలై శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో కోటి బిల్వార్చన మహోత్సవం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి బిల్వార్చన మహోత్సవ కార్యక్రమం పురస్కరించుకుని గురువారం తెల్లవారుజామునే వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి గణపతి పూజ, ఏక వార అభిషేకం, హోమాలు, 18 మెట్లు పూజ, మహాభిషేకాలు, పుష్పార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగాయని, ఉదయం 8 గంటలకు శంఖవరం గ్రామానికి చెందిన గురుస్వాములు పర్వత సుభాష్, పర్వత చంటిబాబు చేతుల మీదుగా కోటి బిల్వార్చన కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని. మధ్యాహ్నం 12 గంటలకు జి కొత్తపల్లి గ్రామానికి చెందిన కోన బాబ్జి, శ్రీను, స్వాములు ఆధ్వర్యంలో వ్యవస్థాపక ధర్మకర్త శ్రీనివాసరావు చేతుల మీదుగా వేద పండితుల మంత్రోచారణ ల మధ్య 18 మెట్ల పూజలు ఘనంగా నిర్వహించారు. తొలి హారతి సమర్పించిన అనంతరం ఆలయ ప్రాంగణం "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో మార్మోగనుంది. సాయంత్రం నాలుగు గంటలకు ఆలయ ప్రాంగణంలోని కుసుమంచి సత్య శ్రీనివాసరావు కొండపై శంఖవరం గ్రామానికి చెందిన బోండా నాగేశ్వరావు కుటుంబ సభ్యులు సహకారంతో 7 అడుగుల ఎత్తు గల తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారి విగ్రహంను ఇదే వేదికపై హనుమంతుడు విగ్రహాల ప్రతిష్ఠాపనలు ఎంతో వైభవంగా నిర్వహించబడ్డాయి.. ఈ కార్యక్రమాల సందర్భంగా ఆలయ పరిసరాల్లో దీపాలంకరణలు, పుష్పాలతో ముస్తాబు, సంగీత భజన కార్యక్రమాలు, అన్నదాన ఏర్పాట్లు భక్తులను ఆహ్లాదపరచనున్నాయి. అనంతరం ఆలయ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# తెర



# హై వోల్టేజ్ డ్రామా ప్రేక్షకుల్ని సర్ ప్రైజ్ చేస్తుంది

## డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్




**నేషనల్ క్రష్** రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా నవంబర్ 7న హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.

ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా హైలైట్స్ తెలిపారు దర్శకుడు రాహుల్ రవీంద్రన్. నేను కాలేజ్ లో ఉన్నప్పుడు చూసిన ఒక ఇన్సిడెంట్ ఆధారంగా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా కథ రాశాను. అప్పట్లో వచ్చిన ఓ పాట కూడా నన్ను ఈ కథ రాసేందుకు ఇన్స్ పైర్ చేసింది. ఇలా టైమ్ ఉన్నప్పుడు కొన్ని స్క్రిప్ట్స్ చేసుకున్నాను. ఆహా వాళ్లు మాకొక ప్రాజెక్ట్ చేయండి అని అడిగారు. వారికి "ది గర్ల్ ఫ్రెండ్" కథ పంపాను. నేను, రశ్మిక, గీతా ఆర్ట్స్ కాంబినేషన్ లో ఒక సినిమా చేయాల్సి ఉండేది. "ది గర్ల్ ఫ్రెండ్" కథను అల్లు అరవింద్ గారు చదివి దీంట్లో సినిమాకు కావాల్సిన కంటెంట్ ఉంది. ఓటీటీకి వద్దు సినిమానే చేద్దామని అన్నారు. రశ్మిక, మా కాంబోలో ముందు అనుకున్న కథ పక్కనపెట్టి ఈ కథనే సినిమాగా మొదలుపెట్టాం.

రశ్మికకు స్క్రిప్ట్ పంపినప్పుడు చదివి చెప్తానంది. రెండు రోజుల్లోనే స్క్రిప్ట్ మొత్తం కంప్లీట్ గా చదివి కాల్ చేసింది.

ఈ మూవీ మనం వెంటనే చేస్తున్నాం, ఇలాంటి కథ ఆడియెన్స్ కు చెప్పాలి, ఒక అమ్మాయిగా నేను ఈ కథకు చాలా కనెక్ట్ అయ్యాను, బయట ఉన్న అమ్మాయిలు అందరికీ నేను ఇచ్చే బిగ్ హగ్ ఈ సినిమా అని చెప్పింది. నేను ఏ కథ రాసినా నా స్నేహితులు సమంత, వెన్నెల కిషోర్, అడివి శేష్, డైరెక్టర్ సుజీత్..ఇలా కొంతమందికి పంపిస్తుంటా. అలా "ది గర్ల్ ఫ్రెండ్" కథ కూడా పంపాను. సమంతను ఈ సినిమాలో హీరోయిన్‌గా అనుకున్నారనే వార్తలూ వచ్చాయి. సమంత ఈ స్క్రిప్ట్ చదివాక, నేను కాదు మరొక హీరోయిన్ అయితేనే ఈ మూవీకి బాగుంటారని సజెషన్ ఇచ్చింది. టీజర్, ట్రైలర్ లో ఆడియెన్స్ ను కావాలనే మిస్ డైరెక్ట్ చేశాం. మెయిన్ కంటెంట్ థియేటర్ లో చూస్తేనే ఎంజాయ్ చేస్తారు. మీకు ట్రైలర్ లో ఉన్న హై వోల్టేజ్ ఇంటెన్స్ డ్రామానే సెకండాఫ్ లో ఉంటుంది. ఈ డ్రామా సర్ ప్రైజ్ చేస్తుంది. ఒక జంట లైఫ్ లో ఇలా జరిగింది అనేది నాకు తెలిసిన పద్ధతిలో చూపించాను. అంతే కానీ ఎలాంటి సందేశాలు, నీతులు చెప్పలేదు. సినిమా చూసి ఆడియెన్స్ ఆలోచించుకుంటారనే నమ్మకం ఉంది. రశ్మిక యానిమల్ సినిమా రిలీజై వందల కోట్ల రూపాయల వసూళ్లు సాధిస్తున్నప్పుడు నాకు కొంచెం భయమేసింది. రశ్మికను ఇంత రియలిస్టిక్ గా చూపిస్తున్నాం, అక్కడేమో యానిమల్ ఆడియెన్స్ మీద మరో ఇంప్రెషన్ వేస్తోంది అని అనుకున్నా. రశ్మికకు నా సందేహం తెలిసి, ఈ కథకు మీరు నన్ను ఇలాగే స్క్రీన్ మీద ప్రెజెంట్ చేయాలి. రియలిస్టిగానే నా క్యారెక్టర్ కనిపించాలి అని సపోర్ట్ చేసింది. మనం వుమెన్ సెంట్రిక్ మూవీస్ అని పిలుస్తుంటాం కానీ ఆ ముద్ర పోయేందుకు ఇంకా చాలా టైమ్ పడుతుంది. ఈ కథలో హీరో హీరోయిన్ ఇద్దరి పాత్రలకు ఇంపార్టెన్స్ ఉంటుంది. హీరోయిన్ పాయింట్ ఆఫ్ వ్యూలో కథను చూపిస్తున్నాం.

"ది గర్ల్ ఫ్రెండ్" మూవీలోని విక్రమ్ క్యారెక్టర్ కోసం సెర్చ్ చేశాను. ఈ అబ్బాయి కాలేజ్ లో అడుగుపెట్టగానే చాలామంది అమ్మాయిలు ఇష్టపడతారు అనేలా కనిపించాలి అనుకున్నా. దసరా సినిమా ప్రమోషనల్ ఇంటర్వ్యూస్ లో దీక్షిత్ ను చూసి ఇతను విక్రమ్ క్యారెక్టర్ కు బాగుంటాడు అనిపించింది. మూవీలో హీరో హీరోయిన్స్ పీజీ స్టూడెంట్స్. ఒక లెక్చరర్ రోల్ ఉంది. ఆ క్యారెక్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా చేస్తే బాగుంటుంది అనిపించింది. ఆయనను అప్రోచ్ అయితే వద్దు, నన్ను స్క్రీన్ మీద చూడగానే ఆడియెన్స్ నవ్వుతారు అని రిజెక్ట్ చేశారు. చివరకు ఆ రోల్ నేనేచేయాల్సి వచ్చింది. అనూ ఇమ్మాన్యుయేల్ కూడా తన క్యారెక్టర్ కు పర్ఫెక్ట్ గా సెట్ అయ్యింది. హేషమ్ అబ్దుల్ వాహబ్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. ఆయన మ్యూజిక్ తో మూవీలోని ఫీల్ మరింత పెరిగింది. తనతో వర్క్ చేసిన ఎక్స్పీరియన్స్ బాగుంది. నా లైఫ్ లో నేను చూసినవి, చదివినవి, తెలుసుకున్న ఇన్సిడెంట్స్ నుంచి ఇన్స్ పైర్ అయి కథ రాస్తుంటాను. దర్శకుడిగా నాకొక తరహా, ఒక ముద్ర ఉండాలని ఎప్పుడూ కోరుకోలేదు. నేను కొన్ని మూవీస్ చేశాక అందులో నా తరహా విలువలు, నమ్మకాలు చూసి ఆడియెన్స్ కు రాహుల్ డైరెక్షన్ లో ఇలాంటి సెన్సిబిలిటీస్ ఉన్నాయి.



## ఇంకా వెయిటింగ్‌లోనే..

**ఉప్పెన** భామ కృతి శెట్టి తొలి సినిమాతో సెన్సేషనల్ హిట్ అందుకుని ఆ తర్వాత ఏమాత్రం ఇంపాక్ట్ చూపించలేకపోయింది. ఉప్పెన భామ కృతి శెట్టి తొలి సినిమాతో సెన్సేషనల్ హిట్ అందుకుని ఆ తర్వాత ఏమాత్రం ఇంపాక్ట్ చూపించలేకపోయింది. ఉప్పెన ఆతర్వాత శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు ఈ3 సినిమాలు అమ్మడికి మంచి బజ్ తీసుకు రాగా ఇక ఆ తర్వాత చేసిన ప్రతి సినిమా గ్రాఫ్ పడిపోయేలా చేసింది కానీ అమ్మడికి ఏమాత్రం వర్క్ అవుట్ అవ్వలేదు. చివరగా మనమే అంటూ శర్వానంద్‌తో ఒక అటెంప్ట్ చేసింది. అది కూడా ఆడియన్స్‌ని ఏమాత్రం ఇంప్రెస్ చేయలేకపోయింది. బేబమ్మగా పాపులారిటీ తెచ్చుకున్నా కూడా కృతికి అసలు ఛాన్స్ లు రావట్లేదు. ఆ సినిమా దరిదాపుల్లో కూడా ఎవరూ లేరుగా.. అమ్మడు తమిళ్ లో ప్రయత్నాలు.. ఐతే తెలుగులో ఎలాగు అవకాశాలు లేవని అమ్మడు తమిళ్ లో తన ప్రయత్నాలు మొదలు పెట్టింది. రవి మోహన్ తో జినీ సినిమా ఏడాది క్రితమే చేసినా అది ఇంకా రిలీజ్ కాలేదు. డిసెంబర్ లో ఆ సినిమా రిలీజ్ ఉండొచ్చని తెలుస్తుంది. మరోపక్క యూత్ స్టార్ ప్రదీప్ రంగనాథన్ తో ఎల్.ఐ.కె అంటూ మరో సినిమా చేసింది కృతి శెట్టి. ఆ సినిమా అసలైతే ఈ దీవాళికి రిలీజ్ అవ్వాల్సింది కానీ డ్యూడ్ రిలీజ్ ఉండటం వల్ల ప్రదీప్ ఎల్.ఐ.కె వాయిదా పడింది.ప్రదీప్ డ్యూడ్ కూడా సూపర్ హిట్ అయ్యింది కాబట్టి కృతి శెట్టి ఎల్.ఐ.కె మీద తన హోప్స్ అన్ని పెట్టుకుంది. అంతేకాదు ప్రదీప్ సినిమాలు తెలుగులోకూడామంచి బజ్ ఏర్పరచుకుంటున్నాయి. గ్లామర్ తో బుట్టలో పడేయాలనే ప్లాన్.. ఈమధ్య సోషల్ మీడియా ఫోటో షూట్స్ లో కూడా తన స్కిన్ షోతో ఎట్రాక్ చేస్తుంది. ఫోటో షూట్స్ వల్ల ఛాన్స్ లు వస్తాయా అన్నది కన్ఫర్మ్ గా చెప్పడం కష్టం కానీ ఆడియన్స్ కి తన గ్లామర్ తో బుట్టలో పడేయాలనే ప్లాన్ మాత్రం చాలా మంది హీరోయిన్స్ కి బాగానే వర్క్ అవుట్ అయ్యింది. ఎల్.ఐ.కె, జినీ రెండు సినిమాలు కూడా డిసెంబర్ లోనే రిలీజ్ టార్గెట్ పెట్టుకున్నాయి. ఈ రెండు సినిమాలు సక్సెస్ ఐతే కోలీవుడ్ లో అయినా బిజీ అవ్వాలని చూస్తుంది కృతి శెట్టి. ఐతే పాన్ ఇండియా సినిమాలు చేస్తున్న టాలీవుడ్ మీదే కృతి ఫస్ట్ ఫోకస్ చేస్తుందని తెలుస్తుంది. ఐతే ఉప్పెన హిట్ తర్వాత వచ్చిన ప్రతి ఛాన్స్ ని కాదనకుండా చేసిన అమ్మడు ఆ టైం లోనే కాస్త ఆచి తూచి స్టోరీస్ ఎంపిక చేసుకుని ఉంటే ఇప్పుడు ఇలాంటి పరిస్థితి వచ్చేద్ దర్శకుడు ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన సెన్సేషనల్ హిట్ హనుమాన్ తర్వాత తన సినిమా టిక్‌యూనివర్స్ ని ఆ సినిమా తోనే అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే.

# 130 యేళ్ల వేడుకలో రష్మిక షో ..

**రశ్మిక మందన్న** ఫ్యాషన్ ఐకాన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఫ్యాషన్ షోలకు, కొత్త ఫ్యాషన్ కార్యక్రమాలకు హాజరు అవుతూ రష్మిక కనిపిస్తూ ఉంటుంది. నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఫ్యాషన్ ఐకాన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఫ్యాషన్ షోలకు, కొత్త ఫ్యాషన్ కార్యక్రమాలకు హాజరు అవుతూ రష్మిక కనిపిస్తూ ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు స్వరోవ్స్కీ కార్యక్రమంలో పాల్గొంది. లాస్ ఏంజిల్స్‌లో స్వరోవ్స్కీ నిర్వహించిన మాస్టర్స్ ఆఫ్ లైఫ్ లో రష్మిక మెరిసింది. 130 ఏళ్ల అసాధారణ డిజైనర్ మోడల్స్‌ను ఈ కార్యక్రమంలో సదరు సంస్థ ప్రదర్శించింది. ఎంతో మంది సినీ ప్రముఖులు, మోడల్స్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో మన నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన ఆకర్షణగా నిలిచింది. రష్మిక ధరించిన ఔట్ ఫిట్, ఆమె ధరించిన ఆభరణాలు ఆకట్టుకున్నాయి. మోడల్‌గా రష్మిక మరోసారి ఆకట్టుకుంది అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తూ సోషల్ మీడియా ద్వారా ఈ ఫోటోలను షేర్ చేస్తూ వస్తున్నారు. రష్మిక మందన్న బ్లాక్ అండ్ వైట్ ఔట్ ఫిట్... బ్లాక్ అండ్ వైట్ ఔట్ ఫిట్ ధరించిన రష్మిక మందన్న దానికి తగ్గట్లుగా నెక్ డైమండ్ చౌకర్ ను ధరించడం ద్వారా మరింత అందంగా కనిపిస్తుంది. ఆమె మేకోవర్ సైతం సింపుల్ అండ్ స్వీట్‌గా ఉండటంతో ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. సాధారణంగానే రష్మిక మందన్న అందమైన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. ఈసారి అంతకు మించి అన్నట్లుగా అందమైన ఫోటోలతో అలరిస్తుంది. ఆకట్టుకునే అందంతో పాటు, రష్మిక మందన్న ట్రెండీ లుక్ మెప్పించే విధంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత అందంగా ఉండటం వల్లే పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా రష్మిక వెలుగు వెలుగుతోంది అంటూ సినీ విశ్లేషకులు సైతం సోషల్ మీడియా ద్వారా స్పందిస్తున్నారు. రష్మిక సినిమాలతో ఎంతో బిజీగా ఉన్నా ఇలాంటి కార్యక్రమాలకు హాజరు కావడం ద్వారా ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తుంది. ఆ సినిమా దరిదాపుల్లో కూడా ఎవరూ లేరుగా.. ఛావా సినిమాతో బ్లాక్ బస్టర్ విజయం... ఇక రష్మిక మందన్న సినిమాల విషయానికి వస్తే ఈ ఏడాది ఇప్పటికే ఛావా, సికిందర్, కుబేరా, థామా సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఛావా సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమాలోని రష్మిక మందన్న పాత్రకు మంచి మార్కులు దక్కాయి. బాలీవుడ్‌లోనూ ఈమె క్రేజ్ మరింతగా పెరిగే విధంగా ఛావా సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. వరుస విజయాలతో ఏకంగా బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్‌కు జోడీగా నటించే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని అంతా భావించారు. కానీ ఆ సినిమా డిజాస్టర్‌గా నిలిచింది. అయినా కూడా బాలీవుడ్‌లో రష్మిక మందన్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. సోషల్ మీడియాలోనూ ఆమెకు ఉన్న ఫాలోయింగ్ గురించి, ఆమె స్టార్‌డం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ది గర్ల్ ఫ్రెండ్ సినిమాతో రష్మిక... ఇటీవల రష్మిక థామా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హిందీలో రూపొందిన థామా సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను భయపెట్టలేక పోయింది. అయితే రష్మిక పాత్రకు, ఆమె నటకు మంచి మార్కులు దక్కాయి. హర్రర్ సినిమాల్లోనూ రష్మిక నటించగలదు అని థామా సినిమా నిరూపించింది. ఇక మరో లేడీ ఓరియంటెడ్ మూవీ ది గర్ల్ ఫ్రెండ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రష్మిక మందన్న రెడీగా ఉంది. ఇదే ఏడాదిలో ఆ సినిమా కూడా రాబోతుంది. వచ్చే నెలలో విడుదల కాబోతున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ట్రైలర్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ట్రైలర్‌కి పాజిటివ్ రెస్పాన్స్ దక్కడంతో పాటు, మంచి పాత్రలో రష్మిక కనిపించబోతుంది అనే నమ్మకం, విశ్వాసం కలిగించింది.

# 'అరుంధతి' రీమేక్ కోసం

## తెలుగు హీరోయిన్ ఫైనల్ అయ్యిందా?

**ఇండియన్** సినిమా దగ్గర హారర్ థ్రిల్లర్




సినిమాలు ఒకింత తక్కువే. కామెడీ కలిపేసి ఇప్పుడు వస్తున్నాయి కానీ ప్రాపర్ హారర్ సినిమాల లిస్ట్ లో మాత్రం తక్కువే కనిపిస్తాయి. అలాంటి తక్కువ సినిమాల్లో కూడా డెఫినెట్‌గా ఉండే సినిమా అందులో మన తెలుగు సినిమా.అరుంధతి" కూడా ఒకటి. మరి ఈ సినిమాకి రీమేక్ కోసం తెలుగు బ్యూటీ శ్రీలీల లాక్ అయినట్టు వచ్చిన టాక్ వైరల్ అవుతుంది.అదేంటి ఆల్రెడీ తెలుగు సినిమా మళ్లీ తెలుగు హీరోయిన్ తో రీమేక్ అను కుంటున్నారా? ఇది తెలుగు లో కాదు హిందీలో సినిమాకి అట. హిందీలో ఎప్పుడు నుంచో పలువురు స్టార్ హీరోయిన్స్ తో అరుంధతి రీమేక్ కి ప్లాన్స్ జరిగాయి. కాని అది ఫైనల్ గా శ్రీలీల వరకు వచ్చింది అంటూ కొత్త రూమర్స్ మొదలయ్యాయి. మరి ఇందులో ఎంతవరకూ నిజం ఉంది అనేది కాలమే నిర్ణయించాలి.

# నవంబర్ 21న ముందుకు రానున్న 'అగ్లీ'

**నందు,** అవిక గోర్ జంటగా నవంబర్ 21వ తేదిన ప్రేక్షకుల ముందుకు రానున్న రొమాంటిక్ థ్రిల్లర్ 'అగ్లీ స్టోరీ'నందు, అవికా గోర్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'అగ్లీ స్టోరీ'. రియా జియా ప్రొడక్షన్స్ పతాకం మీద సిహెచ్ సుభాషిణి, కొండా లక్ష్మణ్ ఈ చిత్రాన్ని నిర్మించగా ప్రణవ స్వరూప్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి శ్రీసాయికుమార్ దారా సినిమాటోగ్రఫీ చేయగా శ్రవణ్ భరద్వాజ్ సంగీతాన్ని అందించారు. శ్రీకాంత్ పట్నాయక్, మిథున్ సోమ ఎడిటింగ్ చేశారు. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదలైన టైటిల్ గ్లింప్స్, టీజర్, పాటలకు మంచి స్పందన లభించింది. కాగా ఈ చిత్రం నవంబర్ 21వ తేదిన ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్ర బృందం తెలిపారు. రొమాంటిక్ థ్రిల్లర్ జోనర్ లో రానున్న ఈ చిత్రం కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.నటీనటులు : నందు, అవికాగోర్, రవితేజ మహాదాస్యం, శివాజీ రాజా, ప్రజ్వ నయన్

బ్యానర్ : రియా జియా ప్రొడక్షన్స్

ప్రొడ్యుసర్ : సుభాషిని, కొండా లక్ష్మణ్

కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: ప్రణవ స్వరూప్

సహ నిర్మాతలు : రాజ్ నాగ్, అశ్విని శ్రీకృష్ణ

కెమెరా: శ్రీసాయికుమార్ దారా

, ఎడిటింగ్ : శ్రీకాంత్ పట్నాయక్

: సంగీతం: శ్రవణ్ భరద్వాజ్

ఆర్ట్ డైరెక్టర్ : విఠల్ కోసనం,



పి ఆర్ ఓ: మధు వి ఆర్. డిజిటల్ మీడియా : డిజిటల్ దుకాణం.

# రాకింగ్‌స్టార్ యుష్ హీరోగా 'టాక్సిక్'



**మార్చి 19,** 2026లో రాకింగ్ స్టార్ యష్ భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' రిలీజ్.. రూమర్స్‌కి చెక్ పెట్టిన మేకర్స్ రాకింగ్ స్టార్ యశ్ హీరో గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న చిత్రం టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ, యశ్ సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఇప్పటికే టాక్సిక్ మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాని హాలీవుడ్ స్థాయికి ధీటుగా తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ సినిమా రిలీజ్ వాయిదా పడనుందంటూ పుకార్లు వచ్చిన నేపథ్యంలో ఫిల్మ్ క్రిటిక్ తరరణ్ ఆదర్శ్ నిర్మాతలను సంప్రదించి విడుదల తేదీపై క్లారిటీ తీసుకున్నారు.'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' సినిమా రిలీజ్ డేట్‌పై వచ్చిన రూమర్స్‌కి చెక్ పెట్టారు. సినిమా రిలీజ్ డేట్‌లో ఎలాంటి మార్పు లేదని నిర్మాతలు ప్రకటించినట్లే మార్చి 19, 2026కే విడుదలవుతుందని ప్రకటించారు. ఏప్రిల్ నెల నుంచి పోస్ట్ ప్రొడక్షన్‌లో భాగంగా విఎఫ్ఎక్స్ పనులు ప్రారంభమయ్యాయి. మరో వైపు యష్ ముంబైలో రామాయణ సినిమా షూటింగ్‌ను స్టార్ట్ చేశారు. టాక్సిక్ సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ వర్క్ ఏడాది జనవరి నుంచి ప్రారంభమవుతుందని తెలియ జేశారు.ఇంకా 140 రోజులు మాత్రమే ఉన్నాయని తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. టాక్సిక్ మూవీ మార్చి 19, 2026లో విడుదలవుతుందని పేర్కొంది. మెయిన్ ఫెస్టివల్స్ సీజన్ సందర్భంగా 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' రిలీజ్ కానుంది. గుడి పద్వా, ఉగాది సహా ప్రాంతీయ నూతన సంవత్సర వేడుకలు ఒకేసారి వస్తున్నాయి.

వీటితో పాటు ఈద్ పండుగ ఉండటం వల్ల ఈ రోజుల్లో బాక్సాఫీస్ దగ్గర సినిమా భారీ ప్రభావం చూపనుంది. కెజియఫ్ వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ తర్వాత యష్ నటిస్తోన్న సినిమా'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్'. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమా ఇంగ్లీష్, కన్నడలో తెరకెక్కుతోంది.దీన్ని హిందీ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు.రీజువి ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై వెంకట్ కె. నారాయణ, యష్ సంయుక్తంగా నిర్మిస్తోన్న 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్‌అప్స్', దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా ఒకేసారి విడుదలవుతూ ఈ పండుగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చేందుకు సిద్ధమవుతోంది .

# 'మహా కాళి' ఫస్ట్‌లుక్



**ఇలా** ఆ యూని వర్స్ లో భాగంగా తెరకెక్కిస్తున్న లేడీ ఓరియెంటెడ్ సూపర్ హీరో చిత్రమే "మహా కాళి".దర్శకురాలుపూజాకొల్లూరు తెరకెక్కిస్తున్న ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ ఇంకా మహా కాళీగా ఎవరు కనిపిస్తారు అనేది రివీల్ చేసారు. ఒక ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో కన్నడ నటి రీసెంట్‌గా కింగ్డమ్‌లో కనిపించిన నటి భూమి శెట్టి నటిస్తున్నట్టు రివీల్ చేశారు.దీనితో ఈ సాలిడ్ అప్డేట్ సోషల్ మీడియాని టేకోవర్ చేసింది. ఇక ఈ సినిమా పనులు శరవేగంగా కొనసాగుతుండగా త్వరలోనే మరిన్ని డీటెయిల్స్ బయటకి రానున్నాయి.

# నవంబర్ 1, 2 తేదీల్లో సినిమాటికా ఎక్స్‌పో

## పి.జి. విందా, మేనేజింగ్ డైరెక్టర్

**సినిమా** అనేది ఒక కల. ఆ కలను సాకారం చేసేది సాంకేతికత, సృజనాత్మకత, మరియు కొత్త ఆవిష్కరణలు. అదే దిశలో సినిమాటికా ఎక్స్పో 2025 సినిమా భవిష్యత్తుకి వేదికగా ముందుకు సాగుతోంది. హైదరాబాద్ హైటెక్ సిటీలోని నవోటెల్ బీ।దిదిలో నవంబర్ 1-2 తేదీలలో జరిగే ఈ సినిమాటికా ఎక్స్పో 2025" ద్వారా ప్రపంచ సినిమా దిశగా మన అడుగులు వేస్తున్నాం. తెలుగు సినీ పరిశ్రమకు గర్వకారణమైన ఈ ఎక్స్పోను నేను, వ సినిక క్రియేటర్స్ కౌన్సిల్‌ఖి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వ మద్దతుతో, ।..సహకారంతో నిర్వహిస్తున్నాము. ఈ 3వ ఎడిషన్‌లో ఫుజిఫిల్మ్ వంటి ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్లు పాల్గొంటున్నాయి. సినిమాటోగ్రఫీ, ..., వర్చువల్ ప్రొడక్షన్, తి। ఫిల్మ్‌మేకింగ్ వంటి ఆధునిక సాంకేతికతలపై మాస్టర్ క్లాసులు, వర్క్‌షాప్‌లు నెట్‌వర్కింగ్ సెషన్లు జరగనున్నాయి. ఈ సంవత్సరం మా థీమ్ ....." ఇది కేవలం నినాదం కాదు, భారతీయ సినిమాను గ్లోబల్ వేదికపై నిలబెట్టే మా దృక్పథం. 2023లో ఇండియాలో తొలిసారి ఫిల్మ్‌టెక్ ఎక్స్పోగా చిసినిమాటికా" గుర్తింపు పొందింది. 2024లో వర్చువల్



ప్రొడక్షన్ మరియు ఏఐ టెక్నాలజీని పరిచయం చేసి కొత్త దిశలో అడుగేసింది. 2025లో మన గౌరవనీయ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు'హాలీవుడ్ టు హైదరాబాద్" కాన్సెప్ట్‌తో భారతీయ సినిమాను అంతర్జాతీయ స్థాయిలోకి తీసుకెళ్లే కొత్త మైలురాయిగా ఈ ఎడిషన్ నిలుస్తుంది. సినిమా, టెక్నాలజీ, ఆర్ట్, మరియు కల్చర్‌లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భారత సినిమా పరిశ్రమలో సాంకేతిక విప్లవానికి మార్గదర్శకంగా నిలవడం మా లక్ష్యం...."

ఈ నినాదం కేవలం మాట కాదు, మన దిశను నిర్వచించే దారి. ఇది ఒక ఎక్స్పో కాదు. ఇది మన సినిమా భవిష్యత్తు కోసం మన సమిష్టి కృషి అవసరం. హైదరాబాద్ నుంచి హాలీవుడ్ దాకా, మన సృజనాత్మకతకు గ్లోబల్ వేదికగా నిలిచే ఈ ప్రయాణంలో ప్రతి సినీ ప్రొఫెషనల్, ప్రతి టెక్నీషియన్ భాగస్వామి కావాలి.

యవ్వనంలోకి వచ్చాక అబ్బాయిలకి స్వేచ్ఛ దొరుకుతుంది. అమ్మాయిలకి మాత్రం ఆంక్షలు మొదలవుతాయి. స్కూలు, కాలేజీ, ఆఫీసు... వేధింపులు లేని ప్రదేశాలే లేవు మరి. కాబట్టే 'జాగ్రత్త' పేరుతో ఈ కట్టడి. దీంతో చేస్తే స్వేచ్ఛని ఇష్టపడుతున్నారు ఆడవాళ్లు. అదే ప్రమాదం ఎదురైనప్పుడునే ధైర్యం ఉంటే? వాళ్లూ రాణిస్తారుగా ఇదే ఆలోచించారు. ఇషితా శర్మ.



# ఆత్మరక్షణ కోసం 'ముక్క మార్'

దాని ఫలితమే 'ముక్క మార్'. అత్యాచారానికి గురైన ఓ అమ్మాయి మీద డాక్యుమెంటరీ చూశారట ఇషిత. ఆదామె మీద తీవ్ర ప్రభావం చూపింది. దీనికితోడు రక్షణ భయంతో చదువు, ఉద్యోగం మానేస్తున్నవారి కథలు మరింత బాధించాయి. దీనికి పరిష్కారమేంటి అన్న ఆలోచనలో పడ్డారామె. తనది ముంబయి. ఇషిత కథక్ డ్యాన్సర్, నటి. ఓరోజు పని ముగించుకునేసరికి ఆలస్యమైంది. ఒక్కరే కార్లో వస్తోంటే కొందరు ఆకతాయిలు వెంబడించారట. తనకి మార్షల్ ఆర్ట్స్ తెలుసు.



చేతికి పని చెప్పేసరికి పారిపోయారట. అప్పుడే ప్రతి అమ్మాయికీ తనని తాను రక్షించుకునే సామర్థ్యం ఉంటే ఎక్కడా వెనకడుగు వేయాల్సిన అవసరం ఉండదు కదా అన్న ఆలోచన తట్టిందామెకు. కొంతమంది పిల్లలకు స్వయంగా ఆత్మరక్షణ విద్య నేర్పడం మొదలుపెట్టారు. నలుగురితో మొదలు పెడితే సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. దీనితో 2018లో 'ముక్కా మార్ పేరుతో ఎన్జీఓ ప్రారంభించారు. పాఠశాలలను సంప్రదించి అమ్మాయిలకు ఉచితంగా కుంగ్ఫూ, కరాటే, కలరియపట్టు వంటివాటితోపాటు ఆపద ఎదురైనా, బంధీ అయినా తప్పించుకునే విధానాలను నేర్పిస్తున్నారు.

**'ఆత్మక్షణ విద్యే కాదు...** గుడ్, బ్యాడ్ టచ్, పిల్లల హక్కులు వంటివాటిపై వేధింపులు ఎదురైనప్పుడు ముందుకొచ్చి ప్రశ్నించడం, సంబంధిత సంస్థల నుంచి తీసుకోవడం వంటివీ నేర్పిస్తున్నాం' అంటారు ఇషిత. పిల్లల్ని మార్షల్ ఆర్ట్స్ ప్రోత్సహిస్తున్నారామె. అలా రాష్ట్ర, జాతీయస్థాయుల్లో పోటీపడి పతకాలు చాలామందే. పెరుగుతున్న విద్యార్థులకు తగ్గట్టుగా శిక్షకులనీ తయారు చేస్తున్నా గుర్తింపుగా ఎన్నో అవార్డులు అందుకున్నారు. ఎవరో వచ్చి రక్షిస్తారని చూడకూడదు. అవసరమైతే పిడికిలి బిగించి తనకోసం తను పోరాడాలి. ఆ 'ముక్క మార్' అని మా సంస్థకి పేరు పెట్టా. ప్రస్తుతం ముంబయి, ఢిల్లీకి దేశవ్యాప్తం చేయాలని కోరిక అంటున్నారీమె.

# జాతీయస్థాయి హ్యాకథాన్‌లో పురస్కారం

పాఠశాల రోజుల్లోనే పర్యావరణ పరిరక్షణ దిశగా అడుగులు వేశారామె. ఆపై వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణల నివారణకు నడుం బిగించారు. తాజాగా ఈ అంశంపై జాతీయ స్థాయి హ్యాకథాన్‌లో పాల్గొని పురస్కారాన్ని అందుకున్నారు ఫాతిమా ఫరీహా.

మాది హైదరాబాద్. పదో తరగతి నుంచే పర్యావరణంపట్ల ఆసక్తి కలిగింది. ఫ్రైడేస్ ఫర్ ఫ్యూచర్', నేచర్ లవర్స్ ఆఫ్ హైదరాబాద్ సంస్థల్లో వాలంటీర్గా పనిచేశా. డిగ్రీకి వెళ్లాక బర్డ్స్ క్లబ్‌లో చేరడం, జువాలజీ ప్రొఫెసర్ ఇచ్చిన ప్రోత్సాహంతో ఆసక్తి మరింత పెరిగింది. డిగ్రీ పూర్తయ్యాక మొత్తం సమయాన్ని వన్యప్రాణి సంరక్షణకు కేటాయించాలనుకున్నా. అదే నన్ను 'హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ వైపు నడిపించింది. పెద్దపులులు, చిరుతల సంరక్షణకే పరిమితం కాకుండా వాటి దీర్ఘకాల మనుగడకు పర్యావరణాన్ని సంరక్షించాలనే లక్ష్యం పెట్టుకున్నా. ఈ అంశం పైన హైదరాబాద్‌లో పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నా. పోచారం అభయారణ్యం, కామారెడ్డి ప్రాంతాల్లో గత పదేళ్లలో 18 చిరుతలు చనిపోవడం తీవ్ర ఆవేదన కలిగించింది. ఆ ప్రాంతాలకు వెళ్లి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. చిరుతలు కనిపించినప్పుడు కనిపించిన తీరుని ప్రజల్ని అడిగి తెలుసుకున్నాం. భయాందోళనలవల్లే సమస్యలు ఎదురవుతున్నాయి. చిరుతలు ఏ పరిస్థితుల్లో జనావాసాల్లోకి వస్తున్నాయి, అలాంటప్పుడు ఏం చేయాలన్నదానిపైన ప్రజలకు అవగాహన కల్పిస్తాం. లేని మనుషులు, వన్యప్రాణుల మధ్య సంఘర్షణను నివారిస్తాం. మొదట్లో కుటుంబ సభ్యులనుంచి నేను చేస్తున్న కార్యక్రమాలకు మద్దతు రాలేదు. రిస్క్‌తో కూడుకున్నదని, మెడిసిన్ చదివే అవకాశాల్ని కోల్పోతానని ఆందోళన చెందారు. అయినా నా పట్టుదలను చూసి తర్వాత అంగీకరించారు. పెద్దక్క నుంచి సహకారం అందులోంది. మహిళగా ఇవన్నీ చేస్తుననందుకు ఎంతో గర్వంగా ఉంటుంది.






శత్రువులుగా చూడకుండా.. కేంద్ర పర్యావరణ శాఖ, వైల్డ్‌లైఫ్ ఇన్ డిగ్రీ ఆఫ్ ఇండియా... డెహ్రాడూన్‌లో 'హ్యూమన్‌వైల్డ్‌లైఫ్ కాన్ఫ్లిక్ట్ ఎగ్జిస్టెన్స్' అంశంపై నిర్వహించిన జాతీయస్థాయి హ్యాకథాన్‌లో పాల్గొని దీనికో పరిష్కారం ప్రణాళిక సూచించాను. అందుకుగానూ కేంద్ర మంత్రి భూపేంద్రయాదవ్ చేతుల మీదుగా పురస్కారం దక్కింది. మనుషులుచిరుతల మధ్య ఘర్షణల్ని తగ్గించడానికి... గ్రామాల్లో ఎవరైనా చిరుతను చూస్తే తక్షణమే వివరాలను పంచుకునేలా ఆప్ని తెస్తాం. శాటిలైట్ డేటాతో అనుసంధానించి... ఏఐ ఆధారిత ముందస్తు హెచ్చరిక వ్యవస్థను రూపొందించబోతున్నాం. చిరుతలను శత్రువులుగా చూడకుండా మిత్రులుగా, పొలాల రక్షకులుగా చూసేలా ప్రజలకు అవగాహన కల్పిస్తాం.

# 7 నెలల గర్భిణి సత్తా !

7 నెలల గర్భిణి వెయిట్ లిఫ్టింగ్లో ఢిల్లీ లేడీ కానిస్టేబుల్ సత్తా చూపారు. 145 కేజీలు బరువుతో కాంస్యం సంకల్ప బలానికి పట్టుదల, కఠోర శ్రమ తోడైతే సాధించలేనిదేదీ ఉండదు. ఈ విషయాన్ని ఓ మహిళా పోలీస్ కానిస్టేబుల్ నిరూపించారు. ఢిల్లీకి చెందిన సోనికా యాదవ్ ఏడు నెలల నిండు గర్భిణి .





జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని కాంస్య పతకం సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఏపీలో జరిగిన పోలీస్ పోటీల్లో ఢిల్లీకి చెందిన సోనికా యాదవ్ ఈ అరుదైన ఘనతను అందుకున్నారు.


ఢిల్లీ పోలీస్ విభాగంలో కానిస్టేబుల్గా పనిచేస్తున్న సోనికా యాదవ్ వెయిట్ లిఫ్టింగ్ అంటే ఎంతో ఇష్టం.గతంలో అనేక పోటీల్లో పాల్గొని పతకాలు కూడా సాధించారు. పెళ్లయ్యాక కూడా తన సాధనను ఆపలేదు. ఈ ఏడాది ఏప్రిల్‌లో గర్భం దాల్చినప్పటికీ, వైద్యుల పర్యవేక్షణలో తన శిక్షణను కొనసాగించారు. ఇటీవల ఏపీలో జరిగిన ఆల్ ఇండియా పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ 2025-2026 పోటీల్లో ఆమె పాల్గొన్నారు.ఏడు నెలల గర్భంతో పోటీలకు హాజరైన సోనికాను చూసి అక్కడున్న వారంతా ఆశ్చర్యపోయారు. ఆమె కేవలం సాధారణ విభాగంలోపాల్గొంటారని భావించారు. కానీ, ఆమె ఎంపికలోనే ఎంతో వైవిధ్యం కనపడింది. విభిన్న ఆలోచనలతో ముందుకు సాగారు. విజయం సొంతం చేసుకున్నారు. 145 కేజీల డెడ్ లిఫ్ట్, 125 కేజీల స్క్వాట్స్, 80 కేజీల బెంచ్ ప్రెస్ వంటి కఠినమైన విభాగాల్లో పాల్గొన్నారు. అత్యంత పట్టుదలతో పోటీపడి 145 కేజీల డెడ్ లిఫ్ట్ విభాగంలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుని చరిత్ర సృష్టించారు.

# బుగాడీ సొగసు మురిపెం !

ఫ్యాషన్ ఫ్యాషన్









భారతీయ సంస్కృతినీ, స్త్రీత్వాన్నీ ప్రతిబింబించడంలో ఆభరణాలది ఎప్పుడూ ప్రత్యేక స్థానం. ముఖ్యంగా పెళ్లిళ్లు, పండుగల సమయాల్లో మగువకి నిండుదనం తెస్తాయి. మనమూ అందంగా కనిపించడం సహజమే దుస్తులు ఏంచుకునే నగల్లో బుగాడీనీ చేర్చండి. కళంతా మీ దగ్గరే ఉంటుంది. కాలం మారినా... హవా తగ్గని నగల్లో ఇది ఒకటి. చెవిపై భాగంలో ధరించే దీన్ని ప్రాంతాన్ని బట్టి బుగుడీ, బుగాడీ, కొప్పు అని రకరకాలుగా పిలుస్తారు. ముఖ్యంగా మహారాష్ట్రలో తల్లి నుంచి కూతుళ్లకు అందే ఆచారంగా, వధువులు తప్పనిసరిగా పెట్టుకునే ఆభరణంగా ప్రసిద్ధి పొందింది. అక్కడే కాదు... తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ మహిళలు దీన్ని ధరిస్తారు. ప్రముఖ చిత్రకారుడు రాజారవి వర్మ చిత్రాల్లోనూ ఈ బుగాడీకి స్థానం ఉంది. సెలబ్రిటీల సంగతి సరేసరి. ఒకప్పుడివి గుండ్రంగా లేదా ముత్యాలతో రూపొందించిన పూల ఆకృతుల్లో కనిపించేవి. ప్రస్తుతం ఆధునికతను కలబోసుకుని బంగారం, వెండి వంటి లోహాలకు వజ్రాలు, పచ్చలు, రూబీలు, రాళ్లు... వంటివాట్ చేర్చుకుని సరికొత్తగా కనువిందు చేస్తున్నాయి. ఈ బుగాడీలను ఇయర్ రింగ్స్ తోనూ మ్యాచింగ్ చేసుకోవచ్చు. పట్టు పరికిణీ, చీర... ఏది కట్టినా జతగా వీటిని ఏంచుకుంటే సరి. మెరిసిపోవడం ఖాయం.






















# వెజిటబుల్ నగ్గెట్స్



కావలసినపదార్థాలు : తురిమిన క్యారెట్, క్యాబేజీ, బీన్స్, క్యాప్సికం: ఒక టేబుల్ స్పూన్ చొప్పున, ఉడికించిన ఆలుగడ్డ: ఒకటి, ఉడికించిన స్వీట్‌కార్న్, పచ్చిబఠాణీ: టేబుల్ స్పూన్ చొప్పున, పనీర్ తురుము: రెండు టేబుల్ స్పూన్లు, అల్లం వెల్లుల్లి పేస్ట్: అర టీస్పూన్, మిరియాల పొడి, చిల్లీఫ్లేక్స్, ఆరిగానో, చాట్ మసాలా: అర టీస్పూన్ చొప్పున, ఉప్పు: తగినంత, బ్రెడ్‌క్రంబ్స్: ఒక కప్పు, కార్న్‌ఫ్లోర్, మైదా: రెండు టేబుల్ స్పూన్ల చొప్పున, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం:** ఒక గిన్నెలో క్యారెట్, క్యాబేజీ, బీన్స్, క్యాప్సికం తురుము, మెదిపిన ఆలూ, స్వీట్‌కార్న్, బఠాణీ, పనీర్, అల్లం వెల్లుల్లి పేస్ట్, మిరియాల పొడి, చిల్లీఫ్లేక్స్, ఆరిగానో, చాట్ మసాలా, ఉప్పు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో అర కప్పు బ్రెడ్‌క్రంబ్స్ కూడా వేసి ముద్దలా కలిపి పక్కనపెట్టాలి. ఒక గిన్నెలో కార్న్‌ఫ్లోర్, మైదా, కొద్దిగా ఉప్పు వేసి.. నీళ్లుపోసి జారుగా కలపాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడిచెయ్యాలి. ముందుగా కలిపిన మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని బుల్లెట్స్‌లా చేసుకుని ముందు మైదా మిశ్రమంలో, ఆ తర్వాత బ్రెడ్‌క్రంబ్స్‌లో దొర్లించాలి. ఇలా చేసి పెట్టుకున్న వాటిని వేడి నూనెలో దోరగా కాల్చుకుంటే నగ్గెట్స్ సిద్ధం.



ప్రశ్న : మా అమ్మాయి సరిగా అన్నం తినదు. బక్కచిక్కి చాలా బలహీనంగా ఉంది. నిత్యం నీరసం, నిస్సత్తువ తల నొప్పితో బాధ పడుతున్నది. ఒక అంతస్తు మెట్లు ఎక్కడానికి కూడా కష్టపుతోంది. రెండు మూడు నెలలకు ఒక సారి బహిష్టు అవుతోంది. ఎత్తు 5 అడుగులు, బరువు 32 కిలోలు ఉంది. ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నది. చదువులో కూడా బాగా వెనక బడుతున్నది. చదువు పట్ల ఏకాగ్రత చూపలేక పోతున్నది. చదివింది గుర్తు ఉండటం లేదంటోంది. తన లోపాలను ఎత్తి చూపితే ఏడుస్తోంది. వయసులో ఉన్న ఆడ బిడ్డ ఇలా ఉంటే చూసి బాధ కలుగుతోంది. ఎనిమిదవ తరగతి వరకు బాగానే తినేది. రాను రాను తగ్గించి వేసింది.ఆమె సమస్యకు సరైన పరిష్కార మార్గం చూపండి.


\- ఒక సోదరి, గుంటూరు

**జవాబు:** అమ్మా మీ అమ్మాయి అనోరెక్సియా నర్వోసా అన్న మానసిక

# తినక పోవడం కూడా ఒక రుగ్మతే!

వ్యథ

సమస్యతో బాధ పడుతున్నది. అంటే ఆహారం సరిగా తినకపోవడం, చాలా తక్కువ తినడం లాంటి సమస్య. ఆమె అందం మీద ఆకాంక్షతో సన్నగా ఉండాలన్న భావనతో ఇలా మారిపోయి ఉండవచ్చు. లేదా ఆమెపై పరిసరాలు సోషియల్ మీడియా ప్రభావం ఉండవచ్చు. ఇలా ఆహారపు అలవాట్లలో తలెత్తే అతి మార్పులను ఈటింగ్ డిజార్డర్స్ (ఆహార రుగ్మతలు) అంటారు. కొందరు తక్కువగా, మరి కొందరు ఎక్కువగా తింటారు. ఇంకొందరు ఆపకుండా తింటుంటారు. వీటి ప్రభావం కేవలం శరీరానికి పరిమితం కాకుండా, మనసుపై కూడా ఉంటుంది. ఇందులో అనోరెక్సియా నర్వోసా ఒకటి. ఈ సమస్య ఉన్న వారు తక్కువగా తింటుంటారు. వీరిలో కొందరు బరువు పెరగడానికి భయపడి తగ్గించి వేస్తుంటారు. కొందరు సన్నగా ఉంటే అందం అని భ్రమిస్తుంటారు. అతిగా తినడాన్ని బులిమియా నెర్వోసా అంటారు. ఈ సమస్య ఉన్న వారు ఒకేసారి చాలా తినడం చేస్తుంటారు. ఇలాంటి వారు స్థూలకాయ సమస్యలకు గురవుతుంటారు. మూడవ రకాన్ని బింజ్ ఈటింగ్ డిజార్డర్ అంటారు. వీరు అపరిమితంగా తింటుంటారు. నోటిని ఖాళీ పెట్టకుండా ఏదో ఒకటి తింటుంటారు. ఈ రుగ్మతలకు అనేక కారణాలు ఉంటాయి.



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

మానసిక ఒత్తిడి, ఆందోళన, భయం, ఫోబియా డిప్రెషన్ లాంటివి ప్రధానంగా చెప్పవచ్చు. జన్యు లోపాలు, సెరటోనిన్, డోపమైన్ లాంటి రసాయనాలు తగ్గి పోవడం కూడా కరణం కావచ్చు. ఇలాంటి సమస్య ఉన్నవారిలో కౌన్సెలింగ్, సైకో థెరపీ, బిహేవియర్ థెరపీతో మార్పు తీసుకుని రావచ్చు. సమస్య తీవ్రంగా ఉంటే చికిత్స చేయవలసి ఉంటుంది. మీ అమ్మాయికి మొదట దీనిపై అవగాహన కల్పించండి. జీవన శైలిలో మార్పు తీసుకుని రావడానికి ప్రయత్నం చేయండి. నిపుణుల సహాయం తీసుకోండి.

ఆధ్యాత్మిక బాటలో పయనించే వారి పద్ధతి వేరుగా ఉంటుంది. వారికి కష్టం, సుఖం అంటే తేడా తెలియదు. ఇంకా ఇష్టం. అయిష్టం అనేవి ఉండవు. అంతా ఒకటే

# అసహ్యం!

ఆధ్యాత్మికం

కుక్కలు, ఇతర జంతువులు భుజించినవి తినేవాడు సాయి. గజానన్ మహారాజూ అంతే. యోగులందరు అలానే ప్రవర్తిస్తారు. అటువంటి వారిలో తెలుగు వారు కూడా ఉన్నారు. ఒక రోజు నడింపల్లి వీరయ్య తాత నడింపల్లి పొలిమేర వల్లకాటికి దారిలో ఒక చచ్చిన పాము కనపడింది. ఆ పామును ముక్కలు ముక్కలుగా చేశాడాయన. వల్లకాడులో మంట చల్లారిన ఒక చితి నిప్పుల్లో కాల్చి తిన్నాడు. ఆయనకు ఎట్టి జుగుస్సా లేదు. చూచే వారికి, వినే వారికి మాత్రమే జుగుస్స. అవధూత వెంకటాంబ, రావి చెరువులో చచ్చిన పింజరి పామును, పురుగులూరే చచ్చిన కుక్క



మాంసమును, మురిగిన కప్పలను తినేది. శారీరక స్పృహ లేదు ఆవిడకు. పేడ దిబ్బ గుంటలోని మురుగు నీరు త్రాగింది ఆమె. అవధూత స్థాయికి చేరిన వారు, చేరబోయే వారికి సహ్యము, అసహ్యము ఉండవు. సాయి సాహిత్యంలో కూడా ఇటువంటి జుగుప్సాకర సంఘటనలు ఎక్కువగా లేవు గాని, అక్కడక్కడా ఉన్నాయి. కుశాభావ్ అనే సాయి భక్తుడు సాయిబాబా చేసిన వనంలోని గడ్డలను తిన్నాడు. సాయి తినవద్దు అన్నట్లు కొడుతున్నా అతను తిన్నాడు. ఇక ఉపాసనీ జీవితంలో కూడా జుగుప్సాకర విషయాలున్నాయి. ఉపాసనీ షిరిడీలో ఉన్న ప్పుడు కుష్టు వ్యాది గ్రస్తునకు చేయు సేవ బుద్ధిని పరిశుద్ధం చేస్తుంది. ఇంకా ఉన్నత పథంలోనికి కూడా తీసుకు పోతుంది. ఈ విషయాన్ని ఆయన జూన్ 21, 1924న తెలియచేశారు. ఇతరుల స్థితిని గాని, ఆహారాన్ని గాని చూచి జుగుప్స చెందకుందుముగాక! అంతా ఈశ్వర సృష్టి అని మనము గ్రహిస్తే జుగుప్సకు చోట ఉండదు. అట్టి ఏకత్వాన్ని మనకు సాయి ప్రసాదించుగాక!

\- యం.పి.సాయినాథ్

## ఆసియా యూత్ గేమ్స్ బాక్సింగ్‌లో
# ఖుషీ, అహానా, చంద్రికకు గోల్డ్

**న్యూఢిల్లీ:** ఆసియా యూత్ గేమ్స్-2025లో భారత మహిళా బాక్సర్లు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. బహ్రెయిన్‌లోని మనామాలో గురువారం జరిగిన 2025 ఆసియా యూత్ గేమ్స్‌లో మూడు బంగారు పతకాలను గెలుచుకున్నారు. అలాగే బాలుర 50 కేజీల బాక్సింగ్ ఈవెంట్‌లో లాంచెన్‌బా సింగ్ మోయిబుంగ్‌ఖోంగ్‌బామ్ రజత పతకంతో సరిపెట్టుకున్నాడు. ఖుషీ చంద్ (46



కిలోలు), అహానా శర్మ (50 కిలోలు), మరియు చంద్రిక పూజారి (54 కిలోలు) తమ తమ ఫైనల్స్‌లో ఆధిపత్యం చెలాయించి గోల్డ్ మెడల్స్ దక్కించుకున్నారు. ఖుషీ మరియు చంద్రిక తమ చైనీస్ (41) మరియు ఉజ్బెకిస్తానీ (50) ప్రత్యర్థులపై అద్భుతమైన విజయాలు సాధించగా, అహానా మూడు స్టాండింగ్ కౌంట్‌లతో ఉత్తర కొరియా బాక్సర్‌పై మొదటి రౌండ్ ఆర్ఎస్‌సి విజయాన్ని సాధించింది. బాలుర విభాగంలో, భారతదేశపు ఏకైకఫైనలిస్ట్ లాంచెన్‌బా సింగ్ మోయిబుంగ్ ఖోంగ్‌బామ్ కజకిస్తాన్‌కు చెందిన జుమగలి నూర్మాఖాన్ చేతిలో 0-5 తేడాతో ఓడిపోయి రజత పతకంతో సంతృప్తి చెందాడు. ఇక బీచ్ రెజ్లింగ్ మరియు జూడో వంటి ఇతర క్రీడలలో కూడా భారత్‌కు పతక అవకాశాలు ఉన్నాయి. బీచ్ రెజ్లింగ్‌లో ఇప్పటికే ఐదుగురు అథ్లెట్లు సెమీఫైనల్‌కు చేరుకోగా, ముగ్గురు భారతీయ జూడోకాస్ కూడా సెమీస్‌కు చేరుకున్నారు.

## తొలి అనధికారిక టెస్ట్‌లో..
# భారత్‌పై దక్షిణాఫ్రికా పైచేయి

**న్యూఢిల్లీ:** భారత్‌తో జరుగుతున్న మొదటి అనధికారిక టెస్ట్ తొలి రోజు దక్షిణాఫ్రికా పై చేయిగా నిలిచింది. బిసిసిఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ గ్రౌండ్ వేదికగా గురువారం జరిగిన మొదటి రోజు ప్రోటీస్ జట్టు డే వన్ ఆట ముగిసే సమయానికి 85.2 ఓవర్లఓ 9 వికెట్లు నష్టానికి 299 పరుగులు చేసింది. క్రీజులో షెపో మోరెకి (4), కుష్లే సెలె (0) ఉన్నారు. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో జోర్డాన్ హెర్మాన్ (71), హంజా (66), రుబిన్ హెర్మాన్ (54) హాఫ్ సెంచరీలతో రాణించారు. కెప్టెన్ మార్క్వ అకెర్మాన్ (18) పరుగులు మాత్రమే చేసి విఫలమయ్యాడు. భారత్ బౌర్లలో ముంబై స్పిన్నర్ తనీష్ కొటియన్ 4 వికెట్లుతో సత్తా చాటగా, మానవ్ సుత్తర్ 2, అన్షుల్ కాంబోస్, ఖాలీల్ అహ్మద్ తలా వికెట్ సాధించారు. కాగా ఇండియా జట్టుకు సీనియర్ వికెట్‌కీపర్, బ్యాటర్ పంత్ నాయకత్వం వహిస్తు



న్నాడు. గాయం నుండి పూర్తిగా కోలుకోవడంతో భారత్ తరపున దక్షిణాఫ్రికాతో జరిగే అనధికారిక మ్యాచ్‌లో పాల్గొనే అవకాశం లభించింది. ఇక రెండో అనధికారిక టెస్ట్‌లో కెఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్ వంటి సీనియర్ ప్లేయర్లు కూడా ఆడనున్నారు.





# ప్రీక్వార్టర్ ఫైనల్‌కు శ్రీవల్లి, సహజ

**న్యూఢిల్లీ:** చెన్నై ఓపెన్‌లో శ్రీవల్లి, సహజ దూసుకుపోతున్నారు. 2025 డబ్ల్యూటిఎ 250 చెన్నై ఓపెన్‌లో భారత స్టార్లు సహజ యమలపల్లి మరియు శ్రీవల్లి భమిడిపాటి ప్రిక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. గురువారం ఈ చెన్నై ఓపెన్‌లో సహజా 6-4, 6-2తో ఇండోనేషియాకు చెందిన ప్రిస్కా నుగ్రోహోపై విజయం సాధించింది. అదే సమయంలో శ్రీవల్లి 6-1, 6-4తో తోటి దేశస్థుడు, 16 ఏళ్ల మాయ రాజేశ్వరన్‌ను ఓడించింది. 2006 బెంగళూరు ఓపెన్ ఇద్దరు భారతీయులు సింగిల్స్ డబ్ల్యూటిఎ టూర్ ఈవెంట్‌లో రెండవ రౌండ్‌కు చేరుకోవడం ఇదే మొదటిసారి. మొత్తం భారతదేశంతో జరిగిన పోరులో, శ్రీవల్లి తొలి సెట్‌లో తన యువ స్వదేశీయురాలిపై విజయం సాధించింది. రెండు బ్రేక్‌లను మార్చిన తర్వాత దాన్ని సులభంగా గెలుచుకుంది. రెండవ సెట్‌లో, ఇద్దరు ఆటగాళ్లు సర్వ్ పట్టుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొన్నారు, కానీ శ్రీవల్లి చివరికి 6-4తో గెలిచింది, మూడుసార్లు బ్రేక్ చేయబడిన మాయ కంటే ఒక బ్రేక్ తక్కువగా సాధించింది. తదుపరి జరిగే రెండో రౌండ్‌లో ఆస్ట్రేలియాకు చెందిన 7వ సీడ్ కింబర్లీ బిరెల్‌తో తలపడనున్న శ్రీవల్లి ఇప్పుడు కష్టతరమైన సవాల్‌ను ఎదుర్కోనుంది. మరోవైపు, సహజా రెండవ రౌండ్‌లో టాప్ 100 ర్యాంక్‌లో ఉన్న క్రీడాకారిణితో తలపడుతోంది. ప్రపంచ ర్యాంక్‌లో 78వ స్థానంలో ఉన్న క్రొయేషియాకు చెందిన మూడవ సీడ్ డోనా వెకిక్‌ను ఎదుర్కొంటోంది. ఇక డబుల్స్ విభాగంలో కూడా భారతదేశం బలమైన ప్రదర్శన ఇచ్చింది. ఇద్దరు భారతీయ జంటలు రియా భాటియా మరియు రుతుజా భోసాలే, మాయా రాజేశ్వరన్ మరియు వైష్ణవి అడ్కర్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

## వన్డే వరల్డ్ కప్‌కు..
# టీమిండియాలో నో ప్లేస్
### 15 మంది ఆటగాళ్లు ఫిక్స్.. భారత్ జట్టులో సిరాజ్, జైస్వాల్ ఔట్



**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచ కప్ 2027 దక్షిణాఫ్రికాలో జరగనుంది. ఈ ప్రపంచ కప్ కోసం జట్లు ఇప్ప టికే సన్నాహాలు ప్రారంభించాయి. భారత్ కూడా జట్టు కూర్పును దాదాపు ఖరారు చేసుకుంటూ వన్డే ప్రపంచ కప్‌కు సిద్ధమవుతోంది. ఇందుకుగాను వన్డే ప్రపంచ కప్ కోసం టీమిండియాలో 15 మంది సభ్యుల జట్టును ఖరారు చేశారు. అయితే మహమ్మద్ సిరాజ్, యశస్వి జైస్వాల్ వంటి ఆటగాళ్లను పక్కన పెట్టనున్నట్లు సమాచారం. రోహిత్‌శర్మ, విరాట్ కోహ్లీ వంటి ఆటగాళ్ళు కూడా 2027 వన్డే ప్రపంచ కప్‌లోకి తీసుకుంటున్నారు. అందుకే ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో ఇద్దరికీ అవకాశం కల్పించారు. రోహిత్ శర్మ జట్టులో ఉండే అవకాశం ఉన్నందున యశస్వి స్థానం కష్టం. అందువల్ల, జైస్వా ల్ స్థానం దక్కించుకోవడం కష్టం. హర్షిత్ రాణా జట్టులో స్థిరంగా ఉండటం వల్ల మహ్మద్ సిరాజ్ స్థానం కూడా కష్టం. ఇక జట్టులో స్థానం పొందేవారిపై ఇప్పటికే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్టర్లు కసరత్తు చేస్తున్నారు. 2027 వన్డే ప్రపంచ కప్ కోసం భారత జట్టుకు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహించనున్నారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శ్రేయాస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్ వంటి ఆటగాళ్లను జట్టులో చేర్చేందుకు సెలక్టర్ల కమిటీ నిర్ణయం తీసుకుంది. అదనంగా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, అర్ష్దీప్ సింగ్, హర్షిత్ రాణా, మహ్మద్ షమీ, రిషబ్ పంత్ వంటి ఆటగాళ్లు జట్టులో చోటు సంపాదించడంతో బలాబలాలను బేరీజు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో 2027 వన్డే ప్రపంచ కప్‌నకు ప్రాబబుల్ భారత జట్టులో శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్దీప్ సింగ్, హర్షిత్ రానా, మహమ్మద్ షమీ ఉన్నారు.

## కెనడియన్ మహిళల ఓపెన్‌లో
# సెమీఫైనల్‌లో అనాహత్ ఓటమి

**న్యూఢిల్లీ:** భారత ఏస్ స్క్వాష్ క్రీడాకారిణి అనహత్ సింగ్ కెనడియన్ ఉమెన్స్ ఓపెన్‌లో సెమీఫైనల్‌లోనే నిష్క్రమించింది. పిఎస్ఎ స్క్వాష్ టూర్‌లో ఇప్పటివరకు ఆమె అత్యుత్తమ ప్రదర్శనను నమోదు చేసింది. ఈ టోర్నమెంట్‌లో 17 ఏళ్ల అనహత్ టాప్20 ఆటగాళ్లపై రెండు విజయాలతో మొదటిసారి పిఎస్ఎ సిల్వర్‌టైర్ టోర్నమెంట్‌లో సెమీఫైనల్‌కు చేరుకుంది. అయితే తాజాగా జరిగిన సెమీఫైనల్లో, ఆమె ఇంగ్లాండ్‌కు చెందిన నాల్గవ సీడ్ జార్జినా కెన్నెడీ చేతిలో 5-11, 8-11, 10-12 తేడాతో వరుస గేమ్‌లలో ఓడిపోయింది. క్వార్టర్ ఫైనల్స్‌లో అగ్రస్థానంలో ఉన్న క్రీడాకారిణిపై ఆమె తన తొలి విజయాన్ని నమోదు చేసింది. అక్కడ ఆమె బెల్జియంకు చెందిన ప్రపంచ నం.7 టిన్నె గిలిస్‌ను వరుస గేమ్‌లలో ఓడించింది. ప్రపంచంలో 43వ ర్యాంక్‌లో ఉన్న అనహత్ ఇప్పుడు ప్రపంచ టాప్20 ర్యాంకింగ్స్ వైపు పెద్ద అడుగులు వేస్తోంది. ఆమె ఇప్పుడు నవంబర్ రెండవ వారంలో జరిగే చైనా ఓపెన్ 2025లో పోటీపడుతుంది. ఇది గోల్డ్‌టైర్ టోర్నమెంట్, కెనడియన్ ఓపెన్ కంటే ఒక లెవెల్ పైన ఉంటుంది. అనహత్ ఈజిప్ట్‌కు చెందిన ప్రపంచ 16వ ర్యాంకర్ సనా ఇబ్రహీంతో తన మొదటి రౌండ్ మ్యాచ్‌తో ప్రారంభించనుంది.



## ఉద్యోగుల తొలగింపుకోసం
# బిలియన్ల కొద్దీ డాలర్ల ఖర్చు





### కార్పొరేట్ ఐటి దిగ్గజాల్లో బ్రాండ్ ఇమేజ్‌కోసం తాపత్రయం

**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** ప్రపంచ ఐటీ దిగ్గజాలు ఉద్యోగులను తొలగించేందుకే బిలియన్ల కొద్దీ డాలర్లు ఖర్చు చేస్తున్నాయి. సివరెన్స్ ప్యాకేజీలు, ఇతర ప్రయోజనాల రూపంలో భారీ మొత్తాలను చెల్లిస్తున్నాయి. ఇది చూడ్డానికి వింతగా అనిపించినా, దీని వెనుక ఒక పక్కా వ్యాపార వ్యూహం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవడం, పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని నింపడం, ఎఐ యుగానికి అనుగుణంగా కంపెనీలను పునర్వ్యవస్థీకరించడమే ఈ వ్యూహం వెనుక ఉన్న అసలు కారణం. భారీ మొత్తంలో సెవరెన్స్ ప్యాకేజీలు ఇవ్వడం వల్ల కంపెనీలకు స్వల్పకాలంలో ఆర్థిక భారం పడినప్పటికీ, దీర్ఘకాలంలో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. "భారీగా సెవరెన్స్ ప్యాకేజీ ఇవ్వడం వల్ల కంపెనీ బ్రాండ్ విలువ దెబ్బతినకుండా ఉంటుంది. న్యాయపరమైన చిక్కులు తలెత్తవు. భవిష్యత్తులో జీతాల భారం తగ్గి, కంపెనీ ఆర్థిక నిర్మాణం మెరుగుపడుతుంది" అని ఎంబ్రేస్ కన్సల్టింగ్ వ్యవస్థాపకురాలు శ్రుతి స్వరూప్ వివరించారు.

టెక్నాలజీ రంగంలో కంపెనీ ప్రతిష్ఠ అనేది నియామకాలకు, కస్టమర్ల నమ్మకానికి చాలా కీలకమని, అందుకే ప్రతికూల ప్రచారాన్ని నివారించేందుకు కంపెనీలు ఇలాంటి ఖరీదైన మార్గాలను ఎంచుకుంటాయని ఆమె తెలిపారు. భారత ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) కూడా ఇటీవల ఎఐ ఆధారిత పునర్వ్యవస్థీకరణలో భాగంగా 20,000 మంది ఉద్యోగులను తొలగించింది. ఇందుకోసం సెవరెన్స్ ప్యాకేజీల కింద ఒకేసారి రూ. 1,135 కోట్లు ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ప్యాకేజీలో మూడు నెలల నోటీస్ పీరియడ్ జీతంతో పాటు, అనుభవాన్ని బట్టి ఆరు నెలల నుంచి రెండేళ్ల వరకు వేతనం, ముందస్తు పదవీ విరమణ అవకాశాలు వంటివి ఉన్నాయి. మరోవైపు, గ్లోబల్ టెక్ దిగ్గజం యాక్సెంచర్ గత మూడేళ్లలో సెవరెన్స్ ప్యాకేజీల కోసం ఏకంగా 2 బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేసింది. ఆటోమేషన్ దిశగా కంపెనీని మార్చడంలో భాగంగానే ఈ చర్యలు తీసు కుంటున్నట్లు సంస్థ సిఇఒ జూలీ స్వీట్ తెలిపారు. ఇదే బాటలో ఆల్ఫాబెట్ (గూగుల్) 12,000 మంది ఉద్యోగుల తొలగింపునకు బిలియన్ డాలర్లు, మెటా బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేశాయి.

## భారత్‌కు రానున్న
# సత్య నాదెళ్ల



**న్యూఢిల్లీ, అక్టోబరు 30:** మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల త్వరలో భారత్ పర్యటనకు వస్తున్నారు. ఆయన డిసెంబర్‌లో ఢిల్లీ, ముంబయితో పాటు బెంగళూరు నగరాలను సందర్శిస్తారు. ప్రభుత్వ అధికారులు, మైక్రోసాఫ్ట్‌కు చెందిన ఉద్యోగులను కలుస్తారని తెలుస్తోంది. సత్య నాదెళ్ల తన పర్యటనలో ముఖ్యమైన అనేక ఎఐ సంబంధిత సమావేశాల్లో ప్రసంగిస్తారని కంపెనీ చెపుతోంది. కంపెనీ అధికారికంగా ఆయన పర్యటనను ధ్రువీకరించనప్పటికీ ఈపర్యటన మైక్రోసాఫ్ట్‌కు వ్యూహాత్మకంగా కీలకమైందిగా భావిస్తున్నారు. భారత్‌అమెరికా సంబంధాలు కొత్త దశలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఆయన భారత్‌లో పర్యటించనున్నారు. ఇటీవల రెండు దేశాలు విభేదాలను పక్కనపెట్టి సాంకేతిక భాగస్వామ్యంపై దృష్టి సారిస్తున్నాయి. మరో వైపు భారత ప్రభుత్వం మేక్ ఇన్ ఇండియా యాప్‌లు, సేవలను ప్రోత్సహిస్తున్నది. జోహో కార్పొరేషన్ వంటి భారతీయ కంపెనీలు మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ కంపెనీలకు ప్రత్యామ్నాయంగా నిలువబోతున్నాయి. ఇదిలా ఉండగా సత్య నాదెళ్ల ఈ యేడాది జనవరిలోనూ భారతలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన భారత ప్రధాని నరేంద్ర మోడీని కలిశారు. దేశంలో ఎఐ రంగంలో మూడు బిలియన్ డాలర్ల పెట్టుబడిని పెట్టాలనున్నట్లు మైక్రోసాఫ్ట్ సిఇఒ ప్రకటించారు. ఈ పర్యటన ఆయన దార్శనికతను ముందుకు తీసుకెళ్లే దిశలో మరో ముందడుగుగా భావిస్తున్నారు. భారత్‌లో ఎఐ రంగంలో పోటీ వేగంగా పెరుగుతోంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో ఎఐ డేటా సెంటర్‌ను నిర్మించడానికి రాబోయే ఐదు సంవత్సరాలలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని గూగుల్ ప్రకటించింది. మైక్రోసాఫ్ట్ మద్దతు ఉన్న ఓపెన్ ఎఐ భారతీయ వినియోగదారులకు చాట్‌జీపీటీ గో ఏడాది ఫ్రీ సబ్‌స్క్రిప్షన్‌ను ప్రకటించింది.

వాణిజ్యం

# గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ రాబడులు రూ.8.80 లక్షలకోట్లు!



**కాలిఫోర్నియా, అక్టోబరు 30:** టెక్ దిగ్గజం,గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ చరిత్ర సృష్టించింది. తన చరిత్రలో తొలిసారిగా ఒకే త్రైమాసికంలో 100 బిలియన్ డాలర్ల సుమారు రూ.8.80 లక్షల కోట్లు ఆదాయాన్ని సాధించి సరికొత్త రికార్డు నమోదు చేసింది. సెర్చ్, క్లౌడ్, యూట్యూబ్ సహా అన్ని కీలక విభాగాల్లోనూ బలమైన రెండంకెల వృద్ధిని సాధించడం వల్లే ఇది సాధ్యమైందని ఆల్ఫాబెట్ సిఇఒ సుందర్ పిచాయ్ ప్రకటించారు. కంపెనీ 2025 మూడో త్రైమాసిక ఆర్థిక ఫలితాల వెల్లడి సందర్భంగా సుందర్ పిచాయ్ ఈ వివరాలను తెలిపారు. జెమినీ యాప్ నెలవారీ యాక్టివ్ యూజర్ల సంఖ్య 650 మిలియన్లు దాటింది. గత త్రైమాసికంతో పోలిస్తే జెమినీపై వచ్చే ప్రశ్నలు మూడు రెట్లు పెరిగాయని వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) టెక్నాలజీ కంపెనీ వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని ఆయన స్పష్టం చేశారు. క్లౌడ్ విభాగం అద్భుతమైన పనితీరు కనబరిచిందని, ఏఐ ఆధారిత ఆదాయం దీనికి ముఖ్య కారణమని పిచాయ్ అన్నారు. క్లౌడ్ బ్యాక్‌లాగ్ గత క్వార్టర్‌తో పోలిస్తే 46 శాతం పెరిగి 155 బిలియన్ డాలర్లకు చేరింది. అలాగే గూగుల్ వన్, యూట్యూబ్ ప్రీమియం వంటి పెయిడ్ సబ్‌స్క్రిప్షన్ల సంఖ్య 300 మిలియన్ల మార్కును దాటిందని తెలిపారు.





Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.